# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

## నాలుగవ కాండము

[ తెలుగు ]

# ترجمة معاني القرآن الكريم - الجزء 4

[اللغة التلغو ]

రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: - إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري

రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430

islamhouse.com

బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీం

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన్ తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహు (బుఖారీ)

దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్ ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు. ''

Reg. No. 2164

## సులభ శైలిలో

# ఖుర్ఆన్ వ్యాఖ్యానం

## 4వ భాగం : లన్తనాలూ

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం, వ్యాఖ్యానం కూడా ఉన్నాయి. దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. అందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయీ మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తఫ్సీరె ఖుర్ఆన్, అద్దారుల్ సల్ ఫీయ, ముంబాయి తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ సఊదీ అరబ్‌లతో పాటు తఫ్సీరుల్ ఖుర్ఆనె కరీమ్ మక్కా ముఅజ్జమ కూడా చేరివుంది.

మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం: ఇఖ్బాల్ అహ్మద్

ప్రచురణ కర్త

ఇదారహ ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ

12.2.825, అన్సార్ కాంప్లెక్స్, మెహిదీపట్నం, హైద్రాబాద్ -500 028. ఆంధ్రప్రదేశ్.

అనంతకరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

# నాలుగవ భాగం - లన్ తనాలూ

## ఆలిఇమ్రాన్ సూరా

لَنْ تَنَالُوا الْبِرَّ حَتّٰى تُنْفِقُوْا مِمَّا تُحِبُّوْنَ ۚ
وَمَا تُنْفِقُوْا مِنْ شَيْءٍ فَاِنَّ اللّٰهَ بِهٖ عَلِيْمٌ ۝ كُلُّ
الطَّعَامِ كَانَ حِلًّا لِّبَنِيْٓ اِسْرَآءِيْلَ اِلَّا مَا حَرَّمَ
اِسْرَآءِيْلُ عَلٰى نَفْسِهٖ مِنْ قَبْلِ اَنْ تُنَزَّلَ التَّوْرٰىةُ ۗ
قُلْ فَاْتُوْا بِالتَّوْرٰىةِ فَاتْلُوْهَآ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ۝
فَمَنِ افْتَرٰى عَلَى اللّٰهِ الْكَذِبَ مِنْ بَعْدِ ذٰلِكَ
فَاُولٰٓئِكَ هُمُ الظّٰلِمُوْنَ ۝ قُلْ صَدَقَ اللّٰهُ ۗ
فَاتَّبِعُوْا مِلَّةَ اِبْرٰهِيْمَ حَنِيْفًا ۗ وَمَا كَانَ مِنَ
الْمُشْرِكِيْنَ ۝ اِنَّ اَوَّلَ بَيْتٍ وُّضِعَ لِلنَّاسِ لَلَّذِيْ
بِبَكَّةَ مُبٰرَكًا وَّهُدًى لِّلْعٰلَمِيْنَ ۝ فِيْهِ اٰيٰتٌ
بَيِّنٰتٌ مَّقَامُ اِبْرٰهِيْمَ ۚ وَمَنْ دَخَلَهٗ كَانَ اٰمِنًا ۗ
وَلِلّٰهِ عَلَى النَّاسِ حِجُّ الْبَيْتِ مَنِ اسْتَطَاعَ اِلَيْهِ
سَبِيْلًا ۗ وَمَنْ كَفَرَ فَاِنَّ اللّٰهَ غَنِيٌّ عَنِ الْعٰلَمِيْنَ ۝
قُلْ يٰٓاَهْلَ الْكِتٰبِ لِمَ تَكْفُرُوْنَ بِاٰيٰتِ اللّٰهِ ۖ
وَاللّٰهُ شَهِيْدٌ عَلٰى مَا تَعْمَلُوْنَ ۝ قُلْ يٰٓاَهْلَ
الْكِتٰبِ لِمَ تَصُدُّوْنَ عَنْ سَبِيْلِ اللّٰهِ مَنْ اٰمَنَ
تَبْغُوْنَهَا عِوَجًا وَّاَنْتُمْ شُهَدَآءُ ۗ وَمَا اللّٰهُ
بِغَافِلٍ عَمَّا تَعْمَلُوْنَ ۝

<u>అనువాదం 92-99</u>

మీకు అత్యంత ప్రియమయిన వస్తువును అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయనంత వరకూ మీరు సత్కార్యాన్ని పొందలేరు. మీరు ఏమి ఖర్చు చేసినా అల్లాహ్ దానిని బాగుగా ఎరుగును. (92) బనీ ఇస్రాయిల్ వారికి తినే, త్రాగే వస్తువులన్నీ ధర్మసమ్మతములే (హలాల్). ఇస్రాయీల్ అంటే హజ్రత్ యాఖుబ్ (అలై), తౌరాత్ అవతరణకు పూర్వం తనపై హరామ్ చేసుకున్నవి తప్ప. మీరు వారితో అనండి. మీరు మీ వాదనలో సత్యవంతులే అయితే తౌరాత్ ను తీసుకుని వచ్చి. ఆ పదజాలాన్ని చదవండి. (93) ఇక ఆ తర్వాత కూడ అల్లాహ్ కు తప్పుడు విషయాలు ఆపాదిస్తే ఇటువంటి వారే దుష్టులు (94) అల్లాహ్ సత్యాన్ని సెలవిచ్చాడు. కనుక మీరు అల్లాహ్ కే అంకితం అయిపోయిన వాడూ, ముష్రిక్ కాని వాడు అయిన హజ్రత్ ఇబ్రాహీం (అలై) విధానాన్ని అనుసరించాలి. (95) నిస్సందేహంగా ప్రజలకోసం మొట్టమొదటగా నిర్మింపబడిన గృహం మక్కాలో వున్నదే. శుభము కలిగినదీ. ప్రపంచ ప్రజలందరకూ హితబోధ అయినదీ. (96) ఇందులో స్పష్టమయిన నిదర్శనాలున్నాయి. ఉదాహరణకు మఖామె ఇబ్రాహీం. ఈ గృహంలో ప్రవేశించిన వాడు శాంతి భద్రతలు గల వాడయ్యాడు. ఈ గృహం వరకు రాగల శక్తి గలవాడు ఇక్కడకు హజ్ చేయడం, ప్రజలపై అల్లాహ్‌కు గల హక్కు. ఎవరయినా తిరస్కరిస్తే, అల్లాహ్ ప్రపంచ ప్రజలందరి పట్ల నిరపేక్షాపరుడు (97) మీరు ఆగ్రంథం కలవారిని అడగండి, ''మీరు అల్లాహ్ వాక్యాలను ఎందుకు తిరస్కరిస్తున్నారు ? వాస్తవానికి మీరు చేస్తున్నదంతా అల్లాహ్ చూస్తున్నాడు. (98) చెప్పండి. ''గ్రంథం కలవారలారా ! మీరతన్ని దైవ మార్గం నుండి ఎందుకు నిరోధిస్తున్నారు ? విశ్వసించిన వాని కోసం మార్గ విహీనతను కోరుతున్నారు వాస్తవానికి మీరే అతడు సన్మార్గం పొందిన వాడవటానికి సాక్షులు. మీరు చేస్తున్న చర్యలు అల్లాహ్‌కు తెలియనివి కావు. (99)

వివరణ : మునుపటి ఆయతులలో అల్లాహ్ సెలవిచ్చాడు. పరలోకంలో తిరస్కారుల కోసం కేవలం శిక్ష మాత్రమే వుంది. నరకం వారి నివాసం. ఒక తిరస్కారి నరక బాధను తప్పించుకోవడానికి భూమండల పరిమాణంలో బంగారాన్ని ఇవ్వడానికి సిద్ధపడినా అది అంగీకరించబడదు. ఇక ఈ ఆయతులలో విశ్వాసులు స్వర్గానికి అర్హులు అనీ, అయితే తమకు అత్యంత ప్రియమయిన వస్తువును అల్లాహ్ మార్గంలో వినియోగించడం, స్వర్గంలో ప్రవేశించడానికి షరతు, అన్న విషయం వివరించబడుతోంది.

ఉదాహరణకు మనిషికి సిరిసంపదలు ఇష్టమయినవి. ఆస్తులు ఇష్టమయినవి. ధర్మోన్నతి కోసం, జాతికి అవసరం అయినప్పుడు వీటిని దైవ ప్రసన్నత కోసం ఖర్చు చేస్తే స్వర్గానికి అర్హులు కాగలుగుతారు.

మన పరిస్థితి ఎలా ఉందంటే ధర్మం కోసం, జాతికోసం మామూలు స్వల్పధరగల వస్తువులను కూడ ఖర్చు చేయడానికి సిద్ధంగా లేము. మరి స్వర్గంలో ఎలా ప్రవేశించగలం ?

ఆయత్ నెం.92: లన్‌తనాలుల్ బిర్ర - 'అల్‌బిర్' అంటే పుణ్యం లేక మేలు అని అర్థం. ఇక్కడ 'అల్‌బిర్' అంటే సదాచరణ లేక స్వర్గం (ఫత్‌హుల్ ఖదీర్)

హదీసులో తెలుపబడింది. ఈ ఆయత్ అవతరించబడినప్పుడు, మదీనాలోని ధనవంతుడు అయిన హజ్రత్ అబూతల్హ అన్సారీ, దైవప్రవక్త (సల్లం, సమక్షంలో హాజరై విన్నవించుకున్నారు, ''ప్రవక్తా ! బీర్‌హా తోట నాకు అన్నింటి కంటె యిష్టమయినది. నేను దీనిని అల్లాహ్ అనుగ్రహం కోసం దానం చేస్తున్నాను'' ఆయన (సల్లం) ఇదయితే గొప్ప లాభకరమయిన సొమ్ము. నా అభిప్రాయంలో నీవు దానిని నీ బంధువులకు పంచిపెట్టు'' అని సెలవిచ్చారు. అందుచేత ఆయన (సల్లం) సలహాపై , ఆయన తన సమీప బంధువులయిన పినతండ్రి కుమారులకు పంచిపెట్టారు. (సహీహ్ బుఖారీ, కితాబుత్తఫ్సీర్, సూరయె ఆలి ఇమ్రాన్ దివ్యఖుర్‌ఆన్ 4 భాగం)

ఇదే విధంగా అనేక మంది సహాబాలు తమకు అత్యంత ఇష్టమయిన వస్తువులను అల్లాహ్ మార్గంలో ఖర్చు చేశారు. (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్, దివ్యఖుర్‌ఆన్ 4 వ భాగం)

హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (రజి) ఇలా అన్నారని హాఫిజ్ అబూబకర్ బజార్ ఉల్లేఖించారు, ''నేను ఈ ఆయత్‌ను విన్నప్పుడు నేను నా ఆస్తులపై దృష్టి సారించాను. నా దగ్గర వున్న అత్యంత విలువయిన వస్తువు ఒక రోమన్ బానిసరాలు. నేను ఆమెను అల్లాహ్ కోసం స్వేచ్ఛగా విడుదల చేశాను.

ఆయత్ 97- ఇది మరియు దీని తర్వాతి రెండు ఆయతులు యూదుల అభ్యంతరం విషయంలో అవతరించబడ్డాయి. యూదులు దైవప్రవక్త సల్లం ను, మీరు ఇబ్రహీం ధర్మావలంబకులమని వాదిస్తున్నారు. మీరు ఒంటె మాంసం కూడ భుజిస్తున్నారు. మరి ఇబ్రాహీం మతంలో ఒంటె మాంసం, దాని పాలు హరాం కదా ! '' అల్లాహ్ సెలవిచ్చాడు.'' యూదుల వాదన తప్పు. హజ్రత్ ఇబ్రాహీం (అలై) మతంలో ఇవి హరాం కావు. (అహ్సనుల్ బయాన్ 189 వ పేజి)

ఆయత్ నెం. 96 ( ఇన్న అవ్వల బైతిన్ వ్వుజిఅ) ఇక్కడ యూదుల రెండవ అభ్యంతరానికి జవాబు యివ్వబడుతోంది. ''బైతుల్ ముఖద్దస్ ప్రజలకు ఖిబ్లా. ఇది పవిత్ర భూభాగం లో వుంది కనుక ఇది కాబా గృహం కంటే శ్రేష్టమయినది. చాలా మంది ప్రవక్తలు హిజ్రత్ చేసి ఇక్కడకు వస్తూ వచ్చారు. మరి ముహమ్మద్ (సల్లం) దీనిని వదలి కాబాను ఖిబ్లాగా ఎందుకు చేసుకున్నారు ? అని వారన్నారు. అల్లాహ్ వారి వాదనను ఖండించాడు ప్రపంచంలో మొట్టమొదటి దైవగృహం కాబా. ఈ ప్రపంచం వునికిలో వున్నంత కాలం ఈ గృహం

శుభకరమైనదిగానూ, ప్రజలకు సన్మార్గ సాధనంగానూ వుంటుంది. ప్రపంచంలోని ప్రతి భూభాగం నుండి ప్రజలు ఇక్కడకు దర్శనం కోసం వస్తూ వుండగలరు. ప్రపంచం ఉనికిలో వున్నంత కాలం, దీని వైపుకు తిరిగి నమాజు చేస్తారు. అల్లాహ్ ను స్మరిస్తూ వుంటారు.

సహీహ్ (ప్రామాణిక) హదీసు గ్రంథాలలో హజ్రత్ అబూజర్ (రజి) ఉల్లేఖనంలో ఇలా వుంది.'' నేను అడిగాను, ''దైవ ప్రవక్తా ! భూమండలం పై మొట్టమొదట నిర్మించబడిన మస్జిదు ఏది ? అని. ఆయన (సల్లం) సెలవిచ్చారు. ''మస్జిదె హరాం'' నేను మళ్ళీ అడిగాను. దాని తర్వాత ఏది నిర్మించబడింది ? అని. ''మస్జిదె అఖ్సా'' అని ఆయన సల్లం సెలవిచ్చారు. ఈ రెండు నిర్మాణాల మధ్య ఎంత వ్యవధి గడిచింది ? అని నేను అడిగాను. ''నలభయి ఏళ్ళు'' అని ఆయన (సల్లం) సెలవిచ్చారు. అల్లామా ఇబ్నె ఖయ్యిం (రహ్మలై) వ్రాశారు. హజ్రత్ ఇబ్రాహీం కాబా గృహాన్ని నిర్మించారు. దాని తర్వాత నలభయి ఏళ్ళకు యాఖూబ్ బిన్ ఇస్హాఖ్ (అలై) మస్జిదె అఖ్సాను నిర్మించారు. (తయస్సీరుర్రహ్మాన్ లి బయానుల్ ఖుర్ఆన్ 195 నుండి 196 పేజీలు)

<u>ఆయత్ నెం. 97</u>- హజ్ (మక్కా యాత్ర) ఇస్లాం విధులలో ఒకటి. ఐదవ విధి. స్తోమత కలిగి వుండీ కూడ హజ్ చేయని వాడు యూదుడుగా లేక క్రైస్తవుడిగా మరణించినా అల్లాహ్ పట్టించుకోడు.

(దావతుల్ ఖుర్ఆన్, మొదటి భాగం, 215 వ పేజి)

<u>అనువాదం - 100-103</u>

يَاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا
اِنْ تُطِيْعُوْا فَرِيْقًا مِّنَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ يَرُدُّوْكُمْ
بَعْدَ اِيْمَانِكُمْ كٰفِرِيْنَ ۝ وَكَيْفَ تَكْفُرُوْنَ وَ
اَنْتُمْ تُتْلٰى عَلَيْكُمْ اٰيٰتُ اللّٰهِ وَفِيْكُمْ رَسُوْلُهٗ ؕ
وَمَنْ يَّعْتَصِمْ بِاللّٰهِ فَقَدْ هُدِيَ اِلٰى صِرَاطٍ
مُّسْتَقِيْمٍ ۝ يَاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ حَقَّ
تُقٰتِهٖ وَلَا تَمُوْتُنَّ اِلَّا وَاَنْتُمْ مُّسْلِمُوْنَ ۝ وَاعْتَصِمُوْا
بِحَبْلِ اللّٰهِ جَمِيْعًا وَّلَا تَفَرَّقُوْا ص وَاذْكُرُوْا نِعْمَتَ
اللّٰهِ عَلَيْكُمْ اِذْ كُنْتُمْ اَعْدَآءً فَاَلَّفَ بَيْنَ قُلُوْبِكُمْ
فَاَصْبَحْتُمْ بِنِعْمَتِهٖٓ اِخْوَانًا ۚ وَكُنْتُمْ عَلٰى شَفَا حُفْرَةٍ
مِّنَ النَّارِ فَاَنْقَذَكُمْ مِّنْهَا ؕ كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ لَكُمْ
اٰيٰتِهٖ لَعَلَّكُمْ تَهْتَدُوْنَ ۝

విశ్వాసులారా ! మీరు గనక గ్రంథం కలవారి ఒక వర్గం మాటలు వింటేవారుమిమ్మల్ని మీరు విశ్వసించిన తర్వాత కాఫిర్లుగా మార్చివేస్తారు. (100) మీకుఅల్లాహ్ ఆయతులు చదివి విన్పించబడుతూ వుండగా దైవ ప్రవక్త మీ మధ్య వుండగా మీరు ఎలా తిరస్కరించగలరు ? అల్లాహ్ కొంగును దృఢంగా పట్టుకున్నవాడు తప్పక సన్మార్గం యొక్క హితబోధను పొందగలడు. (101) విశ్వాసులారా ! అల్లాహ్ కు భయపడవలసిన హక్కు వున్నట్లుగా, భయపడండి. మీరు విశ్వసించిన స్థితిలో వున్నప్పుడు తప్ప మీకు మరణం ప్రాప్తం కాకూడదు. సుమా !(102) అల్లాహ్ త్రాటిని గట్టిగా పట్టుకోండి. వర్గాలుగా చీలిపోకండి. అల్లాహ్ మీ పై చూపిన అనుగ్రహాన్ని గుర్తు చేసుకోండి. మీరు ఒకరికొకరు శత్రువులుగా వున్నప్పుడు అల్లాహ్ మీ హృదయాలలో ప్రేమ నింపాడు. కనుక మీరు ఆయన మెహర్బానీ వలన పరస్పరం సోదరులయ్యారు. ఇంకా మీరు అగ్నిగుండం అంచున వుండగా అల్లాహ్ మిమ్మల్ని రక్షించాడు. మీరు హితబోధ పొందగలగాలని అల్లాహ్ ఈ వైఖరితో తన గుర్తులనువివరిస్తాడు. (103)

---

<u>ఆయతుల మధ్య సంబంధం:</u> మునుపటి ఆయతులలో యూదులు దైవప్రవక్త సల్లంకు అభ్యంతరాలు తెలిపిన విషయం ప్రస్తావించబడింది. మీరు ఇబ్రాహీం ధర్మం అనుసరిస్తున్నామంటున్నారు. ఒంటె మాంసం తింటున్నారు.,

దాని పాలు త్రాగుతున్నారు. మరి ఇబ్రాహీం మతంలో ఈ రెండూ నిషిద్ధాలు కదా ! అని అభ్యంతరం తెలిపారు. అందుకు అల్లాహ్ జవాబిచ్చాడు. యూదుల ఈ వాదన శుద్ధ తప్పు ఇబ్రాహీం మతంలో ఇవి నిషిద్ధాలు కావు. తౌరాత్ ను తీసుకుని రండి. దానిలో ఈ విషయాలు ఎక్కడ వ్రాయబడి వున్నాయో చూపండి. (అంటూ వారి వాదనను కొట్టి పారేశాడు) ఇక ఈ ఆయతులలో ముస్లిం లు యూదుల ఎత్తుగడలకు జాగరూకులయి వుండవలని, వారు ముస్లింలలో విభేధాలు, విఛ్ఛిన్నధోరణులు కల్పించడానికి ప్రయత్నిస్తారని సూచించబడుతోంది.

<u>వివరణ : ఆయత్ నెం. 100-102</u>

అల్లాహ్ తనకు విశ్వాసులయిన దాసులను, యూదుల కుతంత్రాలు, కుట్రల నుండి హమేషా జాగ్రత్తగా వుండాలని హెచ్చరిస్తున్నాడు. హాఫిజ్ ఇబ్నె కసీర్ మరియు ఇమామ్ షూకానీ గారలు ఈ ఆయతు నేపథ్యాన్ని వివరించడానికి జైద్ బిన్ అస్లం ఉల్లేఖనాన్ని నకలు చేశారు. దీనిని ఇబ్నె జరీర్, ఇబ్నె ఇస్హాఖ్, ఇబ్నె అబీహాతింవగైరాలు తమ తమ ఆధారాలతో ఇలా ఉల్లేఖించారు. షాస్ బిన్ ఖైస్ అనే యూదుడు ముస్లిం ల బద్ధ విరోధి. ఒకనాడు మదీనా అన్సారుల సమావేశం సమీపం నుండి వాడు వెళ్లటం జరిగింది. ముస్లింల పరస్పరప్రేమాభిమానాలను చూసి వాడిలో ద్వేషం, వైరం మేల్కొంది. వాడు ఒక యూదు యువకుడ్ని అన్సారుల సమావేశానికి పంపాడు. వారికి బ ఆస్ యుద్ధాన్ని గుర్తు చేసి ఔస్, ఖజ్రజ్ తెగల ముస్లింల మధ్య యుద్ధాగ్నిని రగల్చమని అతడ్ని పురిగొల్పాడు. అదే జరిగింది వారి జాత్యభిమానం మేల్కొంది. పరస్పరం దుర్భాషలకు దిగారు. యుద్ధానికి సిద్ధమయ్యారు. దైవప్రవక్త (సల్లం) కు ఈ విషయం తెలిసి అక్కడకు వచ్చారు. వారికి అల్లాహ్‌ను గుర్తు చేశారు. అజ్ఞానపు విరోధం, దాని ప్రమాదకర పరిణామాలను గురించి భయపెట్టారు. దానితో జగడం సమసిపోయింది. ప్రజలు ఆయుధాలను విసర్జించారు. పెడబొబ్బలు పెడుతూ రోదించసాగారు. పరస్పరం కౌగిలించుకున్నారు.

(సూరయె ఆలి ఇమ్రాన్ 196 వ పేజి) తయసీరుర్రహ్మాన్ లిబయానుల్ ఖుర్ఆన్)

<u>ఆలి ఇమ్రాన్ 103 వ ఆయతు.</u>

ముసల్మానులు ఒక్కటవలేరా ?

ముసల్మానులలో ఐకమత్యం, ఏకాభిప్రాయం సాధ్యమే. ముసల్మానులు ఒక్కటవ లేకపోతే, ముసల్మానులలో ఐక్యత, ఏకాభిప్రాయం సాధ్యం కాకపోయినట్లయితే మరి అల్లాహ్ ఖుర్ఆన్‌లో ముసల్మానులలో పరస్పరం ఏకాభిప్రాయం, ఐక్యత సాధించమని ఎందుకు ఆదేశిస్తు న్నాడు ?

''వ తసిమూ బి హబ్లిలాహి జమీ అవ్వలా తఫర్రఖూ నియమతుల్లాసి అలైకుమ్ ఇజ్‌కున్‌తుమ్ అదాఅన్ ఫఅల్లఫ బైన ఖులూబికుమ్ ఫఅస్‌బహ్‌తుమ్ బి ని-మతిహీ ఇఖ్వానా''

అనువాదం ! ముస్లింలారా ! మీరంతా కలసి అల్లాహ్ త్రాటిని అంటే ఖుర్ఆన్‌ను ధృఢంగా హత్తుకోండి. పరస్పరం విభేధాలు, చీలికలు కల్పించుకోకండి. గుర్తు తెచ్చుకోండి, మీరు ఒకరికొకరు శత్రువులుగా ఉన్నప్పుడు ఆయన మీ హృదయాలను ప్రేమతో నింపాడు. తర్వాత మీరు ఆయన మెహర్బానీ వలన అన్నదమ్ములయ్యారు.

విభేదాలు చీలికల నుండి అల్లాహ్ ఆపాడు.

విభేదాలు, చీలికలు గనక మంచివి అయితే అల్లాహ్ ముసల్మానులను విభేధాల నుండి ఎందుకు ఆపుతాడు ?

వలా తకూనూ కల్లజీన తఫర్రఖూ వఖ్‌తలఫూ మిమ్‌బఅది మా జా అ హుముల్ బయ్యినాతు వ ఉలాయిక లహుమ్ అజాబన్ అజీమ్ (ఆలి ఇమ్రాన్, ఆయత్ 105)

అనువాదం ! విశ్వాసులారా ! వర్గాలుగా చీలిపోయిన, స్పష్టమయిన నిదర్శనాలు వచ్చేసిన తర్వాత పరస్పరం విభేదించుకోసాగిన వారి వలె అయిపోకండి. ఇటువంటి వారి కోసం అతి పెద్ద శిక్ష వుంది.

అంటే ముస్లింలు ఒక్కొక్కరుగానే కాక సామూహిక స్థాయిలో కూడా ఖుర్ఆన్‌ను ధృఢంగా హత్తుకోండి. ఉమ్మత్‌లో ఈ గ్రంథానికే కేంద్రీకృత స్థాయి ఉండాలి. దానితో ప్రగాఢ సంబంధాన్ని అవలంబించాలి.

దైవగ్రంథం తో సంబంధం బలహీన పడినప్పుడే విభేదాలు తలెత్తుతాయి. విశ్వాసం వెల్లడించే పరంపర కొనసాగుతుంది. దైవ గ్రంథం పై శ్రద్ధను కేంద్రీకరించే బదులు వ్యక్తుల సూక్తులు, వారి గ్రంథాలను అవసరానికి మించి ప్రాముఖ్యత నివ్వడం జరుగుతుంది. ఇంకా విశ్వాస కూటవములు ఉనికిలోకి వస్తాయి. తమ తమ ఇమాములు, సూఫీల, తమ తమ పెద్దలు, తమ తమ నాయకుల, తమ తమ విద్వాంసుల త్రాటిని ఎంత గట్టిగా పట్టుకొంటారంటే, దేవుని త్రాడు అంటే ఖుర్ఆన్ వారి చేతి నుండి జారిపోతుంది. ఈ విషయం వారి ఊహకు అందని దయి పోతుంది. ఫలితంగా తీవ్ర విభేదాలు, వర్గకూటములు ఉమ్మత్‌లో తలెత్తనారంభిస్తాయి. మిల్లత్ ఐక్యత ఛిన్నాభిన్నమయిపోతుంది.

ఈ పర్యవసానం తర్వాత కూడ ఉమ్మత్ లో కూటములు ఏర్పడటం విచారకరం. ముస్లింలో వర్గాలు మస్లక్‌ల విచక్షణ లేకుండా దైవగ్రంథానికి అర్హమయిన స్థాయిని ఇచ్చి, దానితో ప్రగాఢ సంబంధం కలిగి వున్నప్పుడే ఈ వర్గ విభేధాలు అంతం కాగలవు.

<u>104-112 ఆయతుల అనువాదం</u>

సత్కార్యం వైపు పిలిచేవారు, మంచి పనులను ఆజ్ఞాపించేవారూ, చెడు పనుల నుండి నిరోధించే వారుగా మీలో కొందరు తప్పక ఉండాలి. ఇలాంటి వారే సాఫల్యం చెందుతారు (104) వర్గాలలో విభజింపబడిన వారూ స్పష్టమయిన నిదర్శనాలు వచ్చిన తర్వాత కూడా పరస్పరం విభేదించుకున్న వారి వలె అయిపోకు. ఇటువంటి వారికే గొప్ప శిక్ష వుంటుంది. (105) ఆనాడు కొన్ని వదనాలు ప్రకాశవంతమవుతూ ఉన్నప్పుడు, మరల కొన్ని ముఖాలు నల్లగా అవుతూ వున్నప్పుడు, ముఖాలు నల్లగా అయినపుడు (వారితో అనబడుతుంది) విశ్వసించిన తర్వాత తిరస్కరించిన వారు మీరేనా, అయితే మీరు తిరస్కరిస్తూ వచ్చిన ఫలితంగా శిక్షను చవి చూడండి. (106) ఇక వదనాలు ప్రకాశవంతం అయిన వారు అల్లాహ్ కారుణ్యఛాయలలో వుంటారు. అక్కడ వారు శాశ్వతంగా వుంటారు. (107) మేము మీకు సరిగ్గా వినిపిస్తూ వుండిన ఆయతులు ఇవే. అల్లాహ్‌కు ప్రపంచ ప్రజలపై జులుం చేసే ఉద్దేశ్యం

وَلْتَكُن مِّنكُمْ أُمَّةٌ
يَدْعُونَ إِلَى الْخَيْرِ وَيَأْمُرُونَ بِالْمَعْرُوفِ وَيَنْهَوْنَ
عَنِ الْمُنكَرِ ۚ وَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ۝ وَلَا تَكُونُوا
كَالَّذِينَ تَفَرَّقُوا وَاخْتَلَفُوا مِن بَعْدِ مَا جَاءَهُمُ
الْبَيِّنَاتُ ۚ وَأُولَٰئِكَ لَهُمْ عَذَابٌ عَظِيمٌ ۝ يَوْمَ
تَبْيَضُّ وُجُوهٌ وَتَسْوَدُّ وُجُوهٌ ۚ فَأَمَّا الَّذِينَ
اسْوَدَّتْ وُجُوهُهُمْ أَكَفَرْتُم بَعْدَ إِيمَانِكُمْ
فَذُوقُوا الْعَذَابَ بِمَا كُنتُمْ تَكْفُرُونَ ۝ وَأَمَّا
الَّذِينَ ابْيَضَّتْ وُجُوهُهُمْ فَفِي رَحْمَةِ اللَّهِ ۖ
هُمْ فِيهَا خَالِدُونَ ۝ تِلْكَ آيَاتُ اللَّهِ نَتْلُوهَا
عَلَيْكَ بِالْحَقِّ ۗ وَمَا اللَّهُ يُرِيدُ ظُلْمًا لِّلْعَالَمِينَ ۝
وَلِلَّهِ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ ۚ وَإِلَى اللَّهِ
تُرْجَعُ الْأُمُورُ ۝ كُنتُمْ خَيْرَ أُمَّةٍ أُخْرِجَتْ
لِلنَّاسِ تَأْمُرُونَ بِالْمَعْرُوفِ وَتَنْهَوْنَ عَنِ الْمُنكَرِ

وَتُؤْمِنُونَ بِاللّٰهِ ؕ وَلَوْ اٰمَنَ اَهْلُ الْكِتٰبِ لَكَانَ
خَيْرًا لَّهُمْ ؕ مِنْهُمُ الْمُؤْمِنُونَ وَاَكْثَرُهُمُ الْفٰسِقُونَ (١١٠)
لَنْ يَّضُرُّوْكُمْ اِلَّآ اَذًى ؕ وَاِنْ يُّقَاتِلُوْكُمْ يُوَلُّوْكُمُ
الْاَدْبَارَ ۟ ثُمَّ لَا يُنْصَرُوْنَ (١١١) ضُرِبَتْ عَلَيْهِمُ
الذِّلَّةُ اَيْنَ مَا ثُقِفُوْٓا اِلَّا بِحَبْلٍ مِّنَ اللّٰهِ وَحَبْلٍ
مِّنَ النَّاسِ وَبَآءُوْ بِغَضَبٍ مِّنَ اللّٰهِ وَضُرِبَتْ
عَلَيْهِمُ الْمَسْكَنَةُ ؕ ذٰلِكَ بِاَنَّهُمْ كَانُوْا يَكْفُرُوْنَ
بِاٰيٰتِ اللّٰهِ وَيَقْتُلُوْنَ الْاَنْۢبِيَآءَ بِغَيْرِ حَقٍّ ؕ ذٰلِكَ
بِمَا عَصَوْا وَّكَانُوْا يَعْتَدُوْنَ (١١٢)

లేదు. (108) భూమీ ఆకాశాలలో వున్నదంతా అల్లాహ్‌దే. ఇంకా అన్ని వ్యవహారాలు ఆయన వైపుకే మరలింపబడతాయి. (109) ముస్లిం లారా ! ప్రజలకు సంస్కరణ, హితబోధ కోసం పుట్టించబడిన ఉత్తమ సమాజం మీరే. మీరు ప్రజలకు మంచి పనులు చేయమని ఆజ్ఞాపించేవారు, చెడు పనుల నుండి నిరోధించే వారు, అల్లాహ్‌ను విశ్వసించే వారు. ఇంకా గ్రంథం కలవారు విశ్వసిస్తే అది వారి కోసం ఉత్తమం అవుతుంది. వారిలో కొందరు విశ్వాసులే. కాని వారిలో అధిక భాగం ఫాసిఖ్‌లు (పాపులు) (110) వీరు మామూలు ఇబ్బందులు కలిగించడమే తప్ప నీకేమి నష్టం కలిగించలేరు. వీరు గనక నీతో యుద్ధం చేసినట్లయితే తోక ముడుచుకు పారిపోతారు. ఇక వారికి సహాయం ఎక్కడ నుండీ లభించదు. (111) వీరు ఎక్కడకు వెళ్ళినా పరాభవమే వారికి రాసి పెట్టబడి వుంది. అయితే వీరు అల్లాహ్ లేక ఇతరులు బాధ్యతలో ఆశ్రయం పొందాలి. వీరు అల్లాహ్ ఆగ్రహంలో చిక్కుకున్నారు. లేమికి గురవడమే వీరికి పట్టిన గతి. ఇందుకు కారణం అల్లాహ్ ఆయతులను వీరు తిరస్కరించి దైవ ప్రవక్తలను అన్యాయంగా చంపేవారు వీరు అవిధేయులు మరియు అల్లాహ్ నిర్ణయించిన హద్దులను దాటిపోయిన వారు కావడమే. (112)

---

104-112 ఆయంతుల సంబంధం, మునుపటి ఆయతులలో యూదులు మీలో విభేదాలు కల్పించ చూస్తున్నారు. కనుక జాగరూకులు కండి అని అల్లాహ్ ముసల్మానులను హెచ్చరించాడు.

ఇప్పుడు ఈ ఆయతులలో చెప్పబడిన విషయం ముస్లింలు కనుక విభేధాలు, చీలికల నుండి రక్షణ పొందగోరుతున్నట్లయితే అల్లాహ్ త్రాడు అంటే దివ్య ఖుర్‌ఆన్ బోధనల ప్రకారం ధృఢంగా అమలు పర్చడం అవసరం అని తెలియ చేయబడుతోంది. ఇంకా ముస్లింలలోని ఒక టీము లేక ఒక వర్గం ఈ పనికి అంకితం అయిపోయి ముస్లింలలో ఐక్యత, ఏకీభావం జనింపచేయాలి. వారిలో ఏ కాస్త అయినా భేదాభిప్రాయం చోటు చేసుకుంటే వెంటనే దానిని దూరం చేసే ప్రయత్నం చేయాలి. మరో విషయం కూడ ప్రస్తావించబడింది. యూదులు అవమానం, పరాభవం పాలు కావటానికి కారణం వారు అల్లాహ్ ఆయతులను తిరస్కరంచడం, ప్రవక్తలను అన్యాయంగా హత్య చేయడం, దైవం, దైవ ప్రవక్తలకు అవిధేయత చూపడమేనని ముసల్మానులు ఇటువంటి చేష్టలకు పాల్పడరాదు, అని తెలియచేయబడుతోంది.

<u>ఆయత్ నెం. 104-</u> ఈ ఆయతులో అల్లాహ్ ఉమ్మతె ముస్లిమా (ముస్లిం అనుచర సమాజం) కు ఒక పెద్ద బాధ్యత అప్ప చెప్పాడు. ఇంకా ముసల్మానులలో ప్రజలను మేలు వైపు ఆహ్వానించే, మేలును ఆజ్ఞాపించే, చెడు నుండి, నిరోధించే ఒక సమూహం తప్పనిసరిగా ఉండాలని అన్నాడు. ఆ తర్వాత ఉమ్మతె ముస్లిమాకు ధార్మిక ప్రాపంచిక శ్రేయస్సుకు ఇది ప్రాథమిక షరతు అని అల్లాహ్ స్పష్టం చేశాడు.

ఆయత్ నెం. 105 : ఈ ఆయతులో అల్లాహ్ ముసల్మానులను యూదులు, నస్రానీల వలె వివిధ వర్గాలుగా చీలిపోవడం నుండి వారించాడు. వారు ధర్మానికి దూరం అయ్యారు. వెన్ను చూపారు. మనోకాంక్షలకు

బానిసలయ్యారు. ఒకరిపై నొకరు ఈర్ష్య పొందారు. చివరకు ప్రవక్తలను కూడ వారు పరస్పరం పంచుకున్నారు. ధర్మంలో బిద్అత్‌కు దారి కల్పించారు. ఈ విధంగా సత్యవాక్కుకు స్పష్టమైన నిదర్శనాలు వచ్చేసిన తర్వాత కూడ వారిలో పరస్పరం ఈర్ష్య, ద్వేషం, అసూయలు చోటుచేసుకున్నాయి. వారి హృదయాలు విభిన్నములయ్యాయి. ఇమామ్ ఫక్రుద్దీన్ రాజీగారు ఈ ఆయత్ విషయంలో ఇలా వ్రాశారు. ''వారిలో ప్రతి ఒక్కడూ తాను ధర్మం పై ఉన్నానని తన వ్యతిరేకి అధర్మంపై ఉన్నాడని వాదించాడు.'' దాని తర్వాత ఇలావ్రాశారు. ''న్యాయబద్ధంగా గమనించినట్లయితే, ఆ కాలంలోని ఉలేమాలు చాలా మందిలో ఈ వైఖరి జనించడాన్ని చూడగలం. అల్లాహ్ మనల్ని క్షమించుగాక! మన పరిస్థితి పై కరుణించుగాక! ప్రాచీన ఉలేమాలలో ఈ గుణం కనబడేది కాదు. సహబాక్రామ్ ఖుర్‌ఆన్, సున్నత్‌ల వెలుగులో ఫత్వాలు ఇచ్చేవారు. ఎప్పుడయినా వారిలో ఏదయినా సమస్య సందర్భంగా భేదాభిప్రాయం కలిగినా వారి హృదయాలలో తేడా వచ్చేది కాదు. ముసల్మానులలో హృదయాల విభేదం గ్రుడ్డిగా అనుసరించడం. ఇంకా ఫిక్‌హ్ విధానాల పట్ల అంధ వైరం తర్వాత చోటు చేసుకుంది. ఖుర్‌ఆన్ మరియు సున్నత్‌లకు దూరం అయిన కొద్దీ ఈ రోగం పాతుకు పోసాగింది. పరిస్థితి ఎంత దాకా పోయిందంటే ఒకరినొకరు కాఫిర్‌గా, మార్గభ్రష్టునిగా చెప్పుకోసాగారు. కొందరు పిన్న వయస్కులయిన ఉలేమాలు విభేదాన్ని సరయినదే అని అనడానికి ఇఖ్తెలాఫె ఉమ్మతీ రహమత (ఉమ్మత్‌లో విభేదాలు కారుణ్య ప్రదం అన్నటువంటి ప్రామాణికత లేని హదీసులను ఆధారం చేసుకో జూశారు. వాస్తవానికి ప్రామాణిక హదీసులో అల్‌జమాఅతు రహ్మత్ వల్‌ఫిర్‌ఖ అజాబ్ (వర్గం) ఒక యాతన - అల్ జామఅల్ సగీరీ, అందుచేత ఇఖ్‌తెలాఫె ఉమ్మతీ రహ్మత్ అనే హదీసుకు సరయినరుజువు లేదు. దీనికి తిబ్రాని, బైహఖీ (అల్‌దఖల్) లలో ఇబ్నె అబ్బాస్ (రజి) చే బలహీనమయిన ఆధారంతో ఉల్లేఖించారు. ఈ హదీసు ఆధారం బలహీనమైనదే కాక ఎన్నో ఖుర్‌ఆనీ ఆయతులకు, సహీహ్ హదీసులకు వ్యతిరేకం.

అల్లాహ్ సెలవిచ్చాడు. వలా యజాలూన ముఖ్తలిఫీన ఇల్లా మర్రహిమ రబ్బుక్. (హూద్ 118,119)

దీని భావం, ప్రజలు ఎల్లప్పుడు విభేదించుకుంటూ వుంటారు. అల్లాహ్ కరుణించిన వ్యక్తి తప్ప. ఈ ఆయతులో విభేదం మరియు కారుణ్యంలో తేడా చూపబడింది. దైవ ప్రవక్త సల్లం సెలవిచ్చారు. (లా తఖ్తలిఫూఫఖ్తలఫ ఖులూబికుమ్) పరస్పరం విభేదించుకోకండి లేదా మీ హదయాలు వివిధములవుతాయి. (ముస్లిం).

ఆయత్ నెం. 111-112 ఈ ఆయతులు గ్రంథం కలవారిపై మీకు విజయం ప్రాప్తం కానున్నదని అల్లాహ్ తెలియ చేశాడు. నాస్తికులు, తిరస్కారులు అయిన ఈ గ్రంథ ప్రజలు అంటే యూదులు తిట్లు తిట్టగలరు. కుట్రలు చేయగలరు. కాని మీకూ వారికీ యుద్ధం జరిగినప్పుడు, వారు వెన్ను చూపి పారిపోతారు. ఇలాగే జరిగింది. ఖైబర్ యుద్ధంలో అల్లాహ్ యూదులకు పరాభవం కలిగించాడు. మదీనాలోనూ పరాభవం పాలు చేశాడు. ఇక సిరియాలోని నస్రానీలనయితే సహబాక్రామ్ నడ్డి విరిచారు. వారి దేశం శాశ్వతంగా వారి చేజారిపోయింది. అల్లాహ్ ఆజ్ఞతో ఇప్పుడు సిరియాలో ముసల్మానులకే ఆధిక్యత వుంది. వుంటుంది. అంతేకాక అంతిమ దిన సమీప కాలంలో మరియం కుమారుడు హజ్రత్ ఈసా (అ) అక్కడకు దిగి వస్తారు. షరీయతె ముహమ్మదీ ని విధింపచేస్తారు. అల్లాహ్ యూదులకు అవమానం, పరాభవాలను వారి అదృష్టానికి రాసి పెట్టాడు. వారు ఏకాలంలో ఎక్కడ వున్నా అవమానితులు, పరాభవం చెందిన వారుగానే వుంటారు. చరిత్ర సాక్షిగా ప్రపంచంలోని ఏ ప్రాంతంలోనయినా ఏ కాలంలోనయినా వారికి గౌరవమర్యాదలు దక్కలేదు. వారికి తాత్కాలిక సుఖశాంతులు కేవలం రెండింటిలో ఒక రూపంలోనే లభిస్తాయి. జిజియా చెల్లించి జిమ్మీలుగా గడపగలరు లేదా ఏదయినా పెద్ద శక్తివంతమైన ఇస్లామేతర ప్రభుత్వం సపోర్టు లభించగలదు. ఈనాడు పాలస్తీనాలోని యూదు ప్రభుత్వం, అమెరికా, బ్రిటన్, రష్యా, ఫ్రాన్స్ తదితర ముస్లిమేతర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల పై నిలబడి వుంది (తయస్సిరుర్రహ్మాన్ లిబయానుల్ ఖుర్‌ఆన్ 20).

لَيْسُوا سَوَآءً ۗ مِنْ
أَهْلِ الْكِتٰبِ أُمَّةٌ قَآئِمَةٌ يَّتْلُوْنَ اٰيٰتِ اللّٰهِ اٰنَآءَ
الَّيْلِ وَهُمْ يَسْجُدُوْنَ (113) يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَ الْيَوْمِ
الْاٰخِرِ وَيَاْمُرُوْنَ بِالْمَعْرُوْفِ وَيَنْهَوْنَ عَنِ
الْمُنْكَرِ وَيُسَارِعُوْنَ فِي الْخَيْرٰتِ ۭ وَ اُولٰٓئِكَ مِنَ
الصّٰلِحِيْنَ (114) وَمَا يَفْعَلُوْا مِنْ خَيْرٍ فَلَنْ يُّكْفَرُوْهُ ۭ
وَ اللّٰهُ عَلِيْمٌۢ بِالْمُتَّقِيْنَ (115) اِنَّ الَّذِيْنَ كَفَرُوْا لَنْ
تُغْنِيَ عَنْهُمْ اَمْوَالُهُمْ وَلَآ اَوْلَادُهُمْ مِّنَ اللّٰهِ
شَيْــًٔا ۭ وَاُولٰٓئِكَ اَصْحٰبُ النَّارِ ۚ هُمْ فِيْهَا خٰلِدُوْنَ (116)
مَثَلُ مَا يُنْفِقُوْنَ فِيْ هٰذِهِ الْحَيٰوةِ الدُّنْيَا كَمَثَلِ
رِيْحٍ فِيْهَا صِرٌّ اَصَابَتْ حَرْثَ قَوْمٍ ظَلَمُوْٓا
اَنْفُسَهُمْ فَاَهْلَكَتْهُ ۭ وَمَا ظَلَمَهُمُ اللّٰهُ وَلٰكِنْ
اَنْفُسَهُمْ يَظْلِمُوْنَ (117) يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَتَّخِذُوْا
بِطَانَةً مِّنْ دُوْنِكُمْ لَا يَاْلُوْنَكُمْ خَبَالًا ۭ وَدُّوْا
مَا عَنِتُّمْ ۚ قَدْ بَدَتِ الْبَغْضَآءُ مِنْ اَفْوَاهِهِمْ ښ
وَمَا تُخْفِيْ صُدُوْرُهُمْ اَكْبَرُ ۭ قَدْ بَيَّنَّا لَكُمُ
الْاٰيٰتِ اِنْ كُنْتُمْ تَعْقِلُوْنَ (118) هٰٓاَنْتُمْ اُولَاۗءِ
تُحِبُّوْنَهُمْ وَلَا يُحِبُّوْنَكُمْ وَتُؤْمِنُوْنَ بِالْكِتٰبِ
كُلِّهٖ ۚ وَاِذَا لَقُوْكُمْ قَالُوْٓا اٰمَنَّا ڔ وَاِذَا خَلَوْا عَضُّوْا
عَلَيْكُمُ الْاَنَامِلَ مِنَ الْغَيْظِ ۭ قُلْ مُوْتُوْا بِغَيْظِكُمْ ۭ
اِنَّ اللّٰهَ عَلِيْمٌۢ بِذَاتِ الصُّدُوْرِ (119) اِنْ تَمْسَسْكُمْ
حَسَنَةٌ تَسُؤْهُمْ ۡ وَاِنْ تُصِبْكُمْ سَيِّئَةٌ يَّفْرَحُوْا
بِهَا ۭ وَاِنْ تَصْبِرُوْا وَتَتَّقُوْا لَا يَضُرُّكُمْ كَيْدُهُمْ
شَيْــًٔا ۭ اِنَّ اللّٰهَ بِمَا يَعْمَلُوْنَ مُحِيْطٌ (120)

అనువాదం : 113-120

ఈ గ్రంథం కలవారంతా ఒక్కలాంటి వారు కాదు. వారిలో కొందరు ధర్మానికి కట్టుబడి వుండేవారూ వున్నారు. వారు రాత్రింబగళ్ళు అల్లాహ్ ఆయతులను పఠిస్తారు. సాష్టాంగ పడి పోతారు. (113) వారుఅల్లాహ్ మరియు పరలోక దినాన్ని విశ్వసిస్తారు. మంచి పనులకు ఆజ్ఞాపిస్తారు. చెడు పనుల నుండి నిరోధిస్తారు. సత్కార్యాలలో ముందు వుంటారు. సదాచారులయిన వారు వీరే. (114) వారు చేసిన ఏ మంచి పని అయినా గౌరవనీయమవుతుంది. అల్లాహ్ దైవ భక్తి పరులను బాగా ఎరుగును. (115) నిస్సందేహంగా కాఫిర్లు (తిరస్కారులు) అయిన వారి సంపద, వారి సంతానం అల్లాహ్ సమక్షంలో ఏమీ పనికి రాజాలవు. నరక నివాసులు వీరే. అందులో వారు హమేషా ఉంటారు. (116) ఈ కాఫిర్లు ప్రాపంచిక జీవితంలో ఖర్చు చేసే (సదఖా, దానాలు) దాని ఉదాహరణ పొగమంచుతో వున్న గాలి లాంటిది. ఆ గాలి తమ పై తాము జులుం చేసుకున్న వారి పంట భూములపై వీచి ఆ పంటను ధ్వంసం చేసి వేస్తుంది. ఇటువంటి వారిపై అల్లాహ్ జులుం చేయడు. కాని స్వయంగా వారే తమపై జులుం చేసుకుంటారు. (117) విశ్వాసులారా! తమ వారిని తప్ప ఇతరుల్ని (ముస్లిమేతరుల్ని తమ అంతరంగికులుగా చేసుకోకండి. మీ వినాశం కోసం వారు ఎటువంటి లోటూ చెయ్యరు. నీవు కష్టాలపాలు కావాలని వారు కోరుతున్నారు. వారి శత్రుత్వం వారి నోట అప్రయత్నంగా వెలువడుతుంది. ఇంకా వారు తమ మనసులలో దాచుకున్నది అంతకన్నా ఎక్కువే. మేము నీకు స్పష్టమయిన సూచనలు ఇస్తున్నాము. నీవు గనక ఆలోచించినట్లయితే. (జాగ్రత్త పడగలవు. (118) విను! నీవు వారి (యూదుల) పట్ల ప్రేమను కలిగి వున్నావు. కానివారు నీ పై ప్రేమను కలిగి వుండరు. వాస్తవానికి నీవు అన్నిగ్రంథములనూ విశ్వసిస్తున్నావు. వారు నిన్ను కలిసినప్పుడు ''మేము విశ్వసించాం'' అంటారు. కాని నీకు దూరంగా వున్నప్పుడు నీ మీద కోపంతో వాళ్ళు తమ వ్రేళ్ళు కోసుకుంటారు.

మీరు వారితో మీ కోపంలో మాడి చావండి '' అని అనండి. నిస్సందేహంగా అల్లాహ్ మనస్సులలోని రహస్యాలను బాగా ఎరుగు. (119) నీకేదయినా మేలు కలిగితే వారికి చెడుగా అనిపిస్తుంది. నీకే గనక ఏదయినా కష్టం కలిగితే వారు సంతోషిస్తారు. నీవు గనక ఓర్పు వహించి, అల్లాహ్‌కు భయపడుతూ వున్నట్లయితే వారి కుటిలత్వం నీకు ఏ విధమయిన చెరుపూ చేయజాలదు. వీరు చేస్తున్న దాన్నంతటినీ నిస్సందేహంగా అల్లా చుట్టుముట్టి వున్నాడు. (120)

ఆయతుల మధ్య సంబంధం : మునుపటి ఆయాతులలో గ్రంథ ప్రజల అవిధేయత, తల బిరుసుతనం, దుర్నడత ప్రస్తావించబడ్డాయి. ఇప్పుడు ఈ ఆయతులలో గ్రంథ ప్రజలలో కొందరు మంచి వారు కూడ ఉన్నారని తెలుపబడుతోంది. అబ్దుల్లా బిన్ సలామ్, అదీ బిన్ హాతిమ్ ఇటువంటి వారే. వీరు ఆ తర్వాత ముస్లింలయ్యారు. తిరిగి అల్లాహ్ కాఫిర్ల గురించి సెలవిస్తూవారి కోసం బాధాకరమైన శిక్ష వుందని, వారి సంపద, వారి సంతానం ఖియామత్ నాడు వారికి ఏ విధంగానూ ఉపయోగపడరని తెలిపాడు. ఇంకా ఇస్లాం విరోధులతో స్నేహంగా మెలగ వద్దని అల్లాహ్ సెలవిచ్చాడు. దాని వలన జాతికీ సమాజానికీ గొప్ప నష్టం కలుగుతుంది.

<u>ఆయతుల వివరణ : 117</u>- ఖియామత్‌నాడు కాఫిర్లకు వారి సొమ్ము గాని వారి సంతానం గానీ ఏమీ పనికి రాకుండా పోతాయి. చివరకు సంక్షేమం మరియు ప్రత్యక్షంగా మేలు కలిగించే పనులలో వారు ఖర్చు చేస్తున్నదంతా వ్యర్థమయి పోతుంది. వారి ఉదాహరణ, పచ్చని చేలను కాల్చి బూడిద చేసి వేసే పిడుగు లాంటిది. దుష్టులు పచ్చని పంటను చూసి సంబరపడుతూ వుంటారు.దాని మీద వచ్చే లాభాన్ని గురించి ఆశాభావం కలిగి వున్నప్పుడు ఆకస్మాత్తుగా వారి ఆశలు మట్టిలోకలుస్తాయి. దీనిని బట్టి ఈమాన్ లేనంత వరకూ సంక్షేమ కార్యాలలో డబ్బు ఖర్చు చేసే వారికి ప్రపంచంలో ఎంత ప్రఖ్యాతి లభించినా, పరలోకంలో వారికి దాని ప్రతిఫలం ఏదీ లభించదు అని తెలుస్తోంది. అక్కడయితే వారికి శాశ్వతమయిన నరకయాతన వుంది.

<u>118-</u> దాని ప్రాముఖ్యతను దృష్టిలో వుంచుకుని తిరిగి మరోసారి పునరుక్తం చేయబడుతోంది (బితానతున్) అంటే, వలీ, మిత్రుడు, ఆంతరంగికుడిని అంటారు. కాఫిర్లు, ముష్రికులు ముస్లింల పట్ల కలిగి వుంటే భావాలూ ఉద్దేశాలలో వేటిని వారు ప్రకటిస్తున్నారో, తమ హృదయాలలో వేటిని దాచి వుంచుకున్నారో, వాటన్నింటినీ అల్లాహ్ ఎత్తి చూపాడు. ఇవి ఇంకా ఇటువంటి ఆయతులను దృష్టిలో ఉంచుకున్నతర్వాతే ఉలేమాలు ఫికహ్ వేత్తలు ఒక ఇస్లామీ రాజ్యంలో ముస్లిమేతరుల్ని ముఖ్యమయిన పెద్ద హోదాలలో నియమించడం జాయెజ్‌కాదు అని వ్రాశారు.ఉల్లేఖించబడింది. హజ్రత్ అబూమూసా అష్అరీ (రజి) ఒక జిమ్మీని (ముస్లిమేతరుడు) సెక్రటరీగా ఏర్పాటు చేసుకున్నాడు హజ్రత్ ఉమర్ (ర.జి) కు ఈ విషయం తెలిసి ఆయన్ని గట్టిగా గద్దించి పలికారు. అల్లాహ్‌యే వారిని దూరంగా వుంచాడు ''నీవు వారిని నీకు దగ్గర కానీయకు''. అల్లాహ్ యే వారికి అవమానం కలిగించాడు. వారిని అమీనుగా, ఆంతరంగికులు గా చేసుకోకు. అల్లాహ్‌యే వారిని లోటుసేసేవారని చెప్పాడు. కనుక వారిని గౌరవించకు. హజ్రత్ ఉమర్ (రజి) ఈ ఆయత్‌నే రుజువుగా చేసుకుని ఇలా చెప్పారు. ఇమామ్ ఖర్తబీ సెలవిస్తున్నారు. ''ఆ కాలంలో గ్రంథ ప్రజలను సెక్రటరీ, అమీన్‌గా చేయడం వలన పరిస్థితులు మారిపొయ్యాయి. ఈ కారణం చేతనే బుద్ధి తక్కువ గలవాళ్లు సర్దారులు, అమీరులూ అయిపోయారు. '' (తఫ్సీరే ఖుర్తుబీ)

దురదృష్టవశాత్తు నేటి ఇస్లామీ దేశాలలో, ఖుర్‌ఆన్ యొక్క ఈ ముఖ్య ఆదేశానికి ప్రాముఖ్యత ఇవ్వబడటం లేదు. అందుకు భిన్నంగా ముస్లిమేతరులు. పెద్దపెద్ద ముఖ్య హోదాలలో, కీ పోస్టులలో నియమించబడివున్నారు. వాటి వలన కలిగే నష్టాలు సుస్పష్టం.

ఇస్లామీ దేశాలు దేశీయాంగ, విదేశాంగ పాలసీలలో ఈ ఆదేశాన్ని పాటిస్తే ఎన్నో ఉపద్రవాలు, నష్టాల నుండి సురక్షితంగా వుండగలవు. (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ 195 వ పేజి)

وَإِذْ غَدَوْتَ
مِنْ أَهْلِكَ تُبَوِّئُ الْمُؤْمِنِينَ مَقَاعِدَ لِلْقِتَالِ ۗ
وَاللَّهُ سَمِيعٌ عَلِيمٌ ﴿١٢١﴾ إِذْ هَمَّتْ طَائِفَتَانِ مِنْكُمْ
أَنْ تَفْشَلَا وَاللَّهُ وَلِيُّهُمَا ۗ وَعَلَى اللَّهِ فَلْيَتَوَكَّلِ
الْمُؤْمِنُونَ ﴿١٢٢﴾ وَلَقَدْ نَصَرَكُمُ اللَّهُ بِبَدْرٍ وَ
أَنْتُمْ أَذِلَّةٌ ۖ فَاتَّقُوا اللَّهَ لَعَلَّكُمْ تَشْكُرُونَ ﴿١٢٣﴾
إِذْ تَقُولُ لِلْمُؤْمِنِينَ أَلَنْ يَكْفِيَكُمْ أَنْ يُمِدَّكُمْ
رَبُّكُمْ بِثَلَاثَةِ آلَافٍ مِنَ الْمَلَائِكَةِ مُنْزَلِينَ ﴿١٢٤﴾
بَلَىٰ ۚ إِنْ تَصْبِرُوا وَتَتَّقُوا وَيَأْتُوكُمْ مِنْ فَوْرِهِمْ
هَٰذَا يُمْدِدْكُمْ رَبُّكُمْ بِخَمْسَةِ آلَافٍ مِنَ الْمَلَائِكَةِ
مُسَوِّمِينَ ﴿١٢٥﴾ وَمَا جَعَلَهُ اللَّهُ إِلَّا بُشْرَىٰ لَكُمْ
وَلِتَطْمَئِنَّ قُلُوبُكُمْ بِهِ ۗ وَمَا النَّصْرُ إِلَّا مِنْ
عِنْدِ اللَّهِ الْعَزِيزِ الْحَكِيمِ ﴿١٢٦﴾ لِيَقْطَعَ طَرَفًا مِنَ
الَّذِينَ كَفَرُوا أَوْ يَكْبِتَهُمْ فَيَنْقَلِبُوا خَائِبِينَ ﴿١٢٧﴾
لَيْسَ لَكَ مِنَ الْأَمْرِ شَيْءٌ أَوْ يَتُوبَ عَلَيْهِمْ أَوْ
يُعَذِّبَهُمْ فَإِنَّهُمْ ظَالِمُونَ ﴿١٢٨﴾ وَلِلَّهِ مَا فِي السَّمَاوَاتِ
وَمَا فِي الْأَرْضِ ۚ يَغْفِرُ لِمَنْ يَشَاءُ وَيُعَذِّبُ
مَنْ يَشَاءُ ۚ وَاللَّهُ غَفُورٌ رَحِيمٌ ﴿١٢٩﴾ يَا أَيُّهَا الَّذِينَ
آمَنُوا لَا تَأْكُلُوا الرِّبَا أَضْعَافًا مُضَاعَفَةً ۖ وَاتَّقُوا
اللَّهَ لَعَلَّكُمْ تُفْلِحُونَ ﴿١٣٠﴾ وَاتَّقُوا النَّارَ الَّتِي أُعِدَّتْ
لِلْكَافِرِينَ ﴿١٣١﴾ وَأَطِيعُوا اللَّهَ وَالرَّسُولَ لَعَلَّكُمْ
تُرْحَمُونَ ﴿١٣٢﴾

<u>121-132 ఆయతుల అనువాదం</u>

గుర్తుకు తెచ్చుకోండి. మీరు తెల్లవారు ఝాముననే ఇంటి నుండి బయలు దేరి ముస్లింలను (ఉహద్) యుద్ధం కోసం మోర్చాలలో నియమిస్తూ వున్నప్పుడు, అల్లాహ్ అంతా వినేవాడూ ఎరిగిన వాడూను (121) మీలోని రెండు వర్గాలు పిరికి తనం చూపడానికి సిద్ధపడ్డారు. వాస్తవానికి అల్లాహ్ వారికి సహాయపడేందుకు అక్కడ వున్నాడు. విశ్వాసులు అల్లాహ్ పై నమ్మకం వుంచాలి. (122) అంతకు ముందు బదరు యుద్ధంలో, మీరు బలహీనులుగా వుండగా అల్లాహ్ మీకు సహాయం చేశాడు. కనుక అల్లాహ్‌కు భయపడుతూ వుండండి. మీరు కృతజ్ఞులు అవుతారని ఆశించబడుతోంది. (123) అప్పుడు మీరు విశ్వాసులతో ఇలా చెబుతూ వున్నారు.'' మీ ప్రభువు మూడు వేల మంది దూతలను పంపి మీకు సహాయ పడితే చాలదా ?'' (124) ఎందుకు కాదు, మీరు గనుక ఓర్పు వహించి, అల్లాహ్‌కు భయపడుతూ వుంటే, శత్రువు మీపై వెంటనే దాడికి వస్తే మీ ప్రభువు, గురి చూసి సరిగ్గా కొట్టగల అయిదువేల మంది దూతలతో మీకు సహాయం చేస్తాడు. (125) సహాయం గురించిన వార్త అల్లాహ్ మీకు తెలియ చేయడానికి కారణం, మీరు సంతోషపడి మీ హృదయాలు సంతృప్తి చెందాలని, సహాయం అయితే కేవలం మహాశక్తిశాలి మరియు వివేకి అయిన అల్లాహ్ నుండియే లభిస్తుంది. (126) తద్వారా అల్లాహ్ కాఫిర్ల ఒక పార్శ్వాన్ని ఖండించాలని, లేక వారు విఫలురు అయి సర్వనాశనం అయ్యేలా అవమానించాలని (127) ఓ ప్రవక్తా! ఆ విషయంలో మీ ఆధీనంలో ఏమీ లేదు. అల్లాహ్ కోరితే వారిని క్షమించవచ్చు ఆయన కోరితే వారిని శిక్షించవచ్చు. మొత్తం మీద వారు దుష్టులే. (128) భూమ్యాకాశాల్లో ఉన్నదంతా అల్లాహ్‌దే. తాను కోరిన వారిని ఆయన క్షమిస్తాడు తాను కోరిన వారిని

శిక్షిస్తాడు. ఆయన అనుగ్రహించేవాడూ ఎంతో కరుణించే వాడు. (129) విశ్వాసులారా ! రెండు రెట్లు, నాలుగురెట్లు చేసి వడ్డీ తినకండి. అల్లాహ్‌కు భయపడుతూ వుండండి. తద్వారా మీరు (పరలోకంలో) ముక్తి పొందగలరు. (130) ఇంకా కాఫిర్ల కోసం తయారు చేయబడిన అగ్ని నుండి రక్షణ పొందండి. (131) అల్లాహ్ మరియు ప్రవక్తకు విధేయత చూపండి. తద్వారా మీరు కరుణింపబడాలని (132)

ఆయత్‌ల సంబంధం : మునుపటి ఆయతులలో ధర్మ, అధర్మాల గురించిన చర్చ, దృశ్యం, వివరించబడ్డాయి. ఇప్పుడు ఈ ఆయతులలో ధర్మ అధర్మాల మధ్య యుద్ధం గురించిన ప్రస్తావన ముక్తసరిగా వుంది. అందులో ముస్లింలకు ఆధిక్యత, విజయం లభించాయి. ఉహద్ యుద్ధం గురించి సవివరంగా వచ్చింది. ఆ యుద్ధంలో ముస్లింలు విజయానికి చేరువగా వచ్చారు. తిరస్కారులు, ముష్రికులు యుద్ధ భూమి నుండి పలాయనం ఆరంభించారు. పర్వత మార్గంలో దైవ ప్రవక్త (సల్లం) 50 మంది విలుకాండ్రను నియమించారు. ఈ చోటునుండి ఎంత మాత్రం తొలగవద్దని వారికి తాకీదు చేశారు. పర్వత మార్గంలో నియమితులయిన ముస్లింలు, యుద్ధ భూమిని వదలి పారిపోతున్న కాఫిర్లను చూశారు. (వారు వదలి వెళ్ళిన) యుద్ధప్రాప్తి( మాలెఘనీమత్)ను స్వాధీనం చేసుకోవాలని వారిలోని 40 మంది పర్వతం పై నుండి క్రిందకు దిగి వచ్చారు. కేవలం పది మంది మాత్రమే మిగిలారు. ఆ దారి ఖాళీగా వుండటాన్ని చూసిన కాఫిర్లు అటు ప్రక్క నుండి ముస్లిం ల పై గొప్ప దాడి చేశారు. దానితో ముస్లింల విజయం కాస్తా అపజయంగా మారిపోయింది.

మునుపటి ఆయతులలో కాపిర్లను మునాఫిక్ (కపటు) లను తమ ఆంతరంగికులుగా చేసుకోవద్దని ముస్లింలను ఆదేశించాడు. వారిపై భరోసా వుంచవద్దని, గాఢస్నేహం కలిగి వుండవద్దని, శత్రువులతో స్నేహం వలన ముస్లింలలో పిరికితనం, విభేదాలు జనిస్తాయని హెచ్చరించాడు. బనూహారిస, బనూసల్మాలు మునాఫిఖ్‌లతో పాటు యుద్ధ భూమిని విడిచిపోవాలని అనుకున్నారు. కపటులతో వారి స్నేహం వుండింది. ప్రత్యేకించి ముఫిఖ్ ల సర్దారు అయిన అబీబిన్ సలూల్ తో వారికి గాఢ స్నేహం ఉండేది.

ఆయతుల వివరణ : బదరు, ఉహద్‌యుద్ధాల అనుభవాల నుండి, సహనం, తఖ్వా (దైవభీతి) లేకుండా ఎన్నటికీ విజయం లభించదన్న విషయం నిరూపించబడింది. సహనం అంటే కష్టాలు, బాధలలో ధైర్యంగా ఎదిరించాలి. నిష్ఠా జాగ్రత్తల ఆత్మ జనించడం తఖ్వా వాస్తవికత. బదరు యుద్ధ సమయంలో ఈ రెండు శక్తులు మీలో వున్నాయి. అందువల్ల గుప్పెడు మంది వున్న మీ సైన్యం శత్రువుల పెద్ద సంఖ్యను ఓడించింది. కాని ఉహద్ మైదానంలో మీరు బలహీనత చూపారు. సహనం, తఖ్వాల పరీక్షలలో పూర్తిగా నెగ్గలేదు. ఫలితంగా నష్టపొయ్యారు. శత్రువును ఓడించలేక పొయ్యారు.

ఈ సందర్భంగా అనేక సాహస కార్యాలు స్పష్టం చేయబడ్డాయి.

1) ఉహద్ యుద్ధ సందర్భంగా మెజారిటీ అభిప్రాయం ప్రకారం, నగరం వెలుపలికి వచ్చి శత్రువును ఎదుర్కోవాలి అని తీర్మానించబడింది. కనుక ముస్లింలు బయలు దేరారు. కాని మునాఫిఖ్‌లు ప్రజలను చెదరగొట్టనారంభించారు. ఫలితంగా ఆ జాతుల వారి మనస్సులు విరిగిపోయాయి. ఈ విధంగా మొదటి నుండే సహనం, తఖ్వాల స్పిరిట్ బలహీన పడిపోయింది. ఫలితంగా ఏదయితే జరగాలో చివరకు అదే జరిగింది.

ఆయతు నెం. 29-128 :

2) సందర్భానుసారం ఈ వాస్తవం సూచించబడుతూంది. జులుం, తిరస్కారం చేసేవారి దుష్కార్యాలు ఎంత కఠినంగా వున్నప్పటికీ, హితబోధ వైపు పిలిచే వాడు, సంస్కర్త అయిన వాడు, వారు హితవు గ్రహించనందువల్ల నిరాశ చెందకూడదు. ఇంకా, కారుణ్యం, మన్నింపు కోరడం తప్ప మరే ఆసక్తి తనలో జనింపనీయ కూడదు.

క్షమించడం, క్షమించకపోవడం దైవం చేయవలసిన పని. ఆయన కే దాన్ని వదలివేయాలి. ఉహద్ యుద్ధంలో స్వయంగా దైవప్రవక్త (సల్లం)పై శత్రువులు దాడుల పరంపర కొనసాగించారు. ఆయన్ని హతమార్చి వేయాలనుకున్నారు. అయినా శత్రువులకు హితబోధ, మన్నింపు కోరడం తప్ప మరే కోరికా ఆయన పవిత్ర హృదయంలో జనించడం అల్లాహ్ ఇష్టం లేదు (సల్లల్లాహు అలైహివసల్లం).

<u>ఆయత్ నెం. 130.</u> ఓ సత్య సందేశ దాతలారా ! ఉహద్ యుద్ధం లో మీకు తగిలిన ఎదురుదెబ్బలనుండి గుణపాఠం గ్రహించదలచుకుంటే మీ హృదయాలలో బలహీనతారోగాన్ని పుట్టించే ఆ భోగభాగ్యాల నుండి పవిత్రులు అవండి.

ఇక మొత్తం సిరిసంపదల దురాశ. ఈ రోగం హృదయాలలో వుండి వున్నంత వరకూ ప్రాణాలకు తెగించే స్ఫూర్తి జనించదు.

ఇస్లాం ప్రవక్త (సల్లల్లాహు అలైహివసల్లం) ఒక నిర్ణీత కనుమ (ఘాట్) దగ్గర పన్నిన వ్యూహం గొప్ప ప్రాముఖ్యత గలది. ఒక జమాఅత్ నియమితమయింది. ఈ చోటు నుండి కదలవద్దని ఆజ్ఞాపించబడింది. కాని, ముస్లింల విజయవంతమైన దాడి శత్రువులు వెన్నుచూపినప్పుడు ఈ జమాఅత్ (పదిమంది తప్ప) యుద్ధ ప్రాప్తిని చేజిక్కించుకునే ఆశలో వశం తప్పింది.

తమ మోర్చాను వదలి దోచుకోవడం మొదలెట్టింది. శత్రువులు ఈ పరిస్థితిని గమనించి తిరగబడ్డారు. తెలియని స్థితిలో (ఊహించని విధంగా) దాడి చేశారు. ఈ సంఘటనయే ముస్లింలకు గొప్ప నష్టం కలిగించింది.

మోర్చానువదలి వెళ్ళినవారే పారబడటానికి అసలు కారణం సిరిసంపదల పేరాశ, సిరిసంపదలకు ఆశపడటానికి పెద్ద కారణం వడ్డీ లావాదేవీలు. అందుచేత ప్రత్యేకించి ఇక్కడ ప్రస్తావించబడింది. వడ్డీ మీద వడ్డీ కారణంగా పెద్ద మొత్తాలు ఋణగ్రహీతల నెత్తిన పడ్డాయి. సహజంగానే వాటిని వదులుకోవడం ప్రజలకు కష్టతరం. కనుక మీ హృదయాల ప్రక్షాళన కోసం ఈ విషయాలలో గొప్ప పరీక్ష వుంది.

వడ్డీ మీద వడ్డీ కారణంగా ఎంత పెద్ద మొత్తం అప్పుల వాళ్ళ నెత్తిన పడినప్పటికీ దాన్ని వెంటనే వదలుకోండి.

దీనితోపాటు ఉహద్ యుద్ధంలో పరాజయానికి అసలు కారణం జమాఅత్ క్రమశిక్షణా (డిసిప్లిన్) స్ఫూర్తి పూర్తిగా జనించలేదు. అందుచేత వెంటనే పాటించడం ద్వారా విధేయత, ఆజ్ఞాపాలనం పూర్తిగా పరీక్షించబడగల విషయం నొక్కి వక్కాణించబడటం అవసరం అయింది. ఈ పరీక్ష, వడ్డీ తీసుకోవడాన్ని నిరోధించడంలో కన్నా మరే విషయంలోనూ సాధ్యం కాదన్నది సుస్పష్టం వడ్డీ నిషేధించబడటం వలన అప్పులిచ్చే వారికి, శతాబ్దాలుగా తమ హక్కు అని భావిస్తూ వచ్చిన, తమ సంపదల వృద్ధీ వికాసాలకు అతి పెద్ద ఆధారమయిన విషయాన్ని (వడ్డీ తీసుకోవడాన్ని) మానుకోవలసి వస్తుంది.

<u>ఆయత్ నెం. 131.</u>

ఈ కారణం చేతనే సెలవియ్యబడింది. వఅతీ ఉల్లాహ వర్రసూల లఅల్లకుం తుర్హమూన్ (మీ పై కరుణింపబడటం కోసం అల్లాహ్ మరియు ప్రవక్తకు విధేయత చూపండి)

ఈ సందర్భంగానే ముత్తఖీల గుణగణాలు ప్రస్తావించబడ్డాయి.

1. కలిమి లోనూ లేమిలోనూ, అన్ని పరిస్థితులలోనూ దైవం ప్రసాదించిన సొమ్మును దైవ మార్గంలో ఖర్చు చేస్తారు.

2. కోపంలో వివశులుగా అయిపోరు.

3. ప్రజల తప్పిదాలను క్షమించివేస్తారు.

4. పాపంలోపడిపోతే వెంటనే తెలుసుకుంటారు. అల్లాహ్ సమక్షంలో తౌబా ఇస్తగ్‌ఫార్ (మన్నింపు కోసం దుఆ) చేస్తారు.

(తర్జుమానుల్ ఖుర్ఆన్ - మౌలానా అబుల్ కలాం ఆజాద్, రెండవ భాగం 341-345 పేజీలు)

<u>133-142 ఆయతుల అనువాదం</u>

మీ ప్రభువు మన్నింపు, ఆయన స్వర్గం వైపు పరుగెత్తండి. దాని వెడల్పు భూమీ ఆకాశాలకు సమానం. ఆముత్తఖీలయిన ( భయభక్తులుకల వారి కోసం తయారు చెయ్యబడింది. (133) వారు కలిమి లోనూ, లేమిలోనూ, (అన్ని పరిస్థితులలోనూ) ఖర్చు చేస్తారు. కోపాన్ని దిగమ్రింగుతారు, ప్రజలను క్షమించి వేస్తారు. అల్లాహ్ ఇటువంటి పుణ్యశీలురనే ప్రేమిస్తాడు (134) ఇటువంటి వారి వలన ఏదయినా పాపకార్యం జరిగిపోతే లేక వారు తమపై తాము జులుం చేసుకుంటే వెంటనే వారికి అల్లాహ్ గుర్తుకువస్తాడు. వారు తమ పాపాల క్షమాభిక్ష కోరనారంభిస్తారు. పాపాలను క్షమించగలవాడు అల్లాహ్ తప్ప మరెవ్వరున్నారు ? కావాలని తాము చేసిన దానికి వారు పట్టుపట్టరు. (135) ఇటువంటి వారి ప్రతిఫలం వారి ప్రభువు వద్ద ఎలా వుంటుందంటే ఆయన వారిని క్షమించివేసి క్రింద కాలువలు ప్రవహిస్తూ వుండే వనాలలో వారిని ప్రవేశింపచేస్తాడు. అందులో వారు శాశ్వతంగా వుంటారు. మంచి పనులు చేసేవారికి ఇది ఎంత మంచి ప్రతిఫలం ! (136) నీకు పూర్వం ఎన్నో సంఘటనలు అల్లాహ్ నియమం ప్రకారం గతించి పొయ్యాయి. ధిక్కరించిన వారి పర్యవసానం ఏలాగ అయిందో కాస్త పరికించి చూడు (137) ఈ సంఘటనలు ప్రజల కోసం స్పష్టమయిన హెచ్చరిక, మరియు భయపడే వారికి హితబోధ మరియు గుణపాఠం (138). ముస్లింలారా ! మీరు బద్ధకం చూపడంగానీ విచారంలో మునిగిపోవడం గానీ కూడదు. మీరే గనక విశ్వాసులు అయితే మీరే ఆధిక్యత సాధించగలరు. (139) మీకు గాయాలు

وَسَارِعُوْٓا اِلٰى مَغْفِرَةٍ مِّنْ رَّبِّكُمْ
وَجَنَّةٍ عَرْضُهَا السَّمٰوٰتُ وَالْاَرْضُ ۙ اُعِدَّتْ
لِلْمُتَّقِيْنَ ۝ الَّذِيْنَ يُنْفِقُوْنَ فِي السَّرَّآءِ وَ
الضَّرَّآءِ وَالْكٰظِمِيْنَ الْغَيْظَ وَالْعَافِيْنَ
عَنِ النَّاسِ ۭ وَاللّٰهُ يُحِبُّ الْمُحْسِنِيْنَ ۝ وَالَّذِيْنَ
اِذَا فَعَلُوْا فَاحِشَةً اَوْ ظَلَمُوْٓا اَنْفُسَھُمْ ذَكَرُوا
اللّٰهَ فَاسْتَغْفَرُوْا لِذُنُوْبِهِمْ ۠ وَمَنْ يَّغْفِرُ
الذُّنُوْبَ اِلَّا اللّٰهُ ۪ وَلَمْ يُصِرُّوْا عَلٰي مَا فَعَلُوْا
وَھُمْ يَعْلَمُوْنَ ۝ اُولٰۗىِٕكَ جَزَاۗؤُھُمْ مَّغْفِرَةٌ
مِّنْ رَّبِّهِمْ وَجَنّٰتٌ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ
خٰلِدِيْنَ فِيْهَا ۭ وَنِعْمَ اَجْرُ الْعٰمِلِيْنَ ۝ قَدْ
خَلَتْ مِنْ قَبْلِكُمْ سُنَنٌ ۙ فَسِيْرُوْا فِي الْاَرْضِ
فَانْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُكَذِّبِيْنَ ۝ ھٰذَا
بَيَانٌ لِّلنَّاسِ وَھُدًى وَّمَوْعِظَةٌ لِّلْمُتَّقِيْنَ ۝
وَلَا تَهِنُوْا وَلَا تَحْزَنُوْا وَاَنْتُمُ الْاَعْلَوْنَ اِنْ كُنْتُمْ
مُّؤْمِنِيْنَ ۝ اِنْ يَّمْسَسْكُمْ قَرْحٌ فَقَدْ مَسَّ الْقَوْمَ
قَرْحٌ مِّثْلُهٗ ۭ وَتِلْكَ الْاَيَّامُ نُدَاوِلُھَا بَيْنَ النَّاسِ ۚ
وَلِيَعْلَمَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا وَيَتَّخِذَ مِنْكُمْ شُهَدَاۗءَ ۭ
وَاللّٰهُ لَا يُحِبُّ الظّٰلِمِيْنَ ۝ وَلِيُمَحِّصَ اللّٰهُ الَّذِيْنَ
اٰمَنُوْا وَيَمْحَقَ الْكٰفِرِيْنَ ۝ اَمْ حَسِبْتُمْ اَنْ تَدْخُلُوا
الْجَنَّةَ وَلَمَّا يَعْلَمِ اللّٰهُ الَّذِيْنَ جٰهَدُوْا مِنْكُمْ

وَيَعْلَمَ الصّٰبِرِيْنَ ﴿١٤٢﴾ وَلَقَدْ كُنْتُمْ تَمَنَّوْنَ الْمَوْتَ
مِنْ قَبْلِ اَنْ تَلْقَوْهُ ۖ فَقَدْ رَاَيْتُمُوْهُ وَاَنْتُمْ
تَنْظُرُوْنَ ﴿١٤٣﴾ وَمَا مُحَمَّدٌ اِلَّا رَسُوْلٌ ۚ قَدْ خَلَتْ
مِنْ قَبْلِهِ الرُّسُلُ ۭ اَفَا۟ئِنْ مَّاتَ اَوْ قُتِلَ انْقَلَبْتُمْ
عَلٰٓى اَعْقَابِكُمْ ۭ وَمَنْ يَّنْقَلِبْ عَلٰى عَقِبَيْهِ فَلَنْ
يَّضُرَّ اللّٰهَ شَيْـًٔا ۭ وَسَيَجْزِي اللّٰهُ الشّٰكِرِيْنَ ﴿١٤٤﴾
وَمَا كَانَ لِنَفْسٍ اَنْ تَمُوْتَ اِلَّا بِاِذْنِ اللّٰهِ كِتٰبًا
مُّؤَجَّلًا ۭ وَمَنْ يُّرِدْ ثَوَابَ الدُّنْيَا نُؤْتِهٖ مِنْهَا ۚ
وَمَنْ يُّرِدْ ثَوَابَ الْاٰخِرَةِ نُؤْتِهٖ مِنْهَا ۭ وَسَنَجْزِي
الشّٰكِرِيْنَ ﴿١٤٥﴾ وَكَاَيِّنْ مِّنْ نَّبِيٍّ قٰتَلَ ۙ مَعَهٗ
رِبِّيُّوْنَ كَثِيْرٌ ۚ فَمَا وَهَنُوْا لِمَآ اَصَابَهُمْ فِيْ
سَبِيْلِ اللّٰهِ وَمَا ضَعُفُوْا وَمَا اسْتَكَانُوْا ۭ وَاللّٰهُ
يُحِبُّ الصّٰبِرِيْنَ ﴿١٤٦﴾ وَمَا كَانَ قَوْلَهُمْ اِلَّآ اَنْ
قَالُوْا رَبَّنَا اغْفِرْ لَنَا ذُنُوْبَنَا وَاِسْرَافَنَا فِيْٓ
اَمْرِنَا وَثَبِّتْ اَقْدَامَنَا وَانْصُرْنَا عَلَي الْقَوْمِ
الْكٰفِرِيْنَ ﴿١٤٧﴾ فَاٰتٰىھُمُ اللّٰهُ ثَوَابَ الدُّنْيَا وَ
حُسْنَ ثَوَابِ الْاٰخِرَةِ ۭ وَاللّٰهُ يُحِبُّ الْمُحْسِنِيْنَ ﴿١٤٨﴾

తగిలినట్లే కాఫిర్లకూ గాయాలయ్యాయి. ఈ దినాలను మేము ప్రజలలో త్రిప్పుతున్నాము. మనస్ఫూర్తిగా విశ్వసించిన వారెవరో కూడ అల్లాహ్ తెలుసుకోగోరుతున్నాడు. ఇంకా మీలో నుండియే కొందరిని సాక్షులుగా కూడ చేయగోరుతున్నాడు. అల్లాహ్ దుర్మార్గులను పసందు చేయడు. (140) ఈ పరీక్ష ద్వారా ఆయన విశ్వాసులను పవిత్రులుగా చేసి ఏరివేసి కాఫిర్లను సర్వనాశనం చేయాలని కూడ కోరుతున్నాడు. (141) స్వర్గంలో మీరికే ప్రవేశించగలమని భావిస్తున్నారా ? మీలో జిహాద్ చేసే వారెవరో, ఇంకా అల్లాహ్ చూడలేదే ! (142) ఇంతకు పూర్వం అయితే మీరు మరణం (షహాదత్ (అమరగతి) మీకు దక్కాలని కోరుతూ వుండేవారు. కనుక ఇప్పుడు మీరు దానిని (ఉహద్ యుద్ధంలో) కళ్ళారా చూశారు. (143) ముహమ్మద్ (సల్లం) ఒక ప్రవక్తయే కదా ! ఆయనకు పూర్వం కూడా ఎందరో ప్రవక్తలు గతించారు. ఆయన మరణిస్తే లేక అమరగతి పొందితే మరి మీరు వెనుదిరుగుతారా ? ఇస్లాంను విడిచిపెడతారా ? ఎవరయినా వెనుదిరిగి పోయినందు వల్ల అల్లాహ్‌కు ఏమీ నష్టం కలిగించలేడు. కృతజ్ఞులయిన వారికి అల్లాహ్ మంచి ప్రతిఫలం అనుగ్రహిస్తాడు. (144) ఏ వ్యక్తిఅయినా అల్లాహ్ అనుమతి లేనిదే ఎన్నటికీ మరణించలేడు. మరణ సమయం వ్రాసిపెట్టి వుంది. ప్రపంచంలోనే ప్రతిఫలం ఆశించి పని చేసిన వానికి మేము ప్రపంచంలోనే ప్రతిఫలం ఇచ్చేస్తాము. ఇక పరలోకంలో ప్రతిఫలం కోరే వానికి పరలోకంలో ఇస్తాము. కృతజ్ఞులయిన వారికి అతి త్వరలో మేము మంచి ప్రతిఫలం ఇస్తాము. (145) ఎందరో ప్రవక్తలు గతించారు. వారితో పాటు ఎందరో దైవభక్తులు జిహాద్‌లో పాల్గొన్నారు. దైవ మార్గంలో వారికి ఎదురయిన కష్టాలకు వారు ధైర్యం కోల్పోనూ లేదు, బలహీనతా ప్రదర్శించ లేదు. అధర్మం ముందు తలదించుకోనూ లేదు. ఇటువంటి నిలకడ చూపే వారినే అల్లాహ్ పసందు చేస్తాడు. (146) వారి దుఆ ఇదే. ''ఓ మా ప్రభూ ! మా పాపాలను క్షమించు. మా పనులలో పొరపాటు జరిగితే దానిని క్షమించు. మాకు నిలకడ ప్రసాదించు కాఫిర్లకు వ్యతిరేకంగా మాకు సహాయం చెయ్యి'' అందుకు అల్లాహ్ వారికి ప్రపంచంలోనూ ప్రతిఫలం ఇచ్చాడు. ఒక పరలోకంలోని ప్రతిఫలం అయితే ఎంతో మంచిది. (147) అల్లాహ్ ఇటువంటి సదాచరణ చేసేవారిని ప్రేమిస్తాడు. (148)

**133-148 ఆయతుల సంబంధం :** మునుపటి ఆయతులలో అల్లాహ్ సహనం, తఖ్వాలను ప్రోత్సహించి బదరు యుద్ధంలో సహనం, తఖ్వాల కారణంగా విజయం లభించిందని అన్నాడు. ఇప్పుడు ఈ ఆయతులలో ఉహద్ యుద్ధం గురించి ప్రస్తావించబడుతోంది. ఈ యుద్ధంలో ముస్లింలు విజయం అంచుల వరకూ చేరుకున్నారు. సహనం, తఖ్వాల లోటు కారణంగా ప్రవక్త, అమీరు (నాయకుని) అవిధేయత కారణంగా విజయం కాస్తా అపజయంగా మారిపోయింది.

మరో విషయం కూడ స్పష్టం చెయ్యబడింది. ప్రవక్త ఒక మానవుడే. అందువలన అతడు హత్య చేయబడనూ వచ్చు. ఆయన మరణించనూ వచ్చు. ప్రవక్త హత్య చేయబడినందువల్ల లేక మరణించినందువల్ల ముస్లింలు నిరాశ చెంది పిరికితనం చూపకూడదు. దైవ మార్గంలో జిహాద్‌ను కొనసాగించాలి. ఇస్లాం ధర్మాన్ని ఉన్నతం చేస్తూ వుండాలి.

''వల్ కాజిమీనల్ గైజ వల్ ఆఫీన అనిన్నాస్. '' ఆయున (సల్లం) సెలవిచ్చారు. '' పహిల్వాన్ అంటే ఒకరిని చిత్తు చేసిన వాడు కాదు. వాస్తవంలో పహిల్వాన్ ఎవరంటే కోపం వచ్చినప్పుడు తనను తాను ( తన స్వయాన్ని) అదుపులో వుంచుకునే వాడే'' (అహ్మద్) సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లిం గ్రంథాలలో వుంది. దైవ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారు. తన వారసుడి సొమ్ము తన సొమ్ము కంటే ఎక్కువ ప్రియతమం అయిన వాడు మీలో వున్నారా'' ప్రజలు అన్నారు. ''ఎవరూ లేరు ప్రవక్తా'' ! అని. దైవప్రవక్త (సల్లం) సెలవిచ్చారు.'' మీరు మీ సొమ్ముకంటే మీ వారసుడి సొమ్ము కోరటం నేను గమనిస్తున్నాను. దైవ మార్గంలో మీరు మీ జీవిత కాలంలో ఖర్చు చేసినదే మీ సొమ్ము. మీరు వదలి వెళ్ళే సొమ్ము మీది కాదు. మీ వారసులది. కనుక మీరు దైవ మార్గంలో తక్కువ ఖర్చు చేయడం, ఎక్కువ జమ చేయడం, మీరు మీ సొమ్ముకంటే మీ వారసుల సొమ్మును అధికంగా ప్రేమిస్తున్నారనడానికి రుజువు ఇదే'' తిరిగి సెలవిచ్చారు. ''మీరు ఎవరిని పహిల్వాన్‌గా భావిస్తున్నారు ?'' ప్రజలు అన్నారు. హుజూర్ ? ఎవరినయితే పడగొట్టలేమో అతడే'' ఆయున (సల్లం) సెలవిచ్చారు.'' కాదు.

కోపం వచ్చినప్పుడు తన ఆవేశాన్ని అదుపులో వుంచుకునే వాడే వాస్తవానికి పహిల్వాన్'' (ముస్లిం) ఒక ఉల్లేఖనంలో ఇలానూ వుంది. ఆయున సల్లం ''నిరుపేద ఎవరో తెలుసా?'' అని దర్యాప్తు చేశారు. ప్రజలు జవాబిచ్చారు. ''తమ దగ్గర సొమ్ము లేని వాడే నిరుపేద'' అన్నారు. ఆయన సల్లం తన సొమ్మును తన జీవిత కాలంలో దైవ మార్గంలో ఖర్చు చెయ్యనివాడే'' అని పలికారు. (ముస్నద్ అహ్మద్)

హజ్రత్ హారిస బిన్ ఖుదైమ (రజి) సాదీ (రజి) దైవ ప్రవక్త (సల్లం) సమక్షంలో హాజరయి, ''హుజూర్! నాకు లాభం కలిగించే విషయం చెప్పండి దానిని నేను గుర్తుంచుకునేలా ముక్తసరిగా వుండాలి. అని విన్నవించుకున్నారు. ఆయున సల్లం పలికారు. ''కోపగించుకోకు'' తిరిగి అతడు అడిగాడు. ఆయున సల్లం తిరిగి ఇదే జవాబు ఇచ్చారు. ఎన్నో సార్లు అడిగాడు. విన్నాడు. (ముస్నద్ అహ్మద్) ఒక వ్యక్తి దైవ ప్రవక్త (సల్లం) తో,'' నాకు వసియ్యత్ (ఉపదేశం) చెయ్యండి'' అన్నాడు. ఆయున (సల్లం) సెలవిచ్చారు. ''కోగించుకోకు'' ఆయున చెబుతున్న దానిపై నేను శ్రద్ధగా గమనిస్తే అన్ని చెడులకూ కేంద్రం కోపమేనని నాకు అర్థమయ్యింది. (ముస్నద్ అహ్మద్) ఒక ఉల్లేఖనంలో వుంది. అబూజర్ (రజి) గారికి కోపం వస్తే ఆయున (సల్లం) కూర్చుండి పొయ్యారు. తర్వాత శరీరాన్ని నేలకు వాల్చారు. ఆయునను ఇదేమిటి అని అడిగినప్పుడు ఆయున బదులిచ్చారు. ''నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి విన్నాను. ''కోపం వచ్చినప్పుడు నిలబడి వుంటే కూర్చుండిపో. దాని వల్ల కూడా కోసం తగ్గక పోతే పడుకో'' అని అన్నారు. (ముస్నద్ అహ్మద్)

మస్నద్ అహ్మద్‌లోని ఒక ఉల్లేఖనంలో వుంది. ''ఉర్వబిన్ ముహమ్మద్ కు కోపం వచ్చింది. ఆయన ఉజూ చేయడానికి కూర్చున్నారు. నేను నా గురువుల ద్వారా ఈ హదీసు విన్నాను. దైవ ప్రవక్త సల్లం సెలవిచ్చారు కోపం షైతాను తరపు నుండి వుంది. షైతాను అగ్నితో పుట్టించబడ్డాడు. నిప్పుని ఆర్పేది నీరు, కనుక నీవు కోపం వచ్చినప్పుడు ఉజూ చెయ్యడానికి కూర్చో'' దైవ ప్రవక్త (సల్లం) ఇది కూడా సెలవిచ్చారు, చేతిలో డబ్బులేని వాడికి వ్యవధి నిచ్చినా లేక తన అప్పును మాఫీ చేసేసిన వానికి అల్లాహ్ నరకం నుండివిముక్తి ప్రసాదిస్తాడు. (తఫ్సీర్ ఇబ్నె కసీర్ నాలుగవ పారా 1 వ భాగం , 36 వ పేజి ఆలి ఇమ్రాన్)

**149-158 ఆయతుల అనువాదం :**

يَاأَيُّهَا الَّذِينَ آمَنُوا إِنْ تُطِيعُوا الَّذِينَ كَفَرُوا
يَرُدُّوكُمْ عَلَى أَعْقَابِكُمْ فَتَنْقَلِبُوا خَاسِرِينَ ﴿١٤٩﴾ بَلِ
اللَّهُ مَوْلَاكُمْ ۖ وَهُوَ خَيْرُ النَّاصِرِينَ ﴿١٥٠﴾ سَنُلْقِي فِي
قُلُوبِ الَّذِينَ كَفَرُوا الرُّعْبَ بِمَا أَشْرَكُوا بِاللَّهِ
مَا لَمْ يُنَزِّلْ بِهِ سُلْطَانًا ۖ وَمَأْوَاهُمُ النَّارُ ۚ وَ
بِئْسَ مَثْوَى الظَّالِمِينَ ﴿١٥١﴾ وَلَقَدْ صَدَقَكُمُ اللَّهُ
وَعْدَهُ إِذْ تَحُسُّونَهُمْ بِإِذْنِهِ ۖ حَتَّى إِذَا فَشِلْتُمْ وَ
تَنَازَعْتُمْ فِي الْأَمْرِ وَعَصَيْتُمْ مِنْ بَعْدِ مَا
أَرَاكُمْ مَا تُحِبُّونَ ۚ مِنْكُمْ مَنْ يُرِيدُ الدُّنْيَا وَ
مِنْكُمْ مَنْ يُرِيدُ الْآخِرَةَ ۚ ثُمَّ صَرَفَكُمْ عَنْهُمْ
لِيَبْتَلِيَكُمْ ۖ وَلَقَدْ عَفَا عَنْكُمْ ۗ وَاللَّهُ ذُو فَضْلٍ
عَلَى الْمُؤْمِنِينَ ﴿١٥٢﴾ إِذْ تُصْعِدُونَ وَلَا تَلْوُونَ
عَلَى أَحَدٍ وَالرَّسُولُ يَدْعُوكُمْ فِي أُخْرَاكُمْ
فَأَثَابَكُمْ غَمًّا بِغَمٍّ لِكَيْلَا تَحْزَنُوا عَلَى مَا فَاتَكُمْ
وَلَا مَا أَصَابَكُمْ ۗ وَاللَّهُ خَبِيرٌ بِمَا تَعْمَلُونَ ﴿١٥٣﴾ ثُمَّ
أَنْزَلَ عَلَيْكُمْ مِنْ بَعْدِ الْغَمِّ أَمَنَةً نُعَاسًا
يَغْشَى طَائِفَةً مِنْكُمْ ۖ وَطَائِفَةٌ قَدْ أَهَمَّتْهُمْ
أَنْفُسُهُمْ يَظُنُّونَ بِاللَّهِ غَيْرَ الْحَقِّ ظَنَّ الْجَاهِلِيَّةِ ۖ
يَقُولُونَ هَلْ لَنَا مِنَ الْأَمْرِ مِنْ شَيْءٍ ۗ قُلْ إِنَّ
الْأَمْرَ كُلَّهُ لِلَّهِ ۗ يُخْفُونَ فِي أَنْفُسِهِمْ مَا لَا
يُبْدُونَ لَكَ ۖ يَقُولُونَ لَوْ كَانَ لَنَا مِنَ الْأَمْرِ

విశ్వాసులారా ! మీరు గనక కాఫిర్ల మాట వింటే వారు మిమ్మల్ని (ఇస్లాం నుండి) వెనక్కి మరలుస్తారు. మీరు నష్టపోతారు. (149) వాస్తవానికి అల్లాహ్‌యే మీ ప్రభువు. ఆయన అందరికన్నా గొప్ప సహాయకుడు (150) అతి త్వరలో కాఫిర్ల హృదయంలో మీ పట్ల భయం కలిగిస్తాము. ఎందుకంటే వారు అల్లాహ్ ఎటువంటి ఆధారమూ చూపని వారిని అల్లాహ్ కు సాటి కల్పించారు. వారి నివాసం నరకం. ఆ దుష్టుల నివాసం బహు చెడ్డది. (151) నిస్సందేహంగా అల్లాహ్ మీకు చేసిన వాగ్దానాన్ని నెరవేర్చాడు. మీరు (ఉహద్ మైదానంలో) అల్లాహ్ ఆదేశం ప్రకారం కాఫిర్లను బాగా అంతం చేస్తున్నపుడు, మీరు పిరికితనం చూపారు (ప్రవక్త సల్లం) ఆదేశం విషయంలో కలహించు కోసాగారు. మీకు పసందు అయిన వస్తువు (యుద్ధప్రాప్తి) కంటబడిన తర్వాత మీరు (ఆయన) పట్ల అవిధేయులయ్యారు. మీలో కొందరు ప్రపంచాన్ని కోరేవారు వున్నారు. మరికొందరు పరలోకాన్ని కోరేవారు వున్నారు. అల్లాహ్ మీకు కాఫిర్లకు వ్యతిరేకంగా ఓటమినిచ్చాడు. మిమ్మల్ని పరీక్షించాలని. నిస్సందేహంగా అల్లాహ్ మీ తప్పిదాన్ని మన్నించాడు. ఆయన విశ్వాసుల పట్ల గొప్ప దయగల వాడు (152) ఉహద్ యుద్ధం నుండి మీరు పారిపోతున్నప్పుడు, ఎవరి వంకా తిరిగి చూడకుండా వున్నారు. వాస్తవానికి దైవ ప్రవక్త మీ వెనుక నుండి మిమ్మల్ని పిలుస్తున్నాడు. తిరిగి అల్లాహ్ మీకు దుఃఖం పై దుఃఖం కలిగించాడు. మీ చేతి నుండి జారిపోయే దాని విషయంలో దుఃఖించరాదనీ మీ పై వచ్చిపడే ఆపద విషయంలో దుఃఖించరాదని. మీరు

شَیْءٌ مَّا قُتِلْنَا هٰهُنَا ۚ قُلْ لَّوْ كُنْتُمْ فِیْ بُیُوْتِكُمْ
لَبَرَزَ الَّذِیْنَ كُتِبَ عَلَیْهِمُ الْقَتْلُ اِلٰی مَضَاجِعِهِمْ ۚ
وَلِیَبْتَلِیَ اللّٰهُ مَا فِیْ صُدُوْرِكُمْ وَلِیُمَحِّصَ مَا
فِیْ قُلُوْبِكُمْ ۚ وَاللّٰهُ عَلِیْمٌ بِذَاتِ الصُّدُوْرِ ۝
اِنَّ الَّذِیْنَ تَوَلَّوْا مِنْكُمْ یَوْمَ الْتَقَی الْجَمْعٰنِ ۙ
اِنَّمَا اسْتَزَلَّهُمُ الشَّیْطٰنُ بِبَعْضِ مَا كَسَبُوْا ۚ
وَلَقَدْ عَفَا اللّٰهُ عَنْهُمْ ۚ اِنَّ اللّٰهَ غَفُوْرٌ حَلِیْمٌ ۝
یٰۤاَیُّهَا الَّذِیْنَ اٰمَنُوْا لَا تَكُوْنُوْا كَالَّذِیْنَ كَفَرُوْا
وَقَالُوْا لِاِخْوَانِهِمْ اِذَا ضَرَبُوْا فِی الْاَرْضِ اَوْ
كَانُوْا غُزًّی لَّوْ كَانُوْا عِنْدَنَا مَا مَاتُوْا وَمَا
قُتِلُوْا ۚ لِیَجْعَلَ اللّٰهُ ذٰلِكَ حَسْرَةً فِیْ قُلُوْبِهِمْ ۚ وَ
اللّٰهُ یُحْیٖ وَیُمِیْتُ ۚ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ بَصِیْرٌ ۝
وَلَئِنْ قُتِلْتُمْ فِیْ سَبِیْلِ اللّٰهِ اَوْ مُتُّمْ لَمَغْفِرَةٌ
مِّنَ اللّٰهِ وَرَحْمَةٌ خَیْرٌ مِّمَّا یَجْمَعُوْنَ ۝ وَلَئِنْ مُّتُّمْ
اَوْ قُتِلْتُمْ لَاِلَی اللّٰهِ تُحْشَرُوْنَ ۝

చేసే ఏ పనినయినా అల్లాహ్ బాగుగా ఎరిగి వున్నాడు. (153) తిరిగి ఆ దుఃఖం తర్వాత అల్లాహ్ మీలో కొందరి పై శాంతి భద్రతలు ప్రసాదించే కునికిపాటు కలిగించాడు. కొందరు తమ ప్రాణాలు దక్కించుకుంటే చాలని భావించిన వారు వున్నారు. వారు అల్లాహ్ గురించి అధర్మముగా అజ్ఞానకరమయిన అనుమానంలో పడ్డారు. ''ఈ వ్యవహారంలో మా ప్రమేయం కూడా ఏదయినా వుందా ?'' అని వారు అడుగుతూ వుండేవారు. నిస్సందేహంగా అన్ని అధికారాలు అల్లాహ్ వద్ద వున్నాయి.'' అని మీరు చెప్పివేయండి. వారు తమ మనస్సులలో దాచిపెట్టుకున్న దానిని మీ ముందు బహిరగ పర్చరు. ''ఈ వ్యవహారంలో మా ప్రమేయం వుండి వుంటే మేమిక్కడ దెబ్బతినే వాళ్ళం కాము'' అంటారు. చెప్పండి. మీరు మీ ఇళ్ళలో వుండివున్నప్పటికీ చావు రాసి పెట్టబడి వున్నవాళ్ళు తప్పక వ్యథస్థానం వైపుకు బయులు దేరి వస్తారు.

మీ హృదయాలలో గుప్తంగా వున్న దాని నుండి, మీ మనస్సులలోని లోపాన్నుండి అల్లాహ్ వారిని పరీక్షించాలని మిమ్మల్ని శుభ్రం చేయాలని. అల్లాహ్ మనసులలోని భావాలను సయితం బాగా ఎరుగు. (154) ఇరు సైన్యాలూ ఢీకొన్నప్పుడు మీలో ఓటమి చెందిన వారి కొన్ని తప్పుల కారణంగా షైతాను వారి పాదాలను తడబడ చేశాడు. నిస్సందేహంగా అల్లాహ్ ఎంతో క్షమించేవాడు, మృదు స్వభావి. కనుక అల్లాహ్ వారిని క్షమించాడు. (155) విశ్వాసులారా! వారి సోదరులు ప్రయాణం లేక జిహాద్ కోసం బయలు దేరినప్పుడు, ''వారు గనక మాతో వుండి వుంటే చనిపోయేవారూ కాదు చంపబడేవారూ కాదు'' అనే కాఫిర్ల మాదిరిగా అయిపోకండి. వారి ఇటువంటి మాటలను అల్లాహ్ వారి హృదయాలకు విచార కారకాలుగా చేసి వేస్తాడు. అల్లాహ్‌యే సజీవులను మరణింపచేస్తాడు. మీరు చేస్తున్న పనులను అల్లాహ్ చూస్తూ ఉన్నాడు. (156) మీరు గనక అల్లాహ్ మార్గంలో చంపబడితే లేక మీరే చనిపోతే మొత్తం మీద అల్లాహ్ మన్నింపు ఆయన కారుణ్యం, మీరు ప్రోగు చేస్తున్న వస్తువులన్నింటి కంటే ఉత్తమం. (157) మీరు చనిపోయినా, చంపబడినా మొత్తానికి మీరంతా అల్లాహ్ వైపుకే సమీకరించబడతారు. (158)

ఆయత్‌ల మధ్య సంబంధం : మునుపటి వాక్యాలలో ఉహద్ యుద్ధం గురించి చెప్పబడింది. ఇప్పుడీ ఆయతులలో ముస్లింల వైఫల్యానికి కారణాలు ప్రస్తావించబడుతున్నాయి.

వివరణ : ఇక్కడ అల్లాహ్ తెలియచేస్తున్నాడు. ఉహద్ సందర్భంలోనూ అల్లాహ్ వాగ్దానం సత్యమయినది. ఆయన విశ్వాసులయిన తన దాసులకు సహాయం చేస్తాడు. కాఫిర్లపై వారికి ఆధిక్యతనిస్తాడు. కనుక ఆయన మీకు మీ విరోధులపై ఆధిక్యత నిచ్చాడు. మీరు గనక విధేయత, ఆజ్ఞాపాలనకు కట్టుబడి వుంటే, ప్రవక్తను అనుసరిస్తే అల్లాహ్ సహాయం చివరి వరకూ మీ వెంట మిగిలి వుంటుంది. కాని, మీరు అవిధేయత చూపి మీ కేంద్రాన్ని విడిచిపెడితే అందుకు గర్దింపుగా దైవ సహాయం మీ నుండి లాక్కోబడుతుంది. పాచిక తిరగబడింది. (దాని వివరణ 121 వ ఆయతులో వచ్చింది. చూడగలరు.) (తయసీరుర్రహ్మాన్ లిబయానుల్ ఖుర్ఆన్ 214 వ పేజి)

ఈ బాధాకర సంఘటనల తర్వాత అల్లాహ్ తన ప్రవక్తకు తప్పక సహాయం చేస్తాడనీ వారి ఆశలన్నింటినీ తప్పక నెరవేరుస్తాడనీ నమ్మకం గల చిత్తశుద్ధి గల ముస్లింలపై శాంతి సూచకంగా ఒక కునుకును ఆవరింపచేశాడు. ఇమామ్ బుఖారీ, అబూతల్హ (రజి) మాటను నకలు చేశారు. ఉహద్ మైదానంలో ప్రజలు బారులు తీరి వున్నారు. మాకు కునికిపాట్లు బాగా వచ్చాయి. నా కరవాలం నా చేతి నుండి జారి పోతుంటే తిరిగి దానిని పట్టుకున్నాను. తిర్మిజీ మాటలలో, అబూతల్హ (రజి) అన్నారు. ''నేను ఉహద్ మైదానంలో తల పైకెత్తి చూశాను. ప్రతి మనిషీ కునికి పాటు కారణంగా వాలి పోయి వున్నాడు.''

ఫఖ్రుద్దీన్ రాజీ వ్రాశారు. కునికిపాటు వల్ల ఎన్నో లాభాలున్నాయి. ఒక ముఖ్య లాభం ఇస్లాం శత్రువులు ముసల్మానులను ఒక్కసారిగా అంతం చేయడానికి సమాయత్తమయ్యారు. అందువల్ల నిద్రావస్థలో భద్రంగా, ప్రశాంతంగా వుండటం అంటే అల్లాహ్ ఈ స్థితిలో కూడా వారికి సహాయకుడు అనడానికి అన్నింటి కన్నా ముఖ్య సాక్ష్యం అయింది. దీని తప్పనిసరి పర్యవసానంగా అల్లాహ్ వాగ్దానం పై వారి నమ్మకం పెరిగిపోయింది. శత్రుభయం వారి హృదయాల నుండి తొలగిపోయింది.

కాని మునాఫిఖ్‌లకు కునికిపాటు రాలేదు. వారికి కేవలం తమను గురించి బెంగ మాత్రమే వుంది. వారికి తమ ధర్మం గురించి పట్టలేదు, తమ ప్రవక్త గురించీ పట్టలేదు. సహబా క్రామ్ గురించీ పట్టలేదు. భయం, వ్యాకులపాటు, బెంగ కారణంగా వారికి నిద్ర ఎలా పడుతుంది ? వారు అల్లాహ్ గురించి దురనుమానాలు ఆరంభించారు. ఇక ఇస్లాం మరియు ముస్లింల పని అయిపోయిందన్న దురభిప్రాయానికి లోనయ్యారు. మునాఫిక్‌ల నుండి అనుమానం అపోహ తప్ప మరేమీ ఆశించబడలేదు. మునాఫిక్‌లు తమ అపోహ తప్ప మరేమీ ఆశించబడలేదు. మునాఫిక్‌లు తమ అపోహను వ్యక్తం చేస్తూ అన్నారు. '' మా మాట ఎక్కడ చలామణి అవుతుంది. మా మాట విని వుండి వుంటే ఈ రోజు ఈ పరిస్థితి దాపురించేది కాదు.

ఇది అబ్దుల్లాబిన్ అబీ బిన్ సలూల్ వైపు సూచన. యుద్ధానికి మదీనా నుండి బయలు దేరడానికి ముందు, నగరంలోపలే వుండి శత్రువుల నుండి రక్షించుకుందాం అని సలహా ఇచ్చాడు. అందుచేత ఖజ్‌రజ్‌కు చెందిన చాలా మంది వధించబడ్డారన్న కబురు అందినప్పుడు, వాడు ముసల్మానులలో దురభిప్రాయం వ్యాపింపచేయడానికి అన్నాడు. ''మా మాట ఎవరు పట్టించుకుంటారు ? ముహమ్మద్ గనుక మామాట విని వుంటే ఇంత మంది వధింపబడేవారు కాదు'' దీనికి అల్లాహ్ జవాబిచ్చాడు. ''మీరూ వధించబడిన వారందరూ ఇళ్ళ నుండి బయలు దేరకూడ దన్న విషయాన్ని ఒప్పుకుంటే, లూహెమహ్‌ఫూజ్ (ఆకాశంలో ఒక సురక్షిత స్థానం)లో వధించబడటం (ఎవరి చావు) వ్రాసి పెట్టబడి వుందో వారు తమ యిళ్ళను వదలి వ్యధ స్థానాలకు తప్పక చేరుకుంటారు. మరణం విధింపచేయడానికి అల్లాహ్ వారిని వారి ఇళ్ళ నుండి బయలు దేరి అక్కడకు చేరుకోవాలన్న అభిప్రాయాన్ని వారికి కలిగిస్తాడు.

ఇంతవరకూ జరిగిన ఈ విషయంలో ఎన్నో మర్మాలు ఉన్నాయి. వాటిని అల్లాహ్ యే బాగా ఎరుగు. ఒక మర్మం ఏమంటే చిత్తశుద్ధి గల ముస్లింల నిస్వార్థత, కపటుల (మునాఫిక్‌ల) కాపట్యం వెల్లడి కావటం. ఇటువంటి పరిస్థితులను దాటిన తర్వాత విశ్వాసి లోని విశ్వాసం పెరిగి పోతుంది. కపటుల శరీరం మరియు వారి నోటి నుండి అసహనం, దుఃఖం, ఆందోళన మరియు ఇస్లాం విషయాలలో సంతృప్తి లేకపోవడం వ్యక్తం కాసాగుతాయి.

మరొక మర్మం ఇది కూడ వుంది. పరీక్షా దశలనుదాటుకుని విశ్వాసి షైతానీ దురూహలు, ఏమరుపాటు, ఈమాన్, ఇస్లాం, తఖ్వాలకు వ్యతిరేకమయిన అన్ని అపవిత్రతల నుండి విముక్తి పొందగలగాలి.

159-168 ఆయతుల అనువాదం :

فَبِمَا رَحْمَةٍ مِّنَ
اللَّهِ لِنتَ لَهُمْ ۖ وَلَوْ كُنتَ فَظًّا غَلِيظَ الْقَلْبِ
لَانفَضُّوا مِنْ حَوْلِكَ ۖ فَاعْفُ عَنْهُمْ وَاسْتَغْفِرْ
لَهُمْ وَشَاوِرْهُمْ فِي الْأَمْرِ ۖ فَإِذَا عَزَمْتَ فَتَوَكَّلْ
عَلَى اللَّهِ ۚ إِنَّ اللَّهَ يُحِبُّ الْمُتَوَكِّلِينَ ﴿١٥٩﴾ إِن
يَنصُرْكُمُ اللَّهُ فَلَا غَالِبَ لَكُمْ ۖ وَإِن يَخْذُلْكُمْ فَمَن
ذَا الَّذِي يَنصُرُكُم مِّن بَعْدِهِ ۗ وَعَلَى اللَّهِ فَلْيَتَوَكَّلِ
الْمُؤْمِنُونَ ﴿١٦٠﴾ وَمَا كَانَ لِنَبِيٍّ أَن يَغُلَّ ۚ وَمَن
يَغْلُلْ يَأْتِ بِمَا غَلَّ يَوْمَ الْقِيَامَةِ ۚ ثُمَّ تُوَفَّىٰ كُلُّ
نَفْسٍ مَّا كَسَبَتْ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿١٦١﴾ أَفَمَنِ
اتَّبَعَ رِضْوَانَ اللَّهِ كَمَن بَاءَ بِسَخَطٍ مِّنَ اللَّهِ
وَمَأْوَاهُ جَهَنَّمُ ۚ وَبِئْسَ الْمَصِيرُ ﴿١٦٢﴾ هُمْ دَرَجَاتٌ عِندَ
اللَّهِ ۗ وَاللَّهُ بَصِيرٌ بِمَا يَعْمَلُونَ ﴿١٦٣﴾ لَقَدْ مَنَّ اللَّهُ
عَلَى الْمُؤْمِنِينَ إِذْ بَعَثَ فِيهِمْ رَسُولًا مِّنْ أَنفُسِهِمْ
يَتْلُو عَلَيْهِمْ آيَاتِهِ وَيُزَكِّيهِمْ وَيُعَلِّمُهُمُ الْكِتَابَ
وَالْحِكْمَةَ وَإِن كَانُوا مِن قَبْلُ لَفِي ضَلَالٍ مُّبِينٍ ﴿١٦٤﴾
أَوَلَمَّا أَصَابَتْكُم مُّصِيبَةٌ قَدْ أَصَبْتُم مِّثْلَيْهَا

వారి పట్ల మీరు మృదు స్వభావి కావటం ఎంత గొప్ప అల్లాహ్ కారుణ్యం. మీరు గనక కఠిన స్వభావి, కరకుహృదయం కలవారు అయినట్లయితే వీరంతా మీ వద్ద నుండి చెల్లాచెదరు అయిపోయేవారే. కాబట్టి వీరిని క్షమించండి. వారి కోసం క్షమాభిక్ష కోరండి. పనులలో వారిని సంప్రదించండి. ఇక మీరు పక్కా నిర్ణయం తీసుకుంటే అల్లాహ్ పై భరోసా వుంచండి. నిస్సందేహంగా ఆయన భరోసా వుంచే వారిని పసందు చేస్తాడు. (159) అల్లాహ్ గనుక మీకు సహాయపడితే మీ పై ఎవరూ ఆధిక్యత పొందలేరు. ఆయనే గనుక మిమ్మల్ని పట్టించుకోకపోతే ఆయన తర్వాత మీకు సహాయం చేయగల వారెవ్వరు ? కనుక విశ్వాసులు అల్లాహ్‌నే నమ్ముకోవాలి. (160) అన్యాయంగా తీసుకోవడం ప్రవక్తకు శోభించదు. అన్యాయంగా తీసుకున్న వాడు ఖియామత్ రోజున తాను అపహరించిన వస్తువుతో సహా హాజరవుతాడు. ఇంకా ప్రతి వ్యక్తికీ అతడి సంపాదన యొక్క పూర్తి ప్రతిఫలం ఇవ్వబడుతుంది. ఎవరిపైనా జులుం చేయబడదు. (161) దైవ సమ్మతి ప్రకారం నడుచుకునేవాడు, దైవానుగ్రహంలో చుట్టు ముట్టబడి, నరకం నివాసం కాగల వాని వలె అవుతాడా ? ఆ నరకం బహు చెడ్డ నివాసం(162) వారి కోసం అల్లాహ్‌వద్ద వివిధ తరగతులు ఉన్నాయి. వారు అమలు చేస్తున్నదంతా ఆయన బాగా చూస్తున్నాడు. (163) నిస్సందేహంగా విశ్వాసులపై అల్లాహ్ ఎంతో మేలు చేశాడు. వారి మధ్యకు వారిలో నుండే ఒక ప్రవక్తను ప్రభవింప చేశాడు. ఆయనవారికి అల్లాహ్ ఆయతులను చదివి

قُلْتُمْ اَنّٰى هٰذَا ؕ قُلْ هُوَ مِنْ عِنْدِ اَنْفُسِكُمْ ؕ اِنَّ
اللّٰهَ عَلٰى كُلِّ شَىْءٍ قَدِيْرٌ ﴿١٦٥﴾ وَمَآ اَصَابَكُمْ يَوْمَ
الْتَقَى الْجَمْعٰنِ فَبِاِذْنِ اللّٰهِ وَلِيَعْلَمَ الْمُؤْمِنِيْنَ ﴿١٦٦﴾
وَلِيَعْلَمَ الَّذِيْنَ نَافَقُوْا ۚۖ وَقِيْلَ لَهُمْ تَعَالَوْا
قَاتِلُوْا فِىْ سَبِيْلِ اللّٰهِ اَوِ ادْفَعُوْا ؕ قَالُوْا لَوْ نَعْلَمُ
قِتَالًا لَّا اتَّبَعْنٰكُمْ ؕ هُمْ لِلْكُفْرِ يَوْمَئِذٍ اَقْرَبُ
مِنْهُمْ لِلْاِيْمَانِ ۚ يَقُوْلُوْنَ بِاَفْوَاهِهِمْ مَّا لَيْسَ
فِىْ قُلُوْبِهِمْ ؕ وَاللّٰهُ اَعْلَمُ بِمَا يَكْتُمُوْنَ ﴿١٦٧﴾ اَلَّذِيْنَ
قَالُوْا لِاِخْوَانِهِمْ وَقَعَدُوْا لَوْ اَطَاعُوْنَا مَا قُتِلُوْا ؕ
قُلْ فَادْرَءُوْا عَنْ اَنْفُسِكُمُ الْمَوْتَ اِنْ كُنْتُمْ
صٰدِقِيْنَ ﴿١٦٨﴾

వినిపిస్తాడు. వారిని సంస్కరిస్తాడు. వారికి గ్రంథం, వివేకాల శిక్షణ నిస్తాడు. వీరయితే ఇంతకు ముందు స్పష్టమయిన అజ్ఞానంలో పడి వుండేవారు. (164). మీ పై విపత్తు వచ్చినప్పుడు, ''ఇది ఎక్కడ్నించి వచ్చింది'' అని గగ్గోలు పెడతారు. వాస్తవానికి ఇంతకు రెట్టింపు కష్టాన్ని కాఫిర్లకు కలిగించారు. చెప్పండి, ఈ విపత్తు మీరు స్వయంగా తెచ్చుకున్నదే. నిస్సందేహంగా అల్లాహ్ ప్రతి దానిపై అధికారం గలవాడు. (165) ఇరు సైన్యాల మధ్య తీవ్ర పోరాటం జరిగినప్పుడు మీకు కలిగిన నష్టం అల్లాహ్ ఆజ్ఞతోనే కలిగింది. అల్లాహ్ విశ్వాసులను గుర్తించాలని (166) కపటులతో కూడా.'' రండి దైవమార్గంలో జిహాద్ చేయండి లేక (మదీనా పట్టణాన్ని) రక్షించుకోండి '' అని అనబడినప్పుడు వారు ''మాకు పోరాటమే గనుక తెలిస్తే తప్పక మిమ్మల్ని అనుసరించే వాళ్ళం'' అన్నారు. అదే రోజున వారు విశ్వాసానికంటే తిరస్కారానికే బాగా దగ్గరయ్యారు. వారు తమ హృదయాలలో లేని విషయాన్ని నోటితో పలికేవారు. వాస్తవానికి వారు దాచిపెడుతున్న దానిని అల్లాహ్ బాగా ఎరుగు (167) తాము వెనుక వుండిపోయి, తమ సోదరులతో ''మామాట గనక వినివుంటే దెబ్బతినే వారు కాదు'' అని అనసాగినవారు వీరే. చెప్పండి మీరీ విషయంలో సత్యవంతులు అయినట్లయితే మరణాన్ని తప్పించుకొని చూపండి. (168) <u>ఆయత్‌ల మధ్య సంబంధం :</u> మునుపటి ఆయతులలో ఉహద్ యుద్ధం గురించిన ప్రస్తావన వుంది ఈ ఆయతులలో ముస్లింలకు, దైవ ప్రవక్త (సల్లం) కు కలిగిన దుఃఖం, విచారాలను గురించి వివరించబడింది. ఇంకా దైవ ప్రవక్త (సల్లం) మృదు వైఖరి, ఆయన (సల్లం) గుణగణాలు వివరించబడ్డాయి.

<u>161వ ఆయత్ వివరణ</u> : ముస్లిం సమాజాన్ని సంబోధించినప్పుడు ఇస్లాం ప్రవక్త అవలంబించే విధానం, ప్రతి విషయంలో మీతో సంప్రదిస్తున్నపుడు ఆ ఆదేశాలను నిర్ణయాలను తు.చ. తప్పకుండా అనుసరించడం మీ బాధ్యత కావాలి. ఆయన దైవప్రవక్త, అల్లాహ్ సృష్టితాల నాయకత్వ బాధ్యతలు నెరవేర్చడంలో దైవ ప్రవక్త ఎన్నటికీ ఎటువంటి లోటూ చేయడం జరగదు.

ప్రపంచంలో సత్యవంతుడయిన వ్యక్తి జీవితం అసత్యవంతునితో పోల్చినప్పుడు ఎంతగా వైవిధ్యం కలిగి వుంటుందీ అంటే, ఎటువంటి మోసానికీ తావుండటం అసాధ్యం. ఒక దుర్వర్తనుడయిన వ్యక్తి తనను తాను ఎంత సచ్ఛీలుడుగా ప్రదర్శించుకున్నప్పటికీ కల్పితం ఎన్నటికీ కల్పితమే. ఏదో ఒక మాటలో వాడి అసలు రూపం బయటపడుతుంది. ఆయతుల పఠనం, హృదయాల సంస్కరణ, గ్రంథం వివేకాల శిక్షణ ఏ వ్యక్తిలో వుంటాయో, నాయకత్వ బాధ్యతల నిర్వహణలో ఆయన వల్ల ఏదయినా లోటు జరగటం ఎలా సాధ్యం?

<u>ఆయత్ నెం. 165:</u> ఉహద్ యుద్ధ వ్యవహారంలో చిత్తశుద్ధిగల ముస్లింలతో మునాఫిఖ్ (కపటు)లు కలిసి మెలిసి జీవించడం, కపటులకుఒక నిర్ణయాత్మక పరీక్ష ఈ సందర్భంగా వారి కాపట్యం పూర్తిగా బహిరంగమయిపోయింది. యుద్ధ ఆరంభంలో సలహా సంప్రదింపులు మొదలుకొని యుద్ధం తర్వాత వరకు వారు కుటిలత్వానికి లోను

కాకుండా వున్న సందర్భం ఏదీ లేదు. నగరం వెలుపలికి వచ్చి శత్రువులను ఎదుర్కోవాలని మెజారిటీ అభిప్రాయంతో నిర్ణయించబడినప్పుడు వీరు ప్రజలను తప్పుదోవ పట్టించవారంభించారు, నగరం వెలుపలకువచ్చి పోరాడటం మృత్యుముఖంలోకి వెళ్ళడమే అన్నారు. సరే నగరాన్ని రక్షించుకోండి అని అనబడినప్పుడు రకరకాలసాకులు చూపనారంభించారు. ''యుద్ధంచేయవలసిన పరిస్థితి వస్తుందని మేము అనుకోవడం లేదు. మేము గనక ఈ అభిప్రాయంలో వుంటే తప్పక సన్నాహాలు చేసేవాళ్ళం. ఆ తర్వాత ప్రజల బలహీనత, అవిధేయత కారణంగా విజయం లభించబోతూ అపజయం కలిగినప్పుడు వారికి దుర్మార్గం, ద్రోహం తలపెట్టడానికి క్రొత్త అవకాశం చేతి కొచ్చింది. ఇదంతా మామాట వినకపోవడం వల్లనే వచ్చిందని ఒకసారి, ప్రతి నిత్యం పోరాటాల వల్ల ప్రయోజనం ఏముంది ? శత్రువులతో రాజీ పడటంలోనే మేలు వుందని మరోసారి చెప్పేవారు. అంటే ఏదో విధంగా ముస్లింలలో నిరాశ, భయం పుట్టించడం వారు ఏవిషయాన్నీ, సరిగ్గా నిర్ణయించుకోలేక పోయేలా చేయడం వీరి ఉద్దేశ్యం. ఉహద్ మైదానం నుండి వెను దిరిగి పోతూ పోతూ వారు ''వచ్చే సంవత్సరం తిరిగి వస్తాం, అంతిమ నిర్ణయం చేసి మరీ వెళ్తాం'' అన్నారు. మరుసటి సంవత్సరం ఆ సమయం వచ్చినప్పుడు ముస్లింలు సన్నాహాలతో బయటికి వచ్చారు. కాని శత్రువుల జాడలేదు. వారికి మక్కా నుండి బయలు దేరటానికి ధైర్యం చాలలేదు. ముస్లింలు కొన్నాళ్ళు వేచి వుండి నిండు హృదయంతో విజయులయి తిరిగి వచ్చారు. కాని అవకాశం చిక్కినప్పుడల్లా కపటులు శత్రువులతో కలిసి అన్ని విధాలా దుర్మార్గాలకు పాల్పడ్డారు.

భయపడిపోయిన కారణంగా అవమానం తమ భాగంలో రాకుడదని, ముస్లింల భాగంలో రావాలని, ముస్లింలు యుద్ధానికి సిద్ధపడే పరిస్థితి రాకూడదని శత్రువులు కోరుతున్నారు.

కాబట్టి ముస్లింలను భయభ్రాంతులకు గురి చేయడానికి మనుషులు పంపబడ్డారు. ఎన్నోపుకార్లను ప్రచారం చేశారు. కపటులు వాటిని వ్యాపింపచేయడానికి, ముస్లింలను సన్నాహాలకు దూరంగా వుంచాలనుకున్నారు. ఇక్కడ ఈ విషయాలన్నింటినీ సూచించడం జరిగింది. తమ కపట వైఖరిని విడనాడాలని, లేకుంటే అల్లాహ్ వారి ముఖాల నుండి కాపట్యపు పరదా తొలగించే ప్రమాదం వచ్చిపడిందని హెచ్చరిస్తూ కపటులకు ఆఖరి ఛాన్సు ఇవ్వబడింది.

ఈ ఆయతులలో చూపబడిన కపటుల మానసిక స్థితి ఏమంత ప్రత్యేక స్థితి కాదు. సమాజంలోని బలహీనులు, కలవరపాటుకు గురయిన వారు ఇటువంటి పరిస్థితినే కల్పిస్తారని శ్రద్ధగా గమనిస్తే తెలిసిపోతుంది.

<u>ఆయత్ 168 :</u> కపటుల కాపట్యం పూర్తిగా వెల్లడి అయిపోయింది. వారితో, ''రండి, దైవమార్గంలో బయటికి రండి, యుద్ధం చెయ్యండి లేదా నగరంలోనే వుండి శత్రువుల దాడిని నిరోధించండి'' అని చెప్పబడినప్పుడు, '' యుద్ధం తప్పక జరుగుతుందనిమాకు తెలిసి వుంటే తప్పక మీకు తోడ్పడే వాళ్ళం'' అని అనసాగారు. వారీ మాటలు అంటున్నప్పుడు వారు విశ్వాసాని కన్నా తిరస్కారానికి బాగా చేరువలో వున్నారు. వాస్తవంగా, వారు తమ హృదయాలలో లేని విషయాన్ని నోటితో చెబుతున్నారు. వారు మనసులలో దాచుకున్న దానిని దైవం ఎరుగని వాడు కాదు. 168. కాని తమ సోదరుల పక్షం లో అంటారు. '' మేం చెప్పినట్లు విని వుంటే ఎన్నటికీ దెబ్బతినే వారు కాదు,'' ( ఓ ప్రవక్తా ! నీవు చెప్పేయి) సరే ! మీరు నిజంగా ( ఈ ఉద్దేశ్యంలో) సత్యవంతులు అయితే మీకు ఎదురుగా మరణం వచ్చి నిల్చున్నప్పుడు దానిని బయటికి పంపెయ్యాలి. హమేషా బ్రతికి వుండాలి. (తర్జుమానుల్ ఖుర్ఆన్, మౌలానా అబుల్ కలాం ఆజాద్, 4వ పార, 392, 396 పేజీలు)

169-180 - ఆయత్‌ల అనువాదం : అల్లాహ్ మార్గంలో (షహీద్) అమరులయిన వారిని మృతులుగా భావించకండి. వారు సజీవులుగా వున్నారు. తమ ప్రభువు వద్ద నుండి ఉపాధి పొందుతున్నారు. (169) వారిపై కలుగుతున్న దైవానుగ్రహం పట్ల వారు ఎంతో సంతోషిస్తున్నారు. ఇంకా వారి వెనుక వున్న వారు, (అమరగతులయిన తర్వాత) ఇంకా తమను కలుసుకోని వారి పట్ల చాలా సంతోషిస్తారు. వారికి భయం కలుగదు. విచారానికీ గురి కారు. (170) వారిపై అల్లాహ్ తరపు నుండి లభిస్తున్న కారుణ్యం, బహుమానాలకు వారు సంతోషిస్తారు. నిస్సందేహంగా అల్లాహ్ విశ్వాసుల ప్రతిఫలాన్ని వృధా చెయ్యడు. (171) దెబ్బతిన్న తర్వాత కూడ దైవం మరియు దైవ ప్రవక్త ఆదేశానికి బద్ధులయిన వారు, వారిలో సదాచార పరాయణులు, దైవ భీతి గలవారు వున్నారు. వారి కోసం బహుగొప్ప ప్రతిఫలం వుంది (172) వీరి (విశ్వాసుల) కి ప్రజలు ''నిస్సందేహంగా మిమ్మల్ని ఎదిరించడానికి ప్రజలు ఒక పెద్ద సైన్యాన్ని తయారుచేశారు. కనుక వారికి భయపడండి'' అని అన్నప్పుడు వారి విశ్వాసం మరింత పెరిగిపోయింది. ''మాకయితే అల్లాహ్‌యే చాలు. ఆయన ఎంతో మంచి కార్యసాధకుడు'' అని చెప్పసాగారు (173) వీరు దైవ కృప, ఆయన వరాన్ని పొంది తిరిగి వచ్చారు. వారికి ఎటువంటి కష్టమూ కలుగలేదు. వారు దైవామోదాన్ని అనుసరించారు. అల్లాహ్ ఎంతో గొప్ప కృపాశీలి (174) ఈ షైతానే కదా మిమ్మల్ని తన మిత్రుల (తిరస్కారుల సైన్యం) నుండి భయపెడుతూ వున్నాడు. కనుక మీరు విశ్వాసులు అయితే వాడికి భయపడకండి. కేవలం నాకు మాత్రమే భయపడండి. (175) (ఓ ప్రవక్తా !) తిరస్కారం లో వీరు కృషి చేస్తున్నారు. వీరి కార్యకలాపాలు నీకు విచారం కలిగించకూడదు సుమా ! వీరు అల్లాహ్‌కు ఏ మాత్రం నష్టం కలిగించలేరు. ఇటువంటి వారికి పరలోకంలో ఎటువంటి భాగమూ వుండకూడదని అల్లాహ్ కోరుతున్నాడు. వారి కోసం బహు గొప్ప శిక్ష వుంది. (176)

وَلَا تَحۡسَبَنَّ الَّذِيۡنَ قُتِلُوۡا فِىۡ سَبِيۡلِ
اللّٰهِ اَمۡوَاتًا ؕ بَلۡ اَحۡيَآءٌ عِنۡدَ رَبِّهِمۡ يُرۡزَقُوۡنَ ﴿۱۶۹﴾
فَرِحِيۡنَ بِمَاۤ اٰتٰٮهُمُ اللّٰهُ مِنۡ فَضۡلِهٖ ۙ وَيَسۡتَبۡشِرُوۡنَ
بِالَّذِيۡنَ لَمۡ يَلۡحَقُوۡا بِهِمۡ مِّنۡ خَلۡفِهِمۡ ۙ اَلَّا خَوۡفٌ
عَلَيۡهِمۡ وَلَا هُمۡ يَحۡزَنُوۡنَ ﴿۱۷۰﴾ يَسۡتَبۡشِرُوۡنَ بِنِعۡمَةٍ
مِّنَ اللّٰهِ وَفَضۡلٍ ۙ وَّاَنَّ اللّٰهَ لَا يُضِيۡعُ اَجۡرَ
الۡمُؤۡمِنِيۡنَ ﴿۱۷۱﴾ ۛ اَلَّذِيۡنَ اسۡتَجَابُوۡا لِلّٰهِ وَالرَّسُوۡلِ
مِنۡۢ بَعۡدِ مَاۤ اَصَابَهُمُ الۡقَرۡحُ ۛؕ لِلَّذِيۡنَ اَحۡسَنُوۡا
مِنۡهُمۡ وَاتَّقَوۡا اَجۡرٌ عَظِيۡمٌ ﴿۱۷۲﴾ ۚ اَلَّذِيۡنَ قَالَ لَهُمُ
النَّاسُ اِنَّ النَّاسَ قَدۡ جَمَعُوۡا لَـكُمۡ فَاخۡشَوۡهُمۡ
فَزَادَهُمۡ اِيۡمَانًا ۖ وَّقَالُوۡا حَسۡبُنَا اللّٰهُ وَنِعۡمَ الۡوَكِيۡلُ ﴿۱۷۳﴾
فَانۡقَلَبُوۡا بِنِعۡمَةٍ مِّنَ اللّٰهِ وَفَضۡلٍ لَّمۡ يَمۡسَسۡهُمۡ
سُوۡٓءٌ ۙ وَّاتَّبَعُوۡا رِضۡوَانَ اللّٰهِ ؕ وَاللّٰهُ ذُوۡ فَضۡلٍ عَظِيۡمٍ ﴿۱۷۴﴾
اِنَّمَا ذٰلِكُمُ الشَّيۡطٰنُ يُخَوِّفُ اَوۡلِيَآءَهٗ ۖ فَلَا تَخَافُوۡهُمۡ
وَخَافُوۡنِ اِنۡ كُنۡتُمۡ مُّؤۡمِنِيۡنَ ﴿۱۷۵﴾ وَلَا يَحۡزُنۡكَ
الَّذِيۡنَ يُسَارِعُوۡنَ فِى الۡكُفۡرِ ۚ اِنَّهُمۡ لَنۡ يَّضُرُّوا
اللّٰهَ شَيۡـًٔا ؕ يُرِيۡدُ اللّٰهُ اَلَّا يَجۡعَلَ لَهُمۡ حَظًّا فِى
الۡاٰخِرَةِ ۚ وَلَهُمۡ عَذَابٌ عَظِيۡمٌ ﴿۱۷۶﴾ اِنَّ الَّذِيۡنَ اشۡتَرَوُا
الۡكُفۡرَ بِالۡاِيۡمَانِ لَنۡ يَّضُرُّوا اللّٰهَ شَيۡـًٔا ۚ وَلَهُمۡ
عَذَابٌ اَلِيۡمٌ ﴿۱۷۷﴾ وَلَا يَحۡسَبَنَّ الَّذِيۡنَ كَفَرُوۡۤا اَنَّمَا
نُمۡلِىۡ لَهُمۡ خَيۡرٌ لِّاَنۡفُسِهِمۡ ؕ اِنَّمَا نُمۡلِىۡ لَهُمۡ
لِيَزۡدَادُوۡۤا اِثۡمًا ۚ وَلَهُمۡ عَذَابٌ مُّهِيۡنٌ ﴿۱۷۸﴾ مَا كَانَ
اللّٰهُ لِيَذَرَ الۡمُؤۡمِنِيۡنَ عَلٰى مَاۤ اَنۡتُمۡ عَلَيۡهِ حَتّٰى
يَمِيۡزَ الۡخَبِيۡثَ مِنَ الطَّيِّبِ ؕ وَمَا كَانَ اللّٰهُ لِيُطۡلِعَكُمۡ
عَلَى الۡغَيۡبِ وَلٰكِنَّ اللّٰهَ يَجۡتَبِىۡ مِنۡ رُّسُلِهٖ مَنۡ
يَّشَآءُ ۖ فَاٰمِنُوۡا بِاللّٰهِ وَرُسُلِهٖ ۚ وَاِنۡ تُؤۡمِنُوۡا وَ
تَتَّقُوۡا فَلَـكُمۡ اَجۡرٌ عَظِيۡمٌ ﴿۱۷۹﴾ وَلَا يَحۡسَبَنَّ الَّذِيۡنَ

يَبْخَلُوْنَ بِمَآ اٰتٰهُمُ اللّٰهُ مِنْ فَضْلِهٖ هُوَ خَيْرًا لَّهُمْ ؕ
بَلْ هُوَ شَرٌّ لَّهُمْ ؕ سَيُطَوَّقُوْنَ مَا بَخِلُوْا بِهٖ يَوْمَ
الْقِيٰمَةِ ؕ وَلِلّٰهِ مِيْرَاثُ السَّمٰوٰتِ وَ الْاَرْضِ ؕ وَ
اللّٰهُ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرٌ ﴿۱۸۰﴾

విశ్వాసానికి బదులు తిరస్కారాన్ని ఖరీదు చేసిన వారు అల్లాహ్ ధర్మానికి ఏమీ నష్టం కలిగించలేరు. వారి కోసం హృదయ విదారకమయిన శిక్ష వుంటుంది. 177. మేము వారి పై పట్టును సడలిస్తున్నామని, ఇది వారికి ఉత్తమని తిరస్కారులు ఎంత మాత్రం గ్రహించడం లేదు. నిస్సందేహంగా వారు అత్యధికంగా పాపాలు కూడగట్టుకోవాలని మాత్రమే వారిపై పట్టును సడలిస్తున్నాము. వారికి అవమానకరమయిన శిక్ష వుంటుంది. (178) అప్పుడు మీరు వున్న స్థితిలో అల్లాహ్ విశ్వాసులను విడిచిపెట్టడు. చివరకు పవిత్రమయిన దానిని అపవిత్రమయిన దాని నుండి వేరు చేయనంత వరకు. మీకు అగోచరముల గురించి తెలియ చేయడం అల్లాహ్ విధానం కాదు. పైగా (ఇందుకోసం) తన ప్రవక్తల నుండి తాను కోరిన వారిని ఎన్నుకుంటాడు. కనుక అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను విశ్వసించండి. మీరు గనక విశ్వసించి, అల్లాహ్‌కు భయపడుతూ వుండినట్లయితే మీకు గొప్ప ప్రతిఫలం లభిస్తుంది. (179) అల్లాహ్ తన కృపవల్ల (సొమ్ము) ప్రసాదించిన వారు, అందులో పిసినారితనం వహిస్తే, ఈ పిసినారితనం వారికి మంచిదని భావించకూడదు. పైగా అది వారి కోసం ఎంతో చెడ్డది. వారు చూపుతున్న పిసినారితనం అంతిమదినాన వారి మెడకు కంటె అవుతుంది. భూమీ ఆకాశాల వారసత్వం అల్లాహ్‌దే. మీరు చేస్తున్న దానిని అల్లాహ్ బాగుగా ఎరుగు. (180).

---

<u>ఆయతుల సంబంధం :</u> మునుపటి ఆయతులలో ఉహద్ యుద్ధం గురించిన వివరణ వుంది. ఈ ఆయతులలో షహీదుల (అమర గతి పొందిన వారి) ప్రస్తావన వుంది వారు స్వర్గంలో ఎంత సుఖంగా వున్నారో, ఏమి కోరుతున్నారో వివరించబడింది.

<u>169 వ ఆయత్ వివరణ :</u> అమరగతి పొందిన వారి ఈ జీవితం వాస్తవమైనదే. కాని, దాని గురించిన అవగాహన ప్రపంచ ప్రజలకు లేదు. (ఖుర్‌ఆన్ విశద పర్చినట్లుగా) మరి ఆ జీవితం యొక్క మతలబు ఏమిటి ? కొందరేమో '' గోరీలలో వారి ఆత్మలు త్రిప్పిపంపబడతాయి. అక్కడ వారు దైవానుగ్రహాల మాధుర్యాన్ని అనుభవిస్తూ వుంటారని'' అంటారు. మరికొందరు అంటారు '' స్వర్గంలోని పూల సువాసనలు వారికి అందుతాయి. వాటి వల్ల వారి శరీరాలు సువాసనలతో వుంటాయి, అని అయితే హదీసు ద్వారా మరొక వైనం తెలియవస్తోంది.

అదే నిజం. అదేమంటే, వారి ఆత్మలు పచ్చని పక్షుల శరీరాలలో ప్రవేశపెట్టబడతాయి. అవి స్వర్గంలో తింటూ, తిరుగుతూ వుంటాయి. స్వర్గంలోని అనుగ్రహాలతో లబ్ది పొందుతూ వుంటాయి. (సూరయె బఖరా, ఆయత్ నెం. 154-1) ఫత్‌హుల్ ఖదీర్, సహీహ్ ముస్లిం, కితాబుల్ అమారహ్ ఆధారంగా) ఆయత్ 170 వివరణ : అంటే వారి తర్వాత ప్రపంచంలో బ్రతికి వుండి లేక జిహాద్‌లో నిమగ్నులయి వున్న గురించి వీరు, వారు కూడా అమరగతి పొంది ఇక్కడ మనలాంటి మధుర జీవితం పొందితే బాగుండునని వారు కాంక్షిస్తుంటారు. ఉహద్‌లో అమర గతులయిన వారు అల్లాహ్ సమక్షంలో, విన్నవించుకుంటారు. '' ప్రపంచంలో ముస్లిం సోదరులు బ్రతికి వున్నారు. వారికి మా పరిస్థితులు, సంతోషభరిత జీవితం గురించి ఎవరయినా వారికి తెలియచేస్తే వారు యుద్ధం, జిహాద్ పట్ల విముఖులు కారు.'' అల్లాహ్ సెలవిచ్చాడు.'' మీ యీ మాటను వారికి నేను అందజేస్తాను.'' ఈ సందర్భంగా అల్లాహ్ ఈ ఆయత్‌ను అవతరింపచేశాడు.

ఇంతేకాక అనేక హదీసులలో షహాదత్ (అమరగతి) విశిష్టత నిరూపించబడుతోంది. ఉదాహరణకు ఒక హదీసులో సెలవియ్యబడింది. ''అల్లాహ్ వద్ద మంచి స్థానం గల మరణించే ప్రాణం, తిరిగి ప్రపంచానికి వెళ్ళడానికి ఇష్టపడదు. అయితే అమరగతి పొందిన వాడు తిరిగి ప్రపంచంలోకి రావడానికి ఇష్టపడతాడు. తద్వారా మరోసారి దైవ మార్గంలో చంపబడాలని కోరుకుంటాడు. అమరగతిపొందటంలోని శ్రేష్టతను అతడు కళ్ళారా చూశాడు కనుక ఇలా కోరుకుంటాడు.'' (ముస్నద్ అహ్మద్, సహీహ్ ముస్లిం, కితాబుల్ ఆరా) దైవ ప్రవక్త (సల్లం) నాతో అన్నారని హజ్రత్ జాబిర్ (రజి) తెలియ చేస్తున్నారు, '' నీకు తెలుసా ? అల్లాహ్ నీ తండ్రిని బ్రతికించాడు. '' నీ కోరిక ఏదయినా వుంటే చెప్పు. నేను దానిని నెరవేరుస్తాను'' అని అతని తో అన్నాడు. నీ తండ్రి జవాబిచ్చాడు, ''నా కోరిక అయితే ఇదే. నన్ను మరోసారి ప్రపంచానికి పంపించాలి. తద్వారా మరోసారి నీ మార్గంలో చంపబడాలి. అల్లాహ్ చెబుతాడు, ''ఇదయితే అసాధ్యం. ఇక్కడకు వచ్చినవాడు ఎవరూ మరోసారి ప్రపంచానికి వాపసు పోకూడదు అన్నది నా నిర్ణయం. (ముస్నద్ అహ్మద్)

<u>ఆయత్ నెం. 178</u> : ఇందులో దైవ చట్టం గురించి చెప్పబడింది. (అమ్హాల్ అంటే గడువు ఇవ్వడం అని అర్థం) అంటే అల్లాహ్ తన వివేచన, తన ఇచ్ఛను అనుసరించి కాఫిర్లకు (తిరస్కారులకు) గడువు ప్రసాదిస్తాడు. తాత్కాలికంగా వారికి సమృద్ధినీ, సంపన్నతనూ, సిరిసందలూ, సంతానంతో అనుగ్రహిస్తాడు. తమపై దైవ కృప ప్రసరింపబడుతోందని భావిస్తారు. కాని దైవానుగ్రహాలతో కటాక్షించబడినవారు పుణ్యం, దైవ విధేయతా మార్గం అవలంబించక పోయినట్లయితే ఈ ప్రాపంచిక అనుగ్రహాలు దైవకృప కావు. దైవమిచ్చిన వ్యవధి మాత్రమే. దీని వలన వీరి తిరస్కారం, పాపం పెరిగిపోతాయి. చివరకు వారు నరకంలోని శాశ్వత శిక్షకు అర్హులుగా నిర్ణయించబడతారు. ఈ విషయాన్ని అల్లాహ్ మరెన్నో చోట్ల వివరించాడు. ఉదా: సూరతుల్ మోమినూన్, 55-56 పేజీలలో చూడగలరు. (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ : 213)

<u>181-189 ఆయతుల అనువాదం :</u>

''అల్లాహ్ నీవు అక్కరగలవాడవు, మేము దాతలం. అని అన్న వారి మాటను నిశ్చయంగా అల్లాహ్ విన్నాడు. వారు చెప్పిన దానిని మేము వ్రాసి వుంచుతాము. వారు ప్రవక్తలను అన్యాయంగా చంపుతున్నారు. (దానిని కూడ మేము వ్రాస్తున్నాము) అంతిమ దినాన మేము అంటాము, ''ఇక భగ భగ మండే నరకాగ్నిని చవి చూడండి'' (181) ఇది మీరు చేతులారా సంపాదించుకున్నదే. నిశ్చయంగా అల్లాహ్ తన దాసులపై జులుం చేయడు. (182) ఏ ప్రవక్త అయినా మా దగ్గరకు ఖుర్బానీని తెచ్చి, దానిని అగ్ని భక్షించి వేయాలి. ఈ అద్భుతం జరగనంత వరకూ మేము ఏ ప్రవక్తనూ విశ్వసించరాదు అని నిస్సందేహంగా అల్లాహ్ మాతో వాగ్దానం తీసుకున్నాడు.'' అన్న వారువీరే. మీరు చెప్పండి.: నా కంటే ముందు మీ దగ్గరకు ఎందరో ప్రవక్తలు వచ్చారు. వీరు స్పష్టమయిన నిదర్శనాలను తెచ్చారు.

لَقَدْ سَمِعَ اللّٰهُ

قَوْلَ الَّذِيْنَ قَالُوْٓا اِنَّ اللّٰهَ فَقِيْرٌ وَّ نَحْنُ اَغْنِيَآءُ ۘ
سَنَكْتُبُ مَا قَالُوْا وَقَتْلَهُمُ الْاَنْۢبِيَآءَ بِغَيْرِ حَقٍّ ۙ
وَّنَقُوْلُ ذُوْقُوْا عَذَابَ الْحَرِيْقِ ۝ ذٰلِكَ بِمَا قَدَّمَتْ
اَيْدِيْكُمْ وَاَنَّ اللّٰهَ لَيْسَ بِظَلَّامٍ لِّلْعَبِيْدِ ۝
اَلَّذِيْنَ قَالُوْٓا اِنَّ اللّٰهَ عَهِدَ اِلَيْنَآ اَلَّا نُؤْمِنَ
لِرَسُوْلٍ حَتّٰى يَاْتِيَنَا بِقُرْبَانٍ تَاْكُلُهُ النَّارُ ۭ قُلْ
قَدْ جَآءَكُمْ رُسُلٌ مِّنْ قَبْلِيْ بِالْبَيِّنٰتِ وَبِالَّذِيْ
قُلْتُمْ فَلِمَ قَتَلْتُمُوْهُمْ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ۝
فَاِنْ كَذَّبُوْكَ فَقَدْ كُذِّبَ رُسُلٌ مِّنْ قَبْلِكَ جَآءُوْ
بِالْبَيِّنٰتِ وَالزُّبُرِ وَالْكِتٰبِ الْمُنِيْرِ ۝ كُلُّ نَفْسٍ
ذَآىِٕقَةُ الْمَوْتِ ۭ وَاِنَّمَا تُوَفَّوْنَ اُجُوْرَكُمْ يَوْمَ الْقِيٰمَةِ ۭ

فَمَنْ زُحْزِحَ عَنِ النَّارِ وَ اُدْخِلَ الْجَنَّةَ فَقَدْ فَازَ ؕ
وَمَا الْحَيٰوةُ الدُّنْيَآ اِلَّا مَتَاعُ الْغُرُوْرِ ۝١٨٥ لَتُبْلَوُنَّ
فِيْٓ اَمْوَالِكُمْ وَ اَنْفُسِكُمْ ۟ وَلَتَسْمَعُنَّ مِنَ الَّذِيْنَ
اُوْتُوا الْكِتٰبَ مِنْ قَبْلِكُمْ وَمِنَ الَّذِيْنَ اَشْرَكُوْٓا
اَذًى كَثِيْرًا ؕ وَاِنْ تَصْبِرُوْا وَتَتَّقُوْا فَاِنَّ ذٰلِكَ
مِنْ عَزْمِ الْاُمُوْرِ ۝١٨٦ وَاِذْ اَخَذَ اللّٰهُ مِيْثَاقَ
الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ لَتُبَيِّنُنَّهٗ لِلنَّاسِ وَلَا
تَكْتُمُوْنَهٗ ؗ فَنَبَذُوْهُ وَرَآءَ ظُهُوْرِهِمْ وَاشْتَرَوْا بِهٖ
ثَمَنًا قَلِيْلًا ؕ فَبِئْسَ مَا يَشْتَرُوْنَ ۝١٨٧ لَا تَحْسَبَنَّ
الَّذِيْنَ يَفْرَحُوْنَ بِمَآ اَتَوْا وَّيُحِبُّوْنَ اَنْ يُّحْمَدُوْا
بِمَا لَمْ يَفْعَلُوْا فَلَا تَحْسَبَنَّهُمْ بِمَفَازَةٍ مِّنَ الْعَذَابِ ۚ
وَلَهُمْ عَذَابٌ اَلِيْمٌ ۝١٨٨ وَ لِلّٰهِ مُلْكُ السَّمٰوٰتِ وَ
الْاَرْضِ ؕ وَاللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝١٨٩

మీరు ఇప్పుడు చెబుతున్న నిదర్శనం కూడా. మరి మీరే గనక సత్యవంతులు అయితే మీరు వారిని ఎందుకు హత్య చేశారు. (183) ఇక వారు మిమ్మల్ని ధిక్కరించినట్లయితే మీరు ఓర్పు వహించండి. మీకు పూర్వం స్పష్టమయిన ఆధారాలు సహీఫాలు వెలుగును ప్రసాదించే గ్రంథం తెచ్చిన ఎందరో ప్రవక్తలు ధిక్కరించబడ్డారు. (184) ప్రతి వ్యక్తీ మరణాన్ని చవి చూడవలసి వుంది. అంతిమ దినంనాడు మీ కర్మలకు పూర్తి ప్రతిఫలం లభిస్తుంది. ఇక నరకం నుండి కాపాడబడి, స్వర్గంలో ప్రవేశింపచేయబడినవాడు సఫలుడు అయ్యాడు ఈ ప్రాపంచిక జీవితం అయితే కేవలం మోసపు తడిక మాత్రమే (185) ముస్లింలారా! మీకు మీ సంపదకు, మీ ప్రాణాలకు పరీక్ష వచ్చి తీరుతుంది. ఇంకా నీకు పూర్వం గ్రంథం ఇవ్వబడిన వారి చేత, ముష్రికుల చేత ఎంతో బాధాకరమైన మాటలు వినవలసి వస్తుంది. నీవు గనక ఓర్పు వహిస్తే, అల్లాహ్‌కు భయపడుతూ వుంటే నిశ్చయంగా ఇది ఎంతో సామర్థ్యం తో కూడిన పని (186) ఇంకా అల్లాహ్ గ్రంథం ఇవ్వబడిన వారు, ప్రజల ఎదుట గ్రంథాన్ని వివరంగా స్పష్టం చేస్తారనీ, ఏమీ దాచి పెట్టరనీ వీరి చేత గట్టి వాగ్దానం తీసుకున్నాడు. ఇక వారు గ్రంథాన్ని విస్మరించారు. కొద్దిపాటి విలువకు బదులుగా అమ్మి వేశారు. వారు వసూలు చేస్తూ వున్న కిమ్మత్తు ఎంత చెడ్డది! (187) తమ చేతలకు సంబరపడేవారు, వారు చేయనిపనులకు వారు ప్రశంసింపబడాలని కోరుకునే వారి విషయంలో వారు శిక్ష నుండి తప్పించుకుంటారని ఏ మాత్రం సందేహించకండి. వారి కోసం అయితే హృదయ విదారకమైన శిక్ష వుంది (188) భూమీ ఆకాశాల యజమాని అల్లాహ్‌యే. అల్లాహ్ ప్రతి దానిపై శక్తి గలవాడు. (189)

---

ఆయతుల సంబంధం : మునుపటి ఆయతులలో కపటుల (మునాఫికీన్) ను గురించి చెప్పబడింది. వారు ఇస్లాంలో ప్రవేశించి ఇస్లాంకు, ముస్లింలకు ఎంత నష్టం కలిగించారో తెలియచేయబడింది. ఇక ఈ ఆయతులలో యూదుల దుర్గుణాలు, విశ్వాసరాహిత్యం గురించి చెప్పబడింది.

వారు అల్లాహ్‌ను లోభి అనీ, ఫకీరు అనీ అన్నారు. అల్లాహ్‌తో చేసిన వాగ్దానాన్ని భంగం చేశారు. ప్రవక్తలను హత్య చేశారు. అమానతు (అప్పగింత) లో ఖియానత్ (లోటు) చేశారు. మీరు ఇలా చేయకండి అనీ, మీలో ఈ అలవాట్లు ఉండకూడదనీ ముస్లింలకు చెప్పబడుతోంది.

<u>వివరణ</u> : ఒక వచనాన్ని ప్రత్యక్షంగా పలికి ఒక మనిషి విశ్వాసి అయిపోతాడు. కాని అల్లాహ్ దృష్టిలో, అతడు అల్లాహ్ మార్గంలో తన ప్రాణాల్ని, తన సొమ్మును ఇచ్చి వేసినప్పుడే విశ్వాసికాగలడు. ధన ప్రాణాల త్యాగం చేయకుండా ఎవరి విశ్వాసమూ విశ్వసనీయం కాజాలదు. తాను తన ప్రాపంచిక భవిష్యత్తును భద్రం

చేసుకుంటున్నానని అతడు భావిస్తున్న కారణంగానే మనిషి తన సొమ్మును మిగులుస్తాడు. కాని మనిషికి పరలోకంలో ఎదురయ్యే వాస్తవమైన భవిష్యత్తు పరలోక ప్రపంచంలో ఈ విధంగా మిగుల్చుకున్న సొమ్ము మనిషికి కేవలం పీడగా రుజువు అవుతుంది. ఏ సొమ్ము అయితే ప్రపంచంలో అలంకారం, గర్వాలకు ఆధారంగా కనబడుతున్నదో, ఆ సొమ్మే పరలోకంలో దైవాదేశంతో సర్ప రూపం దాలుస్తుంది. అతడ్ని శాశ్వతంగా కాటు వేస్తుంటుంది.

ఖుర్బానీ (త్యాగం) గల ధర్మాన్ని అవలంబించని వారు తమను తాము నిజమయిన వారుగా రుజావు చేసుకోవాలని రకరకాల మాటలు చెబుతారు. ఉదాహరణకు ఈ సొమ్మును దైవం మన అవసరం నిమిత్తం పుట్టించాడు. మరి మన మన అవసరాల కోసం ఖర్చు చేసి దానిని మన ప్రాపంచిక సుఖాల కోసం వినియోగించవచ్చు కదా అనుకుంటారు.ఒక్కో సారి వారి నిశ్చలత వారిని ఎంత వరకూ తీసుకుపోతుందంటే వారు ఏకంగా సందేశదాతనే సందేహాస్పదుడుగా చేయడానికి రకరకాల సాకులు వెదుకుతారు. తద్వారా తమ జీవితం తమ సొమ్ము త్యాగం చేసి అతడికి తోడ్పడటానికి ఆ వ్యక్తి నిజమయిన సందేశదాతకాడని రుజావు పర్చే ప్రయత్నం చేస్తారు. ఇటువంటి వారు చేప్పేమాటలు పైకి రుజావు రూపంలో వుంటాయి. కాని, వాస్తవానికి విశ్వాసం కోరే దాని నుండి పరారు కావడం కోసమే వుంటాయి. అందుకోసం వారు ఎటువంటి ఆధారం వారికి చూపినావారు దానిని తిరస్కరించడానికి ఏవయినా మాటలు వెదుక్కుంటారు. తమ ఆఖరి పర్యవసానం మరణమే నన్న విషయం మర్చిపోయిన వారు వీరే. మరణ దశ ఎదుటికి రాగానే పరిస్థితి పూర్తిగా మారిపోతుంది. మరణం, అబద్ధపు ఆశ్రయాల్ని పనికి మాలినవిగా చేసి వేస్తుంది. ఆ తర్వాత మనిషి తనను తాను వ్యక్తం చేస్తూ వున్న స్థానంలో కాక వాస్తవంగా అతడు వున్న స్థానంలోనే తనను తాను చూసుకుంటాడు. ప్రస్తుత ప్రపంచంలోఒకరు అభివృద్ధి సాధించడం, లేక ప్రస్తుత ప్రపంచంలో ఒకరికి పేరు ప్రఖ్యాతులు రావడం రెండూ కూడ వాస్తవ పరంగా ఒకే స్థాయి విషయాలు. ఇక్కడి అనుగ్రహాలు అతడు ధర్మం పై వున్నాడనటానికి రుజావూ కాదు. మరి ఇక్కడ ఎవరైనా కష్టాలకు లోను కావడం అతడు అధర్మం పై వున్నాడనటానికీ రుజావు కాదు. ఈ రెండూ పరీక్షా పత్రాలే కాని పర్యవసానికి చిహ్నాలు కావు.

(తజ్కీరుల్ ఖుర్ఆన్, మౌలానా వహీదుద్దీన్ ఖాన్)

<u>190-200 ఆయతుల అనువాదం</u> :

నిశ్చయంగా భూమీ ఆకాశాల పుట్టుకలో, రాత్రీ పగళ్ళు ఒక దాని తర్వాత మరొకటి రావడంలో బుద్ధిగలవారికి ఎన్నో నిదర్శనాలున్నాయి. (190) వారు లేస్తూ, కూర్చుంటూ, పడుకుంటూ అన్ని స్థితులలోనూ అల్లాహ్‌ను స్మరిస్తారు. భూమీ ఆకాశాల పుట్టుక గురించి చింతన చేస్తారు. (ఎలుగెత్తి చెబుతారు) '' ఓ మా ప్రభూ ! ఇదంతా నీవు వ్యర్థముగా పుట్టించలేదు. నీవు పవిత్రుడవు. మరి మమ్మల్ని నరక బాధ నుండి కాపాడు. (191) ఓ మా ప్రభూ ! నీవు నరకంలో వేసినవాడు గొప్ప అవమానంలో పడవేయబడ్డాడు. (అక్కడ) దుర్మార్గులకు సహాయ కారి ఎవరూ వుండరు. (192)

إِنَّ فِي
خَلْقِ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَاخْتِلَافِ الَّيْلِ وَالنَّهَارِ
لَاٰيٰتٍ لِّاُولِي الْاَلْبَابِ ۞ الَّذِيْنَ يَذْكُرُوْنَ
اللّٰهَ قِيٰمًا وَّقُعُوْدًا وَّعَلٰى جُنُوْبِهِمْ وَيَتَفَكَّرُوْنَ
فِيْ خَلْقِ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ رَبَّنَا مَا خَلَقْتَ
هٰذَا بَاطِلًا ۚ سُبْحٰنَكَ فَقِنَا عَذَابَ النَّارِ ۞
رَبَّنَآ اِنَّكَ مَنْ تُدْخِلِ النَّارَ فَقَدْ اَخْزَيْتَهٗ ۚ وَمَا
لِلظّٰلِمِيْنَ مِنْ اَنْصَارٍ ۞ رَبَّنَآ اِنَّنَا سَمِعْنَا مُنَادِيًا
يُّنَادِيْ لِلْاِيْمَانِ اَنْ اٰمِنُوْا بِرَبِّكُمْ فَاٰمَنَّا ۖ رَبَّنَا
فَاغْفِرْ لَنَا ذُنُوْبَنَا وَكَفِّرْ عَنَّا سَيِّاٰتِنَا وَتَوَفَّنَا
مَعَ الْاَبْرَارِ ۞ رَبَّنَا وَاٰتِنَا مَا وَعَدْتَّنَا عَلٰى رُسُلِكَ
وَلَا تُخْزِنَا يَوْمَ الْقِيٰمَةِ ۗ اِنَّكَ لَا تُخْلِفُ الْمِيْعَادَ ۞

فَاسْتَجَابَ لَهُمْ رَبُّهُمْ اَنِّيْ لَآ اُضِيْعُ عَمَلَ
عَامِلٍ مِّنْكُمْ مِّنْ ذَكَرٍ اَوْ اُنْثٰى ۚ بَعْضُكُمْ مِّنْۢ
بَعْضٍ ۚ فَالَّذِيْنَ هَاجَرُوْا وَاُخْرِجُوْا مِنْ دِيَارِهِمْ
وَاُوْذُوْا فِيْ سَبِيْلِيْ وَقٰتَلُوْا وَقُتِلُوْا لَاُكَفِّرَنَّ
عَنْهُمْ سَيِّاٰتِهِمْ وَلَاُدْخِلَنَّهُمْ جَنّٰتٍ تَجْرِيْ مِنْ
تَحْتِهَا الْاَنْهٰرُ ۚ ثَوَابًا مِّنْ عِنْدِ اللّٰهِ ۭ وَاللّٰهُ عِنْدَهٗ
حُسْنُ الثَّوَابِ ۝ لَا يَغُرَّنَّكَ تَقَلُّبُ الَّذِيْنَ
كَفَرُوْا فِي الْبِلَادِ ۝ مَتَاعٌ قَلِيْلٌ ۣ ثُمَّ مَاْوٰىهُمْ
جَهَنَّمُ ۭ وَبِئْسَ الْمِهَادُ ۝ لٰكِنِ الَّذِيْنَ اتَّقَوْا رَبَّهُمْ
لَهُمْ جَنّٰتٌ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ
فِيْهَا نُزُلًا مِّنْ عِنْدِ اللّٰهِ ۭ وَمَا عِنْدَ اللّٰهِ خَيْرٌ
لِّلْاَبْرَارِ ۝ وَاِنَّ مِنْ اَهْلِ الْكِتٰبِ لَمَنْ يُّؤْمِنُ بِاللّٰهِ
وَمَآ اُنْزِلَ اِلَيْكُمْ وَمَآ اُنْزِلَ اِلَيْهِمْ خٰشِعِيْنَ لِلّٰهِ ۙ
لَا يَشْتَرُوْنَ بِاٰيٰتِ اللّٰهِ ثَمَنًا قَلِيْلًا ۭ اُولٰۗىِٕكَ لَهُمْ
اَجْرُهُمْ عِنْدَ رَبِّهِمْ ۭ اِنَّ اللّٰهَ سَرِيْعُ الْحِسَابِ ۝
يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اصْبِرُوْا وَصَابِرُوْا وَرَابِطُوْا ۣ
وَاتَّقُوا اللّٰهَ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ۝

ఓ మా ప్రభూ ! మేమొక పిలుపు నిచ్చే వాని పిలుపు విన్నాము. మీ ప్రభువును విశ్వసించండి అని అతడు విశ్వాసం వైపుకు ఆహ్వానిస్తున్నాడు. కనుక మేము విశ్వసించావము. మా ప్రభూ ! మా పాపాలను క్షమించు. మా తప్పులను మా నుండి దూరం చెయ్యి. మాకు సదాచారులతో పాటు మరణాన్ని ఇవ్వు. (193) ఓ ప్రభూ ! నీవు నీ ప్రవక్తల ద్వారా మాకు చేసిన వాగ్దానాన్ని మాకు ప్రసాదించు. పరలోక దినం నాడు మమ్మల్ని పరాభవించకు. నిశ్చయంగా నీవు వాగ్దాన భంగం చెయ్యవు. (194) కనుక వారి ప్రభువు వారి మొరలను అంగీకరిస్తూ అన్నాడు. ''మేము ఆచరించే వారి కర్మలను, పురుషుడయినా, స్త్రీ అయినా, వృధా చెయ్యము. మీకరు ఒకరికొకరు భాగస్థులు, కనుక హిజ్రత్ చేసిన వారు, తమ యిళ్ళ నుండి వెళ్ళగొట్టబడిన వారు, నా మార్గంలో కష్టాలు అనుభవించిన వారు, జిహాద్ చేసిన వారు అమరగతులయిన వారి చెడుగులను వారి నుండి దూరం చేస్తాను. వారిని క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింప చేస్తాను.'' అల్లాహ్ వద్ద వారికి ప్రతిఫలం ఇదే. అల్లాహ్ దగ్గర మంచి ప్రతిఫలం వుంది. (195) (ఓ ప్రవక్తా !) తిరస్కారులు నగరంలో సంచరించడం నిన్ను మోసంలో పడవెయ్యకూడదు. (196) ఇది కొన్నాళ్ళ జీవితపు సంబరం. తర్వాత వారి నివాసం నరకం, అది బహు చెడ్డ నివాసం. (197) కాని తమ ప్రభువుకు భయపడేవారి కోసం కాలువలు ప్రవహించే తోటలు వున్నాయి. వాటిల్లో వారు శాశ్వతంగా వుంటారు. ఇది అల్లాహ్ దగ్గర ఆతిధ్యం అవుతుంది. అల్లాహ్ దగ్గర వున్నదంతా సదాచారులకు ఎంతో ఉత్తమం . 198 గ్రంథం కలవారిలో కొందరు ఇటువంటి వారు కూడా వున్నారు. వారు అల్లాహ్‌ను విశ్వసిస్తారు. నీ పై అవతరింప చేయబడిన దానినీ, వారిపై అవతరింపచేయబడిన దానినీ కూడా విశ్వసిస్తారు. వారు దైవ సమక్షంలో వినయంగా మెలగుతారు. స్వల్ప మూల్యానికి బదులుగా అల్లాహ్ ఆయతులను అమ్ముకోరు. ఇటువంటి వారి ప్రతిఫలం వారి ప్రభువు దగ్గర వుంది. నిశ్చయంగా అల్లాహ్ లెఖ్ఖ తీర్చడంలో ఆలస్యం చెయ్యడు. (199) విశ్వాసులారా ! సహనం వహించండి. స్థయిర్యం చూపండి. అన్ని వేళలలో జిహాద్‌కుసిద్ధంగా వుండండి. అల్లాహ్ కు భయపడుతూ వుండండి. తద్వారా మీరు సాఫల్యం పొందగలగాలి (200)

ఆయతుల సంబంధం : తౌహీద్ (ఏకేశ్వరోపాసన) గురించిన ప్రస్తావనతో ఈసూరా ఆరంభమవుతూంది. మధ్యలో ఏకత్వానికి నిదర్శనాలు ఇవ్వబడ్డాయి. అల్లాహ్ ఒక్కడు. ఆయననే ఆరాధించాలి. ఆయనే మన ప్రభువు. ఆయనే సృష్టికర్త. ఆయనే యజమాని. మరణించిన తర్వాత మనంఆయన వద్దకే వెళ్లవలసి వుంది. ఆయన మన లెక్క తీసుకుంటాడు. కృతజ్ఞులు, ఆరాధనాపరులు అయిన వారి కోసం స్వర్గం వుంది. అవిధేయులు, తిరస్కారులు అయిన వారి కోసం నరకం వుంది. ఈసా (అలై) ను తమ ఆరాధ్యుడు, కోర్కెలను తీర్చేవాడుగా చెప్పేవారు తప్పిదం చేస్తున్నారు.

ఆయత్ నెం. 190 : ఇక్కడి నుంచి సూరా చివరి వరకు ఆయతులు చివరి మాటలుగా చెప్పబడ్డాయి.

హదీసులో వచ్చింది దైవ ప్రవక్త (సల్లం) అర్ధరాత్రి గడిచిన తర్వాత మేల్కొనేవారు. ఆకాశం వైపు చూసి ఈ ఆయతులు పఠించేవారు. అంటే ధ్యానం, చింతనల కోసం రాత్రి చివరిభాగం ఉత్తమ సమయం. ఈ సమయంలో మనిషికి ఏకాగ్రత లభిస్తుంది గనుక.

భూమీ ఆకాశాల నిర్మాణం, రాత్రింబగళ్ళ ఈ వ్యవస్థ సాక్ష్యమిస్తోంది. ఈ సృష్టి దైవ రహితంగా ఉనికిలో లేదు. దానిని నడిపే వారూ బహుదైవాలు (అనేక దేవుళ్ళూ) కారు. ఇది ఏకైక దేవుని సృష్టి. ఒక గొప్ప వివేకి నిర్మించిన పథకం. ఒక న్యాయవంతుని న్యాయవంతమయిన వ్యవస్థ. కరుణించే వాడూ. కనికరించేవాడూ అయిన వాని కారుణ్య భరిత దృశ్యం. కనుక మనిషి, మరియు ఈ లోకపు ఉనికి లక్ష్యరహితం ఎంత మాత్రమూ కాదు. అల్లాహ్ పవిత్రుడు లక్ష్య రహితమయిన, వ్యర్థమయిన పని ఏదీ ఆయన వల్ల జరుగదు.

ఆయత్ 191 : అల్లాహ్‌ను స్మరించడానికి ఒక ప్రత్యేక సమయం పాటించాలన్న షరతులేదు. అన్ని వేళలలో, అన్ని పరిస్థితులలో ఆ పని చేయ్యాలి. ఆ మనిషి నిలబడి వున్నా, కూర్చొని వున్నా, ఏదయినా పనిలో నిమగ్నమయి వున్నా, విశ్రాంతి తీసుకుంటున్నా సరే. శ్వాసించడం మానవ జీవితానికి అవసరం అయినట్లే, అల్లాహ్ స్మరణ, ఆధ్యాత్మిక జీవితానికి అవసరం. తెలివిగలవారి లక్షణం, ఏ సమయంలోనూ అల్లాహ్‌ను స్మరించడం పట్ల ఏమరుపాటు వహించరు. తెలివిగల వారి మరో లక్షణం, వారి హృదయం స్మరణ, చింతన ల నుండి ఖాళీగా వుండదు. ఇస్లాంలో ఈ రెండు విషయాలు వాంఛనీయాలే. అంటే దైవనామ స్మరణతో పాటు పరలోక చింతన కూడ చేయాలి.

ఆయత్ నెం. 198 : సందర్భోచితంగా ఈ ఆయతులో బలహీనులు, జులుంకు గురయిన ముస్లింలను ప్రోత్సహించడం జరిగింది. వారు గనక దైవభీతి వైఖరి పై నిలకడగా వుంటే పరలోకంలో ఎంతో ఘనంగా వారికి విందు ఏర్పాట్లు వుంటాయి.

అల్లాహ్ తన విశ్వాస పాత్రులయిన దాసుల కోసం ఉత్తమమయిన వస్తువులు సిద్ధంగా వుంచాడు.

ఆయతు నెం. 200 ఇది మిగతా వచనం. ఇందులో పరిస్థితుల మినహాయింపుతో ఇస్లాం వ్యతిరేక శక్తులతో తలపడటానికి అవసరమయిన సూచనలు ఇవ్వబడ్డాయి. అంటే ఇస్లాం వ్యతిరేక శత్రువులను ఎదిరించడానికి అన్ని విధాల తయారుగా వుండండి. రాబితూ అనే పదంలో జిహాద్ కోసం భౌతిక పరమయిన ఏర్పాట్లు చేయడం, బలాన్ని అందించడం, రక్షణ కోసం చర్యలు తీసుకోవడం, కావలి కాయడం, పోరాటానికి చావడానికి సంసిద్ధులు కావడం ఇవన్నీ చేరి వున్నాయి. హదీసులో రబాత్, జిహాద్ కోసం తయారుగా ఉండటానికి కావలి కాయడాన్ని ఉత్తమ సేవగా నిర్ణయించబడింది.

అల్లాహ్ మార్గంలో ఒక్క రోజు కావలి కాయడం ( రబాత్) ప్రపంచం మరియు దానిలో ఉన్నదాని కంటే ఉత్తమం.

(ఇబ్నె కసీర్, బుఖారీ సంపుటి 1, 445 వ పేజీ ఆధారంగా)

సూరయె బఖరా ఆరంభంలో చెప్పబడింది, ''ఇది దైవభీతి పరులకు హితబోధ'' ఇక్కడ ఆలి ఇమ్రాన్ సూరా అంతంలో'' మీరు సాఫల్యం పొందగలిగేందుకు అల్లాహ్ పట్ల భయభక్తుల వైఖరి అవలంబించండి.'' అని చెప్పబడింది. ఈ రెండు సూరాలలో వివరించబడిన ఆదేశాలు, సూత్రాలు, ఇవ్వబడిన సూచనల పర్యవేక్షణను అల్లాహ్‌కు భయపడేవారు, హృదయాలలో దైవభీతి కలవారు చేస్తారు. అని స్పష్టం అవుతోంది.

(దావతుల్ ఖుర్ఆన్ 1 వ సంపుటి. 247-249 పేజీలు).

## సూరతున్నిసా

ఈ సూరా మదీనాలో అవతరించబడింది. దీనిలో 176 ఆయతులు, 24 రుకూలు వున్నాయి. ఇతర సూరాల కన్నా ఈ సూరాలో ఎక్కువగా స్త్రీల సమస్యల ప్రస్తావన వుంది. కనుక దీనికి నిసా సూరా అని పేరు పెట్టబడింది. అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నారు.

అవతరణ : (వ ఆతవుల్ యతామా అమ్‌వాలహుమ్)

ఒక వ్యక్తి దగ్గర తన సోదరుడి కుమారుడు, అనాథ అయిన బాలుడి అమానత్ (అప్పగింత) సొమ్ము వుంది. పిల్లవాడు యుక్త వయస్కుడయి తన సొమ్మును తన కివ్వమని అడిగినప్పుడు పిల్లవాడి బాబాయి అందుకు తిరస్కరించాడు. అతడి గురించి ఈ ఆయతు అవతరించబడింది. (ముఆల్లిముల్ తన్‌జీల్) అల్లాహ్ సెలవిచ్చాడు. (వ ఇన్‌ఖిఫ్‌తుమ్ అల్లా తుఖ్‌సితూ ఫిల్‌యతామా) తనతో హజ్రత్ ఉర్వ (రజి) ఈ ఆయతు భావాన్ని గురించి దర్యాప్తు చేశారు, అని హజ్రత్ ఆయిషా (రజి) ఉల్లేఖిస్తున్నారు.

అనాథల పట్ల న్యాయం చేయలేమన్న సందేహం ఉంటే, మీకు యిష్టం అయిన స్త్రీలలోని ఇద్దరేసి, ముగ్గురేసి, నలుగురేసి స్త్రీలను నికాహ్ చేసుకోండి. విశ్వాసుల మాత హజ్రత్ ఆయిషా (రజి) వివరిస్తూ అన్నారు. మేనల్లుడా ! దీని భావం, ఒక అనాథ బాలిక ఒక యజమాని పోషణలో ఉండి, అతడి ఆస్తిలోనూ హక్కుదారు కూడా అయి వుందనుకో, ఆ యజమానికి ఈమె ఆస్తి, ఈమె అందచందాలు అతనికి నచ్చి ఈమెనునికాహ్ చేసుకోదలచాడు. కాని మహరు (స్త్రీ ధనం) చెల్లించే విషయంలో ఇతడి ఉద్దేశ్యం మరోలా వుంది. ఈమె గనక మరో పురుషుని వివాహం చేసుకుంటే ఎంత మహరు లభిస్తుందో అంత మహరు చెల్లించడం ఇతడికి ఇష్టం లేదు. కనుక ఈ ఆయతులో ఇటువంటి బాలికలతో మహరు విషయంలో న్యాయంగా వ్యవహరించకుండా వివాహం చేసుకోకూడదని వారించడం జరిగింది. ఒక వేళ యజమాని ఈమెను వివాహమాడదలిస్తే, ఆమెకు లభించగల అత్యధిక మహరు హక్కు ను చెల్లించాలి. ఆ బాలిక తప్ప నీకు నచ్చిన స్త్రీలు వుంటే వారిని వివాహం చేసుకోవాలని ఆదేశించబడింది.

హజ్రత్ ఆయిషా (రజి) సెలవిస్తున్నారు. ''ఈ ఆయతు అవతరించిన తర్వాత ప్రజలు తిరిగి దైవ ప్రవక్త (సల్లం) ను ఈ విషయంలో ఫత్వా కోరారు. అప్పుడు ఈ ఆయతు అవతరించబడింది.'' ఇంకా ప్రజలు మిమ్మల్ని స్త్రీల విషయంలో ఫత్వా అడుగుతున్నారు.''

హజ్రత్ ఆయిషా (రజి) సెలవిస్తున్నారు. రెండవ ఆయతులో సెలవియ్యబడింది. మీరు ఎవరినయితే నికాహ్ చేసుకోరాదని భావిస్తున్నారో, లేక దురాశతో మీరే స్వయంగా వారిని వివాహమాడదలిచారో అంటే అర్థం ఎవరికయినా తమ సంరక్షణలో వున్న అనాధ బాలికకు ఆస్తి, అందం తక్కువ అయిన కారణంగా ఆమెను వివాహం చేసుకోవడానికి ఇష్టపడకపోతున్నట్లయితే, ఆస్తి అందం ఉండి మీరు వివాహం పట్ల ఆసక్తి కలిగి వున్న అనాధ బాలికను కూడా వివాహం చేసుకోరాదు. కాని న్యాయంగా పూర్తి మహర్ హక్కును చెల్లించిన పక్షంలో చేసుకోవచ్చు. (బుఖారీ, సంపుటి 2, హదీస్ 4574, తఫ్సీర్ సూరతున్నిసా)

<u>సూరతున్నిసా విశిష్టత !</u>

హాకిమ్, అబ్దుల్లా బిన్ మసూద్ (రజి) నుండి ఉల్లేఖించారు. సూరయె నిసాలో ఐదు ఆయతులు వున్నాయి. వాటికి బదులుగా ప్రపంచాన్నీ ఇంకా అందులో వున్న దాన్నీ అంగీకరించను. అబ్దుర్రజాక్ ఆయన నుండి ఉల్లేఖించారు. సూరయె నిసాలో అయిదు ఆయతులు వున్నాయి. అవి నా దృష్టిలో ప్రపంచం మొత్తం కన్నా ప్రియతమ మయినవి.

ఈ రెండు ఉల్లేఖనాలలోనూ ఈ క్రింది ఆయతుల ప్రస్తావన వుంది.

1. ఇన్నల్లాహ లాయజ్ ము వమిజ్ఖాల జర్రహ్. నిశ్చయంగా అల్లాహ్ ఏ మాత్రమూ జులుం చెయ్యడు. (ఆయత్ 40)

2. ఇన్‌తజ్‌తనిబూ కబాయిర మాతవ్‌హౌన అన్‌హు

   మిమ్మల్ని వారించబడిన పెద్ద పాపాలకు మీరంతా దూరంగా వుండండి. (ఆయత్ 31)

3. ఇన్నల్లాహ లాయగ్‌ఫిరు అయ్యుష్రక బిహీ, నిశ్చయంగా ఆయనతో సాటి కల్పించిన వారిని అల్లాహ్ క్షమించడు. (ఆయత్ 48)

4. వలౌ అన్నహుమ్ ఇజ్జలమూ అన్ ఫుసహుమ్ వారు గనక ఇలా చేసి వుంటే, వారు తమ ఆత్మలపై జులుం చేసుకున్నట్లే (ఆయత్ 64)

5. వమయ్యామల్ సూఅన్ అవ్‌యజ్‌లిమ నఫ్సహు సుమ్మ యస్తగ్‌ఫిరిల్లాహ యజిదిల్లాహ గఫూరర్రహీమా.

దుష్కర్మకు పాల్పడిన వారు, లేక తమ ఆత్మలపై జులుం చేసుకున్నవారు, అల్లాహ్‌నుతౌ బా (క్షమాభిక్ష) వేడుకుంటే అల్లాహ్ క్షమించేవాడూ, కరుణించేవాడూను. (ఆయత్ 110)

# సూరతున్ నిసా

1-10 ఆయతుల అనువాదం !!

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను. ప్రజలారా ! మిమ్మల్ని ఒకే ప్రాణి నుండి పుట్టించిన మీ ప్రభువుకు భయపడుతూ వుండండి. తిరిగి దాని నుండే దాని జతను పుట్టించాడు. ఆయిద్దరి వలన (ప్రపంచంలో) ఎందరో స్త్రీ, పురుషులను వ్యాపింపచేశాడు. మీరు పరస్పరం ఒకరినొకరు మీ హక్కుల్ని ఎవరికోసం ఇవ్వమని అడుగుతారో ఆ అల్లాహ్‌కు భయపడండి. దగ్గర బంధుత్వాల విషయంలోనూ అల్లాహ్‌కుభయపడండి. అల్లాహ్‌మీ పై కన్నేసి వుంచాడు అనడంలో సందేహం లేదు. (1) అనాధాలకు వారి సొమ్మును వాపసు చెయ్యండి. వారి ఏ మంచి వస్తువుకూ బదులుగా నాసిరకం వస్తువును ఇవ్వకండి. వారి సొమ్మును మీ సొమ్ముతో కలిపి తినే ప్రయత్నం చేయకండి. ఇది గొప్ప పాపం. (2) అనాధ బాలికల పట్ల న్యాయంగా వ్యవహరించ లేమన్న భయం మీకు వుంటే, ఇతర స్త్రీలలో మీకు నచ్చిన వారిని ఇద్దరేసి, ముగ్గురేసి, నలుగురేసి స్త్రీలను నికాహ్ చేసుకోండి. కాని, వారి పట్ల న్యాయంగా వ్యవహరించలేమన్న భయం మీకు వుంటే ఒక్కరే చాలు. లేదా అన్యాయాన్నుండి తప్పించుకోవడానికి కూడా మీ ఆధీనంలో వున్న బానిసలయితే ఫరవాలేదు. (3) ఇంకా స్త్రీలకు వారి మహరు హక్కును సంతోషంగా చెల్లించండి. అయితే వారు తమ యిష్టపూర్వకంగా అందులోని కొంత భాగాన్ని విడిచి పెడితే మీరు దానిని హాయిగాతినవచ్చు (4) అల్లాహ్ మీ కోసం జీవనాధారం చేసిన అమాయకుల సొమ్మును వారికి వాపసు చేయకండి. వారి సొమ్మునుండి వారికి తినిపించండి, తొడిగించండి. వారితో మాట్లాడేటప్పుడు (వారికి ప్రయోజనం కలిగించే) మంచి మాటను పలకండి. (5) అనాధలను వారు పెళ్ళి ఈడుకు చేరుకునే వరకూ కనిపెట్టి వుండండి.

(٤) سُوْرَةُ النِّسَآءِ مَدَنِيَّةٌ (٩٢)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

يٰٓاَيُّهَا النَّاسُ اتَّقُوْا رَبَّكُمُ الَّذِىْ خَلَقَكُمْ مِّنْ
نَّفْسٍ وَّاحِدَةٍ وَّخَلَقَ مِنْهَا زَوْجَهَا وَبَثَّ مِنْهُمَا
رِجَالًا كَثِيْرًا وَّنِسَآءً ۚ وَاتَّقُوا اللّٰهَ الَّذِىْ تَسَآءَلُوْنَ
بِهٖ وَالْاَرْحَامَ ؕ اِنَّ اللّٰهَ كَانَ عَلَيْكُمْ رَقِيْبًا ۝١
وَاٰتُوا الْيَتٰمٰٓى اَمْوَالَهُمْ وَلَا تَتَبَدَّلُوا الْخَبِيْثَ
بِالطَّيِّبِ ۪ وَلَا تَاْكُلُوْٓا اَمْوَالَهُمْ اِلٰٓى اَمْوَالِكُمْ ؕ
اِنَّهٗ كَانَ حُوْبًا كَبِيْرًا ۝٢ وَاِنْ خِفْتُمْ اَلَّا تُقْسِطُوْا
فِى الْيَتٰمٰى فَانْكِحُوْا مَا طَابَ لَكُمْ مِّنَ النِّسَآءِ مَثْنٰى
وَثُلٰثَ وَرُبٰعَ ۚ فَاِنْ خِفْتُمْ اَلَّا تَعْدِلُوْا فَوَاحِدَةً
اَوْ مَا مَلَكَتْ اَيْمَانُكُمْ ؕ ذٰلِكَ اَدْنٰٓى اَلَّا تَعُوْلُوْا ۝٣
وَاٰتُوا النِّسَآءَ صَدُقٰتِهِنَّ نِحْلَةً ؕ فَاِنْ طِبْنَ لَكُمْ عَنْ
شَىْءٍ مِّنْهُ نَفْسًا فَكُلُوْهُ هَنِيْٓـًٔا مَّرِيْٓـًٔا ۝٤ وَلَا تُؤْتُوا
السُّفَهَآءَ اَمْوَالَكُمُ الَّتِىْ جَعَلَ اللّٰهُ لَكُمْ قِيٰمًا
وَّارْزُقُوْهُمْ فِيْهَا وَاكْسُوْهُمْ وَقُوْلُوْا لَهُمْ قَوْلًا
مَّعْرُوْفًا ۝٥ وَابْتَلُوا الْيَتٰمٰى حَتّٰٓى اِذَا بَلَغُوا النِّكَاحَ ۚ فَاِنْ
اٰنَسْتُمْ مِّنْهُمْ رُشْدًا فَادْفَعُوْٓا اِلَيْهِمْ اَمْوَالَهُمْ ۚ وَلَا
تَاْكُلُوْهَآ اِسْرَافًا وَّبِدَارًا اَنْ يَّكْبَرُوْا ؕ وَمَنْ كَانَ
غَنِيًّا فَلْيَسْتَعْفِفْ ۚ وَمَنْ كَانَ فَقِيْرًا فَلْيَاْكُلْ
بِالْمَعْرُوْفِ ؕ فَاِذَا دَفَعْتُمْ اِلَيْهِمْ اَمْوَالَهُمْ
فَاَشْهِدُوْا عَلَيْهِمْ ؕ وَكَفٰى بِاللّٰهِ حَسِيْبًا ۝٦ لِلرِّجَالِ

نَصِيبٌ مِّمَّا تَرَكَ الْوَالِدٰنِ وَالْأَقْرَبُوْنَ ۖ وَ
لِلنِّسَآءِ نَصِيبٌ مِّمَّا تَرَكَ الْوَالِدٰنِ وَ الْأَقْرَبُوْنَ
مِمَّا قَلَّ مِنْهُ أَوْ كَثُرَ ۚ نَصِيبًا مَّفْرُوضًا ۝ وَإِذَا
حَضَرَ الْقِسْمَةَ أُولُوا الْقُرْبٰى وَ الْيَتٰمٰى وَالْمَسٰكِيْنُ
فَارْزُقُوْهُمْ مِّنْهُ وَقُوْلُوْا لَهُمْ قَوْلًا مَّعْرُوْفًا ۝
وَلْيَخْشَ الَّذِيْنَ لَوْ تَرَكُوْا مِنْ خَلْفِهِمْ ذُرِّيَّةً ضِعٰفًا
خَافُوْا عَلَيْهِمْ ۖ فَلْيَتَّقُوا اللّٰهَ وَلْيَقُوْلُوْا قَوْلًا سَدِيْدًا ۝
إِنَّ الَّذِيْنَ يَأْكُلُوْنَ أَمْوَالَ الْيَتٰمٰى ظُلْمًا إِنَّمَا
يَأْكُلُوْنَ فِيْ بُطُوْنِهِمْ نَارًا ۖ وَسَيَصْلَوْنَ سَعِيْرًا ۝

ఇంకా మీరు వారిలోని యోగ్యతను తెలుసుకుంటే, అవసరానికి మించి, యుక్తవయస్సుకు ముందే వారు పెద్దవారయిన తర్వాత దానిని అగుడుతారేమోనన్న ఉద్దేశ్యంతో వారి సొమ్మును తినకండి. సంరక్షకుడు తగు స్థోమత కలవాడయితే అతడు అనాథల సొమ్ము నుండి ఏమీ తీసుకోకూడదు. అతడే గనక అగత్యపరుడైతే తన సేవకు గల హక్కును న్యాయబద్ధంగా తినవచ్చు. ఇంకా మీరు అనాథలకు వారి సొమ్మును వాపసు చేసేటప్పుడు అందుకు సాక్షులను ఏర్పాటు చేసుకోండి లెక్క తీసుకోవటానికి అల్లాహ్‌యే చాలు. (అన్న విషయం కూడా గుర్తుంచుకోండి) (6) తల్లిదండ్రులు లేదా సమీపబంధువులు వదలి వెళ్ళిన ఆస్తిలో పురుషులకూ వాటా వుంది. అదే విధంగా స్త్రీలకూ అందులో వాటా వుంది. ఈ తర్కా (భాగం) కొంచెం అయినా, ఎక్కువ అయినా ప్రతి ఒక్కరికీ నిర్ణీత వాటా వుంది. (7) తర్కా పంపకం సమయంలో దగ్గర బంధువులు (వారసులు కాని వారైన) అనాథలు నిరుపేదలు కూడా అక్కడ వుండి వుంటే వారికి కూడ అందులో నుండి ఎంతో కొంత ఇవ్వండి. వారితో సౌమ్యంగా మాట్లాడండి (8) వారే గనక వారి తదనంతరం చిన్న చిన్న పిల్లలను వదలిపోతే వారికి తమ పిల్లల విషయంలో ఎంత భయం వుంటుందో అదే విధంగా ఈ విషయంలో ప్రజలు భయపడుతూ వుండాలి. కనుక వారు అల్లాహ్‌కు భయపడాలి. ఏదయినా మాట్లాడినప్పుడు స్పష్టంగా, సూటిగా మాట్లాడాలి. (9) దౌర్జన్యంగా అనాథల సొమ్మును కబళించేవారు, వాస్తవానికి తమ కడుపులలో అగ్నిని నింపుకుంటున్నారు. అతి త్వరలో వారు నరకంలో ప్రవేశిస్తారు. (10)

---

<u>వివరణ</u> : ఆయత్ నెం.1, అల్లాహ్ ఈ సూరా ఆరంభంలో సకల మానవాళికీ, వారు విశ్వాసులు అయినా అవిశ్వాసులు అయినా అల్లాహ్‌కు భయపడుతూ వుండాలని, రక్తసంబంధం ద్వారా ఏర్పడిన బంధుత్వాలను దృష్టిలో వుంచుకోవాలని ఆదేశించాడు. ఆ రెండూ అభిలషణీయము, తప్పనిసరి కావటానికి గల ఆకారణాలనూ వివరించాడు. అల్లాహ్‌యే మానవుడి ప్రభువు. అతడిని పుట్టించిన వాడు ఆయనే, అతనికి ఉపాధినిచ్చేది ఆయనే, అతడిపై ఆయన అంతులేని అనుగ్రహాలు ఉన్నాయి. కనుకఅల్లాహ్‌కుభయపడాలని ఆదేశించాడు. ఆయనే ఆదమ్‌ను పుట్టించాడు, ఆదమ్ ఎడమ పార్శ్వమ్నుండి అతడి భార్య హవ్వాను పుట్టించాడు. మానవుడి భార్య అతడికి తగిన స్థితిలో వుండాలని ఆమె సహచర్యంలో అతడికి ప్రశాంతతను, హాయిని లభింపచేయాలని, అల్లాహ్ అనుగ్రహం అతడిపై పరిపూర్తి కావాలని. అల్లాహ్ సెలవిచ్చాడు. (వమిన్ ఆయాతిహీ ఇన్నఖలఖలకుమ్ మిన్ అన్ఫుసికుమ్ అవ్ వజఅల్లి తస్కునూ ఇలైహా వజఅల బైనకుమ్ మువద్దతన్‌వ్వరహ్‌మహ్) ఆయన మీ నుండే మీ భార్యలను, వారి ద్వారా మీరు మనశ్శాంతి పొందాలని, మీ మధ్య ప్రేమానురాగాల అనుభూతి జనించాలని పుట్టించాడు. ఆయన నిదర్శనాలలో ఇది ఒక నిదర్శనం (అర్‌రూమ్ 21)

మనిషి, దేవుని పేరు చెప్పుకొనియే తన కోరిక దేన్నయినా ఎవరి ఎదుట అయినా వెల్లడిస్తాడు. అందువల్ల కూడా అల్లాహ్‌కు భయపడుతూ వుండాలి. ఇచ్చేవాని దృష్టిలో అల్లాహ్ ఘనత, గొప్పతనాల భావన అతడి దృష్టిలో వున్న కారణంగా తన కోరిక తప్పక నెరవేరుతోందని అతడికి తెలుసు. అల్లాహ్ ఘనత గొప్పదనాలు, మనిషి. ఆయననే ఆరాధించడాన్ని, ఆయనకే భయపడటాన్ని కోరతాయి.

బంధుత్వ సంబంధాల ప్రాముఖ్యతను మనిషి హృదయంలో నాటడానికే అల్లాహ్ తన హక్కుతో పాటు రక్త సంబంధమయిన హక్కును కూడ జోడించాడు. తద్వారా, అల్లాహ్ హక్కులను నెరవేర్చడం అవసరం అయినట్లే, బంధువుల హక్కులను నెరవేర్చడం కూడా అవసరం అని తెలియాలని, బంధుత్వంలో ఎంత దగ్గరగా వుంటాడో అదే స్థాయిలో అతడి హక్కుకు గల ప్రాముఖ్యత కూడ పెరుగుతూ పోతుంది.

దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్, తల్లిదండ్రుల హక్కుల ప్రాధాన్యతను వివరించడానికి, దాసులకు తనను ఆరాధించమనే ఆదేశం ఇచ్చిన తర్వాత ఎటువంటి జాప్యమూ చేయకుండా తల్లిదండ్రుల పట్ల సద్ వ్యవహరణ చేయాలన్న ఆదేశాన్నీ ఇచ్చాడు. (పారహ్ అల్ అస్రార్ 33) (సూరతున్ నిసా 36)చూడండి. సహీహ్ హదీసుల్లో హజ్రత్ అయిషా (రజి) ఉల్లేఖనం వుంది. దైవ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారు.'' రక్త సంబంధం దైవ పీఠానికి సంబంధించినది. నన్ను కలిపిన వాడిని అల్లాహ్ కలపాలి. నన్నుతెంచిన వాడిని అల్లాహ్ తన కారుణ్యంతో తెగతెంపులు చేసుకోవాలని అది (రక్త సంబంధం) అంటుంది.

ఆయతు చివర్లో అల్లాహ్ సెలవిస్తున్నాడు. అల్లాహ్ మీ పరిస్థితుల్నీ మీ కర్మల్నీ ఎరిగి వున్నాడు. అతడి నుండి రవ్వంత విషయం కూడా గోప్యంగా లేదు. కనుక మనిషి, అల్లాహ్ తనను చూస్తున్నాడనీ, తన కర్మలన్నీ ఆయన దృష్టిలో వున్నాయన్న నా కర్మలన్నీ ఆయన దృష్టి పథంలో వున్నాయన్న భావన తన మనోమస్తిష్కాలలో హత్తుకుపోయిన విధంగా తన జీవితాన్ని గడపాలి. ఆయత్ నెం. 2. పై ఆయతులో భయభక్తుల జీవితం అవలంబించాలని అల్లాహ్ ఆదేశిస్తున్నాడు. దాని వివరణే ఇప్పుడు ఇవ్వబడుతోంది. అనాధల హక్కుల పరిరక్షణకు అల్లాహ్ ఇతర ఆదేశాల కన్నా పెద్ద పీట వేసి వారి హక్కులకు ప్రాధాన్యత ఉందన్న భావన కలిగించాడు. నోటిమాటగా తండ్రిలేనివాడ్ని అనాధ అంటారు. కాని షరీయత్ పరిభాషలో యుక్తవయస్సుకుచేరక ముందే తండ్రి చనిపోయిన పిల్లవాడి కోసం కూడ ఈ పదం ప్రత్యేకమయి పోయింది.

అబూదావూద్, హజ్రత్ అలీబిన్ అబీ తాలిబ్ (రజి) నుండి ఉల్లేఖించారు. దైవ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారు'' యుక్త వయస్సుకు చేరిన తర్వాత అనాధతనం మిగిలి వుండదు''

ఆయతులో ''అనాధలు'' అంటే, ఇప్పుడిప్పుడే యుక్తవయస్సుకు చేరుకున్న యువకులు. వారిలో ప్రాజ్ఞులయిన లక్షణాలు వెల్లడి అయిన వారు అని అర్థం. అనాధలకు వారి సొమ్మును వారికివ్వడంలో తాత్సారం చేయవద్దనివారి సంరక్షకులను అల్లాహ్ ఆదేశించాడు.

దాని తర్వాత అల్లాహ్ ముస్లింలను మరో దుష్కృత్యం పట్ల వారించాడు. అజ్ఞాన కాలంలో ప్రజలు ఆ పనికి పాల్పడేవారు. అదేమంటే, తమ సొమ్ముతో పాటు ఖర్చులలో విశాలత్వం కోసం అనాధల సొమ్ము కూడ కలుపుకునేవారు.

ఇది పెద్దపాపం. కాని, అనాధల పట్ల మేలు కోసం అయితే ఫరవాలేదు. అని అల్లాహ్ అన్నాడు. (సూరయె బఖరా లో చెప్పినట్లుగా) ఆయత్ నెం. 220 చూడండి.

ఆయత్ నెం. 3 ఇక్కడ ''యతామా'' అంటే అర్థం అనాధ బాలికలు ఆయత్ అర్థం ఇది. అనాధ బాలికల సంరక్షకులారా ''ఆ అనాధ బాలికలను నికాహ్ చేసుకుని వారి పట్ల న్యాయంగా వ్యవహరించలేమన్న భయం మీకు వుంటే, లేదా మహరును తగ్గించి వేస్తే, లేక వారి పట్ల సద్ వ్యవహరణ చేయకపోతే, వారు తప్ప ఇతరులు, బంధువులు కాని వారు అయిన బాలికలను నికాహ్ చేసుకోండి. ప్రపంచంలో బాలికలకు కొదవలేదు. ఇంకా ఒక్కరినే కాక నలుగురు భార్యల్ని ఏకకాలంలో కలిగి వుండవచ్చు.

ఇమామ్ బుఖారీ, హ|జత్ ఆయిషా (రజి) నుండి ఉల్లేఖించారు. ఒక మనిషి సంరక్షణలో ఒక అనాథ బాలిక వుండేది. ఆమెకు ఒక ఖర్జూరపు తోట ఉండేది. ఆ తోట పట్ల దురాశతో ఆమెపట్ల ఇష్టం లేకపోయినా ఆమెను పెళ్ళిచేసుకున్నాడు. ఆమె దగ్గరకు వెళ్ళేవాడుకాదు. ఆమెను విడిచిపెట్టేవాడూ కాదు. అప్పుడు ఈ ఆయత్ అవతరించింది.

హ|జత్ ఆయిషా (రజి) ఉల్లేఖనమే మరొకటి వుంది. దానిని బుఖారీ, ముస్లిం, అబూదావూద్ మరియు నసాయి ఉల్లేఖించారు. ఆయతులో చెప్పబడిన దాని భావం, ఒక అనాథ బాలిక తన సంరక్షకుని వద్ద పెరుగుతోంది. ఆమె అతడి ఆస్తిలో భాగస్వామి, అందగత్తె కూడా, ఆమె సంరక్షకుడు ఆమెను పెళ్ళిచేసుకోగోరుతున్నాడు. కాని మహరు సక్రమంగా చెల్లించడు. అటువంటి మనిషికి, కావాలంటే తగిన మహరు చెల్లించి పెళ్ళి చేసుకోవాలి లేదంటే ఇతర బాలికలను పెళ్ళి చేసుకోవాలి అని ఆదేశించబడింది. మూడవ ఉల్లేఖనం హ|జత్ ఆయిషా (రజి) నుండియే బుఖారీ ఉల్లేఖించారు. ఆయతులో ఒక సంరక్షకుని వద్ద పెరుగుతోన్న అనాథ బాలిక అని అర్థం, అతడి ఆస్తిలో వాటాదారు కూడా, కాని ఆమె సంరక్షకుడు ఆమెను పెళ్ళిచేసుకోదలచలేదు. ఇంకా అలా చేస్తే ఆమె భర్త తన ఆస్తిలో వాటాదారు అవుతాడన్న భయం వల్ల ఆమెను మరొకరికి ఇచ్చి పెళ్ళిచేయడానికీ ఇష్టపడడు. అల్లాహ్ ముసల్మానులను ఇటువంటి చేష్టల నుండి వారించాడు.

ఆయతులో అల్లాహ్ ముస్లింలకు వారు తమ కిష్టమయిన ఇతర స్త్రీలను వివాహమాడవచ్చని అనుమతించాడు. ఇంకా వారికి నలుగురు భార్యల వరకూ పెళ్ళి చేసుకునే అధికారం ఇచ్చాడు. నలుగురి కన్నా ఎక్కువ మంది భార్యలను కలిగి వుండటాన్ని నిషేధించాడు.

ఇమామ్ షాఫయీ తెలియచేస్తున్నారు. దైవ ప్రవక్త (సల్లం) సున్నత్ (సంప్రదాయం) దీనినే రుజువు పరుస్తోంది. దైవ ప్రవక్త (సల్లం) కు తప్ప ఇతరులు ఎవ్వరికీ నలుగురు కన్నా ఎక్కువ మంది భార్యలను కలిగి వుండటం ధర్మ సమ్మతం కాదు. ఈ విషయంలో ఉమ్మత్ ఏకాభిప్రాయం కలిగి వుంది.

ఉమ్మత్‌లోని ఉలేమాలు నలుగురి కన్నా ఎక్కువ అనే విషయంలో గీలాన్ సఖ్ఫే వృత్తాంతంలో రుజువు చేశారు. అతడివద్దపదిమంది భార్యలు ఉన్నారు. ఆయన ఇస్లాం స్వీకరించాక దైవ ప్రవక్త (సల్లం) అతనితో, నలుగురిని తప్పించి మిగతా వారికి విడాకులు ఇవ్వమన్నారు. ఈ హదీసును ఇబ్నె ఉమర్ (రజి) నుండి అహ్మద్, తిర్మిజి, ఇబ్నుమాజ దార ఖుత్నీ మరియు ఇబ్నెషైబ ఉల్లేఖించారు. అల్లామా అల్‌బానీ దీనిని సంస్కరించారు. పైన తెలుపబడింది. నలుగురి కన్నా ఎక్కువ మంది భార్యలు కలిగి వుండటం. ఉమ్మత్‌లోని ఏ వ్యక్తికీ ధర్మ సమ్మతం కాదు అనడంలో ఉమ్మత్‌లో ఏకాభిప్రాయం వుంది. ఇది దైవ ప్రవక్త (సల్లం) కు ప్రత్యేకించబడింది. అయితే ఖుర్‌ఆన్ మరియు సహీహ్ హదీసుల వెలుగులో నలుగురు భార్యలు కలిగి వుండటం ధర్మ సమ్మతం అనే విషయంలో ఎటువంటి సందేహమూ లేదు.

ఖుర్‌ఆన్ లోదీని స్వభావం వివరించబడింది. ఇక్కడ ఆజ్ఞావాచకం ఉపయోగించబడింది. పైకి అది వాజిబ్‌ను రుజువు చేస్తుంది. కానిఆజ్ఞావాచకం తర్వాత అల్లాహ్ ''మాతాబు'' అనే పదం వాడాడు. దానిని బట్టి ఇక్కడ ఆజ్ఞ వాజిబ్ కోసం కాదు.

కాని ఒకరి కన్నా ఎక్కువ మంది భార్యలు కలిగి వుండటం హలాల్ (ధర్మసమ్మతం) అనే విషయంలో ఎటువంటి సందేహం లేదు. దైవ ప్రవక్త (సల్లం) మరియు సహబాక్రామ్ (రజి) దాని ప్రకారం అమలు చేశారు. నేటికీ ప్రతి యుగంలో ముస్లింలు ఈ భావం కలిగి వున్నారు. దీని ప్రకారం అమలు చేస్తూ వున్నారు.

ఖుర్‌ఆన్ బోధించినట్లుగా, వారి మధ్య న్యాయంగా వ్యవహరించలేమన్న భయం వుంటే ఒక్క భార్యనే కలిగి వుండమని చెప్పబడింది. ఇది ఎటువంటి షరతు అంటే ఇది ప్రతి మనిషి హృదయానికి సంబంధించినది పెళ్ళి చేసుకునేవాడు. తాను న్యాయం చేయలేను అని గ్రహిస్తే, ఒక్క భార్యను కలిగి వుండటమే ఉత్తమం. వివరణ మరియు చట్ట నిర్మాణం తో దీనికి సంబంధంలేదు.

## బహుభార్యాత్వం:

బహుభార్యాత్వాన్ని తిరస్కరించే వారు ఖుర్‌ఆన్ లోని ఆయత్ (వలన్ తస్‌తతీఊ అన్ త-దిలూబైనన్నిసాఇ వలల్ హరస్ తుమ్) తో ఏ మనిషీ న్యాయబద్ధంగా వ్యవహరించలేడని అల్లాహ్‌యే స్వయంగా వ్యతిరేకించాడు. అని రుజువు పర్చే ప్రయత్నం చేశారు. కాని ఇదే ఆయత్ యొక్క తరువాతి భాగాన్ని వారు కావాలనే విడిచిపెట్టారు. అల్లాహ్ సెలవిచ్చాడు (ఫలాతమిలూ కుల్లల్ యమ్‌లి ఫతజరూహా కల్‌ముఅల్లఖహ్) మీరు పూర్తి న్యాయం చేకూర్చలేరు. కాని ఏదో ఒక వైపు పూర్తి మొగ్గు చూపకండి. అంటే ఏదో ఒక వైపు పూర్తి మొగ్గు చూపనట్లయితే ధర్మ సమ్మతం అని తెలుస్తోంది.

పైన తెలియచేయబడినట్లుగా, ఒక వేళ ఎవరయినా తన వల్ల అన్యాయం జరుగుతుందని భయపడితే ఒక్క భార్యనే చేసుకోవాలి. దాని తర్వాత అల్లాహ్ సెలవిస్తున్నాడు. ఒకరితో సరిపెట్టుకోవాలి. లేదా బానిస స్త్రీలతో పని గడుపుకోవాలి అందువల్ల నీ వలన అన్యాయం జరిగిపోవడం కన్నా ఇది ఉత్తమం.

కొందరు ఇతర వ్యాఖ్యాతలు (అల్లా తఊలూ) కు ఇలా అర్థం చెప్పారు. ''మీ సంతానం ఎక్కువ కాకూడదని, వారి ఖర్చుల ఏర్పాటు నిమిత్తం అనాథల సొమ్మును కబళించడానికి'' జహద్ బిన్ అస్లమ్, సుఫ్యాన్ బిన్ అయ్‌నియ, ఇమామ్ షాఫయి నుండి ఇదే వ్యాఖ్యానం చెయ్యబడింది. ఆయిషా ఇబ్నె అబ్బాసీ, ముజాహిద్, హాఫిజ్ ఇబ్నె కసీర్ (రహ్మలై) దీనికి ప్రాముఖ్యత నిచ్చారు.

మొత్తం మీద మొదటి మరియు రెండవ వ్యాఖ్యానాల ప్రకారం, ఒక వ్యక్తి తాను న్యాయం చెయ్యలేనని భయపడుతూ వున్నట్లయితే ఒకే భార్యతో సరిపెట్టుకోవడం ఉత్తమం, అన్న విషయం చెప్పబడుతూ వుంది. కాని ఈ ఆయత్ నుండి ఒకరి కన్నా ఎక్కువ భార్యల్ని కేవలం తప్పని సరి పరిస్థితులలో మాత్రమే చేసుకోవాలి, తప్పనిసరి పరిస్థితులు లేకుండా ఇలా చేసుకోవడం సరయినది కాదు, ప్రమాదకరం, అనేది అస్సలు అర్థం కాని విషయం. కొందరి అభిప్రాయంలో, ఆ విషయం ఈ ఆయత్‌లో ప్రస్తావించబడని వ్యాఖ్యానం. ఇంకా దైవ ప్రవక్త (సల్లం) మరియు సహబాక్రామ్ (రజి) మాటల ద్వారా గాని, చేతల ద్వారా గాని, కేవలం తప్పని సరి అవసరం దృష్ట్యా మాత్రమే రెండవ భార్యను చేసుకోవడం ధర్మ సమ్మతం అన్న విషయం రుజువు కాలేదు.

దివ్య ఖుర్‌ఆన్, దైవ ప్రవక్త (సల్లం) హదీసులు, మరియు సహబాక్రామ్ (రజి), పవిత్ర జీవితం ద్వారా అర్థమయ్యే విషయం, ఒక ముస్లింకు ఒకరికన్న ఎక్కువ భార్యలు ఉండటం ధర్మ సమ్మతం, ఇందులో ఏ విధమైన ధార్మిక, నైతిక అభ్యంతరం కనబడదు.

(తయసీరుర్రహ్మాన్ లిబియానుల్ ఖుర్‌ఆన్ 4 వ భాగం, సూరయె నిసా)

ఆయత్ నెం. 6 అనాథల సొమ్ము విషయంలో ముఖ్య సూచనలు అనాథల యజమాని విషయంలో ముఖ్య సూచనలు ఇచ్చిన తర్వాత ఇలా సెలవియ్యడంలోని భావం : నీ దగ్గర అనాథల సొమ్ము ఉన్నన్నాళ్ళు నీవు దానిని ఎలా భద్రపర్చావు. వారికి అప్పగించినప్పుడు ఎక్కువ తక్కువలు ఏమయినా చేశావా లేకఏమయినా మార్పు చేశావా ? లేదా ? సాధారణ ప్రజలకు నీ అమానతుదారీ, న్యాయబద్ధ వైఖరిగానీ, నీ నమ్మకద్రోహం గురించి

గానీ బహుశా తెలిసుండక పోవచ్చు. కాని అల్లాహ్ నుండి ఏ విషయమూ దాగి వుండలేదు.కదా ! నీవు ఆయన సమక్షంలోకి వెళ్ళినప్పుడు నీ లెఖ్ఖ తప్పక తీసుకుంటాడు. కనుక హదీసులు వచ్చింది. చాలా బాధ్యతతో కూడిన పని దైవప్రవక్త సల్లం హజ్రత్ అబూజర్ (రజి) తో అన్నారు. అబూజర్ నీలో ముసలితనం చూస్తున్నాను. నాకు ఇష్టమయిన దానినే నీ కోసం ఇష్టపడుతున్నాను. నీవు ఇద్దరు మనుషులకయినా అమీరు (నాయకుడు) కారాదు. అనాధల సొమ్ముకు సరక్షకుడు కారాదు. (సహీహ్ ముస్లిం కితాబుల్ అమారహ్)

<u>మహరు చెల్లించడం తప్పనిసరి - మహరు స్త్రీ హక్కు</u>

స్త్రీలకు వారి మహరు చెల్లించండి అని చెప్పబడింది. నిహ్ల అంటే మహర్ లేదా విధి, లేదా నిర్ణయించబడిన బాధ్యత లేక వాజిబ్ అని అర్థం అంటే స్త్రీల మహరు వాజిబ్ లేక ఫర్జ్, కానుక సంతోషంగా ఇవ్వబడినట్లే, మహరును సంతోషంగా చెల్లించండి. ఇక స్త్రీ మహరు మొత్తాన్ని లేదా కొంత భాగాన్ని క్షమించి వేస్తే అది భర్తకు హలాల్ ( ధర్మ సమ్మతం) మరియు పవిత్రమైనది. పేరుకు మాత్రం మహరు నిర్ణయించడం, దానిని చెల్లించకపోవటం ధర్మ సమ్మతం కాదు.

<u>అబూసాలిహ్</u>: ప్రజలు తమ పిల్లల మహరును తామే తీసుకునే వారు. ఆమె మహరు లేని దయిపోయేది అందుకు ఈ ఆయత్ అవతరించబడింది. (ఇబ్నె అబీ హాతిమ్, ఇబ్నె జరీర్)

అబ్దుర్రహ్మాన్ బిన్ మాలిక్ తెలియ చేశారు. ఒకసారి కారుణ్యమూర్తి (సల్లం) ఈ ఆయత్ పఠించినప్పుడు సహబా (రజి) అడిగారు. స్త్రీల మహరు ఏమయి వుండాలి. అని. ''దానికి ఆమె యింటివారు అంగీకరించినది అని సెలవిచ్చారు. (ఇబ్నె అబీసాలిహ్) (అల్ ఫజ్లుల్ కబీర్ బఇఖ్తిసార్ ఇబ్నె కసీర్ పేజి 313 4 వ భాగం సూరయె నిసా)

వారసత్వం

ఆయత్ నెం. 7, 8 :

ఇకపై చెప్పబడనున్న వారసత్వ చట్టానికి ఇది పీఠిక అనాధల తర్వాత మరొక బలహీన వర్గం స్త్రీలు, వారిని వారసత్వం నుండి తప్పించడం కొనసాగింపబడుతుండేది. అజ్ఞాన కాలంలో స్త్రీలకు వారసత్వ హక్కు ఏ మాత్రం ఉండేది కాదు. పిల్లలను వారసత్వంలో చేర్చడమూ జరిగేది కాదు. కేవలం పురుషులు మాత్రమే వారసులుగా పరిగణింపబడే వారు. పురుషులు మాత్రమే యుద్ధం చెయ్యగల సామర్థ్యం కలిగి వున్నారు. కనుక వారే వారసత్వానికి హక్కుదారులు అన్న భావన వారికి వారసత్వం విషయంలో వుండేది. స్త్రీ లు, పిల్లలు యుద్ధానికి తగిన వారు కాదు.

కనుక వారసత్వంలో వారికి భాగం ఏమీ వుండకూడదు. ఈ అధర్మ భావన, దుర్మార్గపు చట్టం, విధవలు, అనాథ బాల బాలికలను వారసత్వం నుండి దూరం చేసింది.

ఇస్లాం ఈ అజ్ఞాన చట్టాన్ని (Customary Law) ను అధర్మంగా ప్రకటిస్తూ పురుషులతో సమానంగా స్త్రీలు కూడ వారసత్వంలో చేరి వున్నారని వెల్లడించింది. అదే విధంగా ఇస్లాం పిల్లలను కూడ వారసులుగా ఖరారు చేసింది. వారందరి భాగాలను నిర్ణయించింది. సమాజం మరియు చట్టాలసంస్కరణలో ఇస్లాం చేపట్టిన ఈ కార్యం ప్రపంచ చరిత్రలోనే గొప్ప ఘనకార్యం, ప్రపంచ మానవుల సామాజిక జీవితం పై ఇది గొప్ప ప్రభావం కలిగించింది. లేకుంటే అరబ్బులే కాక ఇతరుల జాతీయ భావన కూడ స్త్రీల విషయంలో దీనికన్నా భిన్నంగా లేదు. చివరకు అనాగరిక జాతులలో స్త్రీ స్థానం కూడా స్థిరాస్తి వంటిదే. వారినే వారసత్వంగా భావించబడుతూ వుండటం వలన ఇకవారసత్వంలో భాగమివ్వడం అనే ప్రశ్నే తలెత్తదు.

ఈ ఆయత్ పిత్రార్జితం లేక పూర్వీకుల ఆస్తి విషయంలో, తర్కా (ఆస్తి) మొత్తం మీద అది పరిమాణంలో కొంచెం అయినప్పటికీ విభజింపబడాలన్న చట్టాన్ని కూడా స్పష్టం చేస్తోంది. ఇది స్థిరాస్థి, చరాస్థి (అన్ని రకాల ఆస్తికీ) వర్తిస్తుంది. ఒక వేళ ఏదయినా ఆస్తి, విభజించడానికి యోగ్యం కానిదయితే దాన్ని అమ్మివేసి దాని మూల్యాన్ని వారసులందరికీ వారి వాటా నిష్పత్తి ప్రకారం పంచాలి.

ఆయతులో ''అఖ్రబూన్'' అనే పదం వాడబడింది. అంటే అతి సమీప బంధువులు అని అర్థం. దానిని బట్టి సమీప బంధువులు వున్నప్పుడు, దూరపు బంధువులు వారసులు కాజాలరని అర్థం వస్తుంది.

సంబోధింపబడిన వారు వారసులు. వారికి ప్రోత్సాహమివ్వబడింది. బంధువులలో, షరీయత్ ప్రకారం ఆస్తిలో వాటా లేకపోయినా పేదలు, అగత్యపరులు అయిన వారు వుంటారు. ఇదే విధంగా అనాధలు, నిరుపేదలు వచ్చి వుండి వుంటే వారికి ఆస్తిలో ఎంతో కొంత ఇవ్వండి. ఒక వేళ అందుకు అవకాశం లేకపోయినట్లయితే వారి పట్ల సానుభూతి తప్పక వ్యక్తం చెయ్యాలి.

ఈ సూచన ద్వారా వెల్లడయ్యే విషయం, ఒక వేళ అనాధ అయిన మనవడు వారసుడుగా ఖరారు కాకపోయి, తాత (తండ్రికి తండ్రి) అతడి కోసం వసియ్యత్ (మరణశాసనం, లేక వీలునామా) కూడా ఏమీ వ్రాయకపోయినప్పుడు, అతడు దగ్గరవాడు, అనాధ అయిన కారణంగా వారసులు అతడికి అతడి తాత వారసత్వం నుండి ఎంతో కొంత ఇవ్వాలి. అతని మనస్సును ఊరడించాలి. (దావతుల్ ఖుర్ఆన్)

ఆయత్ నెం.9

షరీయత్ వ్యతిరేక కార్యాన్ని సంస్కరించడం

ఇబ్నె అబ్బాస్ (రజి) -- ఒక వ్యక్తి మరణించే సమయంలో ఒకని ఎదుట వారసులకు నష్టం కలిగించే విధంగా వీలునామా ప్రకటించినప్పుడు, అతడ్ని వారించని ఆవ్యక్తి విషయంలో ఈ ఆదేశం వుంది. అతడికి (మరణించే వానికి) ఇతడు సరయిన మార్గం చూపి,దాని ప్రకారంఅతడిని అనుసరింపచెయ్యాలి.

అతడు తన వారసులను ఏ దృష్టితో చూడటానికి ఇష్టపడతాడో (చనిపోనున్న) అతని వారసులను కూడా అదే దృష్టితో చూడాలి. అతడు మరణించనున్నాడని సందేహం కలిగినప్పుడు ఇలా చెయ్యాలి. అని అల్లాహ్ ఆదేశిస్తున్నాడు. ఒక సారి దైవ ప్రవక్త (సల్లం), సాద్‌బిన్ అబీ వఖాస్ (రజి) జబ్బు పడినప్పుడు పరామర్శకు వేంచేశారు. సాద్ (రజి) అడిగారు. దైవ ప్రవక్తా ! నాకు ఆస్తి వుంది. నాకు ఒక కుమార్తె కూడా వుంది. ఆ ఆస్తిలో 2/3 వ వంతు దానం చెయ్యనా ?'' ఆయన సల్లం ''వద్దు '' అని చెప్పారు. సాద్ (రజి) తిరిగి అడిగారు ''1/3 వ వంతు చెయ్యనా ?'' ఆయన సల్లం చెప్పారు, ''మూడవ వంతు కూడా ఎక్కువే, నీ వారసులను సంపన్నులుగా వదలి వెళ్ళడం, వారు ఇతరుల ముందు చెయ్యిచాపవలసి వచ్చేలా వారినిఫకీర్లుగా వదలి వెళ్ళడం కన్నా ఉత్తమం.

ఆయత్ నెం. 10

అనాధల ఆస్తి కాజేయడం పట్ల హెచ్చరిక

చూడండి, అనాధల సొమ్మును అన్యాయంగా తినడం కడుపులో నరకాగ్నిని నింపుకోవడమే. ఈ కారణంగానే అంతిమ దినాన ఈ సొమ్ము వారి కడుపులలో అగ్నిగా మారి మండించబడుతుందని చెప్పబడింది. దైవ ప్రవక్త (సల్లం) చెప్పారు. ''ఏడు వినాశకర వస్తువుల నుండి రక్షించుకోండి'' అవి ఏవి అని సహాబాక్రామ్ (రజి) అడిగారు.

(1) షిర్క్ (దేవునికి సాటి కల్పించడం) (2) చేతబడి (మంత్రజాలం) (3) అన్యాయంగా హత్య చేయడం (4) వడ్డీ తినడం (5) అనాధ సొమ్ము తినడం (6) యుద్ధం నుండి పారిపోవడం (7) అమాయకురాళ్ళయిన స్త్రీల పై అపవాదు వేయడం. బఖరా సూరాలో ఇబ్నె అబ్బాస్ (రజి) ఉల్లేఖనం వచ్చింది. ఈ ఆయతు అవతరించినప్పుడు తమ తమ సంరక్షణలో అనాధలు వున్నవారు అందరూ తమ భోజన పానీయాలు అనాధలతో పాటు తినడం త్రాగడంవేరుగా చేసుకున్నారు. ఇక ఇప్పుడు ఆ నిర్భాగ్యుల అన్నం మిగిలి పోతే వారు పాచిఅన్నం తినవలసి వచ్చేది లేదా అది కుళ్ళిపోయేది. దీని వల్ల వారికి తీవ్ర విచారం కలిగింది. చివరకు ఈ విషయందైవ ప్రవక్త (సల్లం) ఎదుటకు తేబడింది. దాని మీదట యస్అలూనక అనిల్ యతామా అవతరించింది అందరూ కలిసిమెలసి తినడం, త్రాగడం ఆరంభించారు (దావతుల్ ఫజ్‌లుల్ కబీర్, బఖ్తిసార్ తఫ్సీర్ ఇబ్నె కసీర్)

11-14 ఆయత్‌ల అనువాదం:

మీసంతానం విషయంలోఅల్లాహ్ హెచ్చరికతోకూడిన ఆదేశం ఇస్తున్నాడు పురుషుని భాగం ఇద్దరు స్త్రీల (భాగం) తో సమానం. సంతానంలో కేవలం కుమార్తెలే వుండి వారు ఇద్దరికన్నా ఎక్కువ వుంటే తర్కా (మృతుడు వదలి వెళ్ళిన ఆస్తి)లో వారి భాగం 2/3 వ వంతు. ఒకవేళ ఒకే కుమార్తె వుంటే ఆమెకు సగం వాటా వుంది. మృతునికి సంతానమూ వుండి, తల్లిదండ్రులు కూడ వుండి వుంటే తల్లిదండ్రులలో ప్రతి ఒక్కరికీ ఆరవ వంతు వుంది. మృతునికి సంతానం లేకుండి, వారసులు తల్లితండ్రులే అయినప్పుడు ఆస్తిలో మూడవ భాగం వాటా వుంది. ఒక వేళ మృతునికి సోదరులు, సోదరీమణులు కూడా వుంటే ఆస్తిలో ఆరవ వంతు వాటా వుంది. ఈ పంపకం మృతుని వీలునామా, అతని అప్పులు చెల్లించిన తర్వాత అమలు జరపబడుతుంది. లాభం దృష్ట్యా నీ తల్లిదండ్రులు, నీ సంతానంలో ఎవరు నీకు అత్యంత సమీపంగా వున్నారో నీవు గ్రహించలేవు. ఇవి అల్లాహ్ నిర్ణయించిన భాగాలు, నిశ్చయంగా సర్వమూ ఎరిగిన వాడు, వివేకం కలవాడు(11) నీ భార్యలకు సంతానం లేనట్లయితే వారి తర్కాలోనీకుసగభాగం వుంది. సంతానం గనక వుంటే నాలుగో వంతు వాటా వుంది. తర్కాపంపకం మృతునివీలునామా అమలు పర్చి, అతని అప్పులు తీర్చినా తర్వాత జరుగుతుంది. నీకు సంతానం లేకుంటే, భార్యలకు నాలుగవ వంతు వాటా వుంది. ఒకవేళ సంతానం ఉంటే ఎనిమిదవ వంతు వాటా వుంది. ఈ పంపకం నీ వీలునామా

يُوصِيكُمُ اللَّهُ فِي أَوْلَادِكُمْ ۖ لِلذَّكَرِ مِثْلُ حَظِّ
الْأُنْثَيَيْنِ ۚ فَإِنْ كُنَّ نِسَاءً فَوْقَ اثْنَتَيْنِ فَلَهُنَّ
ثُلُثَا مَا تَرَكَ ۖ وَإِنْ كَانَتْ وَاحِدَةً فَلَهَا النِّصْفُ ۚ
وَلِأَبَوَيْهِ لِكُلِّ وَاحِدٍ مِنْهُمَا السُّدُسُ مِمَّا تَرَكَ
إِنْ كَانَ لَهُ وَلَدٌ ۚ فَإِنْ لَمْ يَكُنْ لَهُ وَلَدٌ وَوَرِثَهُ
أَبَوَاهُ فَلِأُمِّهِ الثُّلُثُ ۚ فَإِنْ كَانَ لَهُ إِخْوَةٌ فَلِأُمِّهِ
السُّدُسُ ۚ مِنْ بَعْدِ وَصِيَّةٍ يُوصِي بِهَا أَوْ دَيْنٍ ۗ
آبَاؤُكُمْ وَأَبْنَاؤُكُمْ لَا تَدْرُونَ أَيُّهُمْ أَقْرَبُ لَكُمْ
نَفْعًا ۚ فَرِيضَةً مِنَ اللَّهِ ۗ إِنَّ اللَّهَ كَانَ عَلِيمًا
حَكِيمًا ﴿١١﴾ وَلَكُمْ نِصْفُ مَا تَرَكَ أَزْوَاجُكُمْ إِنْ لَمْ
يَكُنْ لَهُنَّ وَلَدٌ ۚ فَإِنْ كَانَ لَهُنَّ وَلَدٌ فَلَكُمُ
الرُّبُعُ مِمَّا تَرَكْنَ ۚ مِنْ بَعْدِ وَصِيَّةٍ يُوصِينَ بِهَا
أَوْ دَيْنٍ ۚ وَلَهُنَّ الرُّبُعُ مِمَّا تَرَكْتُمْ إِنْ لَمْ يَكُنْ لَكُمْ
وَلَدٌ ۚ فَإِنْ كَانَ لَكُمْ وَلَدٌ فَلَهُنَّ الثُّمُنُ مِمَّا
تَرَكْتُمْ ۚ مِنْ بَعْدِ وَصِيَّةٍ تُوصُونَ بِهَا أَوْ دَيْنٍ ۗ وَ
إِنْ كَانَ رَجُلٌ يُورَثُ كَلَالَةً أَوِ امْرَأَةٌ وَلَهُ أَخٌ
أَوْ أُخْتٌ فَلِكُلِّ وَاحِدٍ مِنْهُمَا السُّدُسُ ۚ فَإِنْ كَانُوا

اَكْثَرَ مِنْ ذٰلِكَ فَهُمْ شُرَكَآءُ فِي الثُّلُثِ مِنْۢ بَعْدِ
وَصِيَّةٍ يُّوْصٰى بِهَآ اَوْ دَيْنٍ ۙ غَيْرَ مُضَآرٍّ ۚ وَصِيَّةً
مِّنَ اللّٰهِ ۗ وَاللّٰهُ عَلِيْمٌ حَلِيْمٌ ﴿١٢﴾ تِلْكَ حُدُوْدُ اللّٰهِ ۗ
وَمَنْ يُّطِعِ اللّٰهَ وَرَسُوْلَهٗ يُدْخِلْهُ جَنّٰتٍ تَجْرِيْ مِنْ
تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا ۗ وَذٰلِكَ الْفَوْزُ الْعَظِيْمُ ﴿١٣﴾
وَمَنْ يَّعْصِ اللّٰهَ وَرَسُوْلَهٗ وَيَتَعَدَّ حُدُوْدَهٗ
يُدْخِلْهُ نَارًا خَالِدًا فِيْهَا ۪ وَلَهٗ عَذَابٌ مُّهِيْنٌ ﴿١٤﴾

అమలు పర్చి, నీ అప్పులు తీర్చిన తర్వాత జరుగుతుంది. మృతి చెందినది పురుషుడయినా, స్త్రీ అయినాకుమారుడు గాని మనవడు గాని లేకుండి మృతునికి ఒక సోదరుడు, ఒక సోదరి,వుంటే ప్రతి ఒక్కరి వాటా ఆరవవంతు, ఒక వేళ సోదరీమణులు ఎక్కువ మంది వుంటే అందరూ మూడవ వంతుకు భాగస్వాములు. ఈ పంపకం మృతుని వీలునామా అమలు పరచి, అప్పులు తీర్చిన తర్వాత జరుగుతుంది. ఇందులో ఎవరికీ నష్టం కలుగరాదు. ఇది అల్లాహ్ ఆదేశం. అల్లాహ్ సమస్తమూ ఎరిగిన వాడు, మృదు స్వభావి (12) ఇవి అల్లాహ్ విధించిన హద్దులు. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త కు విధేయులయినవారిని అల్లాహ్, కాలువలు ప్రవహించే తోటలలో ప్రవేశింపచేస్తాడు. అందులో వారు సదా వుంటారు. ఇది బహుగొప్ప విజయం (13) అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు అవిధేయుడైన వాడు, అల్లాహ్ నిర్ణయించిన హద్దులు మీరే వాడిని అల్లాహ్ నరకంలో ప్రవేశింపచేస్తాడు. అందులో వాడు శాశ్వతంగా వుంటాడు. వాడికి అవమానభరితమైన శిక్ష వుంటుంది.

ఆయతుల సంబంధం : మునుపటి ఆయతులలో అనాధలు, బంధువుల హక్కులు వివరించబడ్డాయి. ఈ ఆయతులలో వారసత్వం పంపకం గురించి వివరించబడింది. అందరికన్నా మొదటి వారసులు కుమారులు, కుమార్తెలు తర్వాత తల్లిదండ్రులు తర్వాత భార్యాభర్తలు, ఆ తర్వాత సోదరులు, సోదరీమణుల హక్కులు వివరించబడ్డాయి.

---

11-14 ఆయతుల వివరణ : ఈ రుకూలో వారసుల వాటాల వివరాల గురించి చెప్పబడుతూ వుంది.

హాఫిజ్ ఇబ్నె కసీర్ ఇలా వ్రాస్తున్నారు. ఈ రెండు ఆయతులు మరియు సూరా చివరి ఆయత్ వారసత్వ శాస్త్రనికి సిద్ధాంతం వంటిది. వారసత్వానికి సంబంధించిన సమస్యలన్నీ ఈ మూడు ఆయతుల నుండి సంగ్రహితమయినవి. వారసత్వానికి సంబంధించిన హదీసులు కూడా ఈ ఆయతులకే వ్యాఖ్యానాలు (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

ఒక హదీసులో వుంది. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లా వ్యాధి గ్రస్తులయినప్పుడు దైవ ప్రవక్త (సల్లం) మరియు హజ్రత్ అబూబకర్ (రజి) ఆయన్ని పరామర్శించడానికి వెళ్ళారు. హజ్రత్ జాబిర్ (రజి) తన ఆస్తి విషయంలో దర్యాప్తు చేశారు. ఆ సందర్భంగా ఈ ఆయతు అవతరించింది. కొన్ని ఉల్లేఖనాలలో సాద్ (రజి) బిన్ రబీ మరణించగా ఆయన బాబాయి ఆయన వారసత్వాన్నంతటినీ సంభాళించుకున్నారు. సాద్ (రజి) కు కూతుళ్ళు వున్నారు. ఆయన భార్య దైవ ప్రవక్త (సల్లం) ను వారసుల విషయమై ప్రశ్నించారు. ఆ సందర్భంగా ఈ ఆయతు అవతరించింది. అంటే మృతుని సంతానంలో కుమారులూ కుమార్తెలూ కూడా ఉన్నట్లయితే కుమారుడికి కుమార్తె కన్నా రెట్టింపు భాగం లభిస్తుంది.అతడికి రెట్టింపు ఇవ్వడానికి కారణం, పురుషునికి స్త్రీ కన్నా ఆర్థిక బాధ్యతలు అధికంగా వుంటాయి. ఆ కారణం చేత స్త్రీ కన్నా రెట్టింపు భాగం ఇవ్వడం సరయిన న్యాయం. (ఖుర్తుబీ) ఇదే ఆదేశం ఇద్దరు కుమార్తెల విషయంలోనూ వుంది. హజ్రత్ జాబిర్ (రజి) ఉల్లేఖించారు. సాద్ (రజి) బిన్ రబీకి ఇద్దరు కుమార్తెలే వున్నారు. వారి తరఫున ఈ ఆయతు అవతరించింది. అందుచేత

దైవ ప్రవక్త (సల్లం, వారికి 2/3 వంతు భాగం ఆదేశించారు. (అబూదావూద్, తిర్మిజీ) తిరిగి ఈ సూరా చివరి ఆయతులో ఇద్దరు సోదరీమణులకూ మూడవ వంతు భాగం ఇవ్వబడినట్లయితే కుమారులకు అంతకన్నా ఎక్కువ ఇవ్వబడాలి. దీనిని బట్టి ఇద్దరు కుమార్తెలకూ 2/3 వ వంతు భాగం ఖుర్ఆన్ మరియు హదీసుల ద్వారా నిరూపించబడిందని చెప్పగలం. (ఇబ్నెకసీర్) దీనిని బట్టి కూడా తెలిసే విషయం, ఒక కుమార్తెకు సగభాగం అయినప్పుడు రెండు లేక అంతకు మించి కుమార్తెలు వున్నప్పుడు వారి బాగం 2/3 వ వంతు వుండాలి. కొన్ని సందర్భాల్లో ఈ ఆదేశానికి మినహాయింపు వుంది.

(1)హదీసులో వుంది. దైవ ప్రవక్త సల్లం సెలవిచ్చారు. (లావారిస మాతరక్నా సదఖహ్) కాబట్టి దైవ ప్రవక్త (సల్లం) ఆస్తి విభజింపబడదు. (మర్యమ్ సూరా ఆయత్ నెం.6 చూడండి) (2) కావాలని హత్య చేసిన వాడు, తనచే చంపబడిన వాని ఆస్తికి వారసుడు కాజాలడు. ఈ ఆదేశం సున్నత్ ద్వారా నిరూపించబడింది. ఈ విషయంలో ఉమ్మత్ లో ఏకాభిప్రాయం వుంది (3) (లా యరిసల్ ముస్లిమ్ అల్ కాఫిర్) కాఫిర్ (తిరస్కారి) ముస్లిం ఆస్తికి వారసుడు కాజాలడు. కాబట్టి సంతానం కాఫిర్ అయి వుండి ముస్లిం తండ్రి ఆస్తిలో, మరియు కాఫిర్ అయిన తండ్రి, ముస్లిం సంతానపు ఆస్తిలో వారసత్వం కోల్పోతారు. (ఖుర్తుబీ).

## మృతుని సమస్య

అంటే మృతునికి సంతానం ఉన్న పక్షంలో తల్లిదండ్రులిద్దరిలో ప్రతి ఒక్కరికి తర్కాలో ఆరవ భాగం లభిస్తుంది. అయితే అల్లాహ్‌చే నిర్ణయించబడిన హక్కుదారులలో ఇతరులెవరూ లేని పక్షంలో. ఉదాహరణకు మృతునికి ఒక కుమార్తె మరియు తల్లిదండ్రులు ఉన్నట్లయితే తర్కా ఆస్తిని ఆరు సమభాగాలు చెయ్యాలి. 1/2 సగం (మూడు భాగాలు) కుమార్తెకు, ఒక భాగం తల్లికి, మిగతా రెండు భాగాలు తండ్రికి పంచాలి. (ఇబ్నె కసీర్)

(2) మృతుని రెండవ పరిస్థితి : అంటే మృతునికి సంతానం ఎవరూ లేక పోయి, అతడి తల్లీ, దండ్రీ సజీవులయి వుంటే తల్లికి 1/3 వ భాగం లభించాలి. మిగతా 2/3 వ భాగంలో సగం తండ్రికి లభించాలి. ఒక వేళ తల్లిదండ్రులతో పాటు మృతుడు పురుషుడు అయితే భార్యకు, స్త్రీ అయిన పక్షంలో ఆమె భర్త కూడ బ్రతికి వుంటే భర్త వాటా దీని గురించి ఇక ముందు ప్రస్తావన రానున్నది. మొదట తీసి వేసిన తర్వాత మిగిలి వున్న సొమ్ము నుండి తల్లికి 1/3 వ వంతు, తండ్రికి 2/3 వ వంతు లభించాలి.

## (3) మృతుని మూడవ పరిస్థితి :

తల్లిదండ్రుల మూడవ పరిస్థితి వివరించబడుతోంది. అంటే మృతునికి సంతానంఎవరూ లేకుంటే, తల్లిదండ్రులతో పాటు కేవలం సోదరుడే వుంటే (అది తల్లిదండ్రులిద్దరికి పుట్టినవాడూ కావచ్చు లేదా కేవలం తల్లికి లేదా కేవలం తండ్రికి పుట్టినవాడూ కావచ్చు.) తండ్రి బ్రతికివుండగా అతనికి ఎటువంటి భాగమూ లభించదు అయితే ఆ తల్లి భాగం మూడవ వంతు నుండి ఆరవ వంతు అయిపోతుంది.

తల్లితో పాటు తండ్రి తప్ప ఇతర వారసులు ఎవరూ లేకుంటే మిగిలిన వాటా మొత్తం (5/6 వ వంతు) తండ్రికి లభిస్తుంది. ''ఇఖ్వత'' బహువచన పదం అని గుర్తుంచుకోవాలి. మెజారిటీ ఉలేమా దృష్టిలో ఇద్దరు కూడా చేరి వున్నారు.కాబట్టి కేవలం ఒక్క సోదరుడే వుంటే తల్లికిమూడవ వంతు నుండి ఆరవ వంతుకు మార్చలేం. (ఇబ్నె కసీర్)

## <u>వారసత్వం మరియు వీలునామా, అప్పులు తీర్చిన తర్వాతే అమలు చేయాలి.</u>

హజ్రత్ అలీ ఇబ్నె అబీ తాలిబ్ (రజి) సెలవిచ్చారు. మీరు ఖుర్ఆన్‌లో వసియ్యత్ (వీలునామా) ఆదేశాన్ని మొదట చదివారు. అప్పులు తీర్చే విషయం తర్వాత వచ్చింది. అయితే ఒక విషయం గుర్తుంచుకోవాలి. దైవ ప్రవక్త (సల్లం) అప్పును ముందుగా చెల్లింపచేశారు. తర్వాత వీలునామా జారీ చేశారు. (తిర్మిజీ)

ఈ హదీసు దృష్ట్యా పూర్వీకులు తర్వాతి వారు అందరిలో ఈవిషయంలో ఏకాభిప్రాయం ఇలా వుంది. ఖుర్ఆన్‌లో మృతుని అప్పు తీర్చడం గురించి వీలునామా తర్వాత ప్రస్తావించబడినప్పటికీ అప్పు తీర్చడం వీలునామా కన్నా ముఖ్యమయినది. కాబట్టి ముందుగా అప్పు తీర్చెయ్యాలి. ఆ తర్వాత వీలునామాను అమలు పర్చాలి. ఖుర్ఆన్‌లో అల్లాహ్ ప్రయారిటీ ఇచ్చిన వసియ్యత్‌కు ఉలేమాలు అనేక జవాబులు ఇచ్చారు. అంటే అల్లాహ్ సర్వమూ తెలిసిన విజ్ఞాని. మీరు ఏ లాభనష్టాలను ఎరుగరు. మీరు గనక మీ వివేచనతో వారసత్వ పంపకం చేసుకున్నట్లయితే భాగాలను స్వాధీనం చేసుకోవడంలో చిక్కులు వస్తాయి. కనుక అల్లాహ్ ఈ వారసత్వ చట్టాన్ని నిర్దేశించాడు (ఖుర్తుబీ) షా సాహెబ్ వ్రాస్తున్నారు. అంటే ఈ భాగాలలో బుద్ధికి ప్రమేయం లేదు. వీటిని అల్లాహ్ నిర్ణయించాడు. ఆయన అందరికన్నా వివేకవంతుడు. అల్లాహ్ సెలవిస్తున్నాడు. ఓ పురుషులారా! ఆస్తి వదలి మరణించిన మీ స్త్రీల సంతానం లేక పోయినట్లయితే అందులో 1/2 భాగం మీది. వారికి సంతానం ఉన్నట్లయితే మీకు నాలుగో వంతు లభిస్తుంది. వీలునామా మరియు అప్పు తర్వాత ఈ క్రమంలో పంపకం వుంటుంది.

1. మొదట (మృతుని) అప్పు తీర్చాలి. తర్వాత వీలునామా అమలు జరపాలి. ఆ తర్వాత వారసత్వం పంచాలి. దీని విషయాలలో ఉమ్మత్‌లోని ఉలేమాల ఏకాభిప్రాయం వున్న సమస్య ఇది. మనుమలు కూడ ఈ ఆదేశంలో కుమారుల కోవకే వస్తారు. ఇంకా వారి సంతానం వంశ పరంపర విషయంలో ఇదే ఆదేశం అంటే వారు ఉన్నప్పుడు భర్తకు నాలుగోవంతు లభిస్తుంది.

భార్య రెండవ పరిస్థితి.

ఇది రెండవ పరిస్థితి. భార్య ఒకర్తె అయినా ఎక్కువ మంది అయినా అందరూ నాలుగవ లేదా ఎనిమిదవ భాగంలో వాటాదారులు. ఈ విషయంలో ఉలేమాలలో ఏకాభిప్రాయం వుంది. (ఖుర్తుబీ ఇబ్నెకసీర్)

కలాల అంటే.

ఒక పురుషుడు లేక స్త్రీ మరణిస్తే వారి తండ్రి మరియు సంతానం లేకుంటే వారి వారసులను కలాలా అంటారు. కలాలాకు ఇదే నిర్వచనం హజ్రత్ అబూబకర్ (రజి) హజ్రత్ ఉమర్ (రజి), హజ్రత్ అలీ (రజి) ఇచ్చారు. (షూకానీ)

<u>సోదరులు, సోదరీమణులు 3 రకాలు.</u>

(1) అయ్‌నీ అంటే ఒకే తల్లి తండ్రికి పుట్టిన వారు.

2) అల్లాతీ - అంటే కేవలం తండ్రి తరపున (3) అఖ్‌యాఫీ అంటే కేవలం తల్లి తరపున - ఇక్కడ ఇక్కడ అఖ్‌యాఫీ కేవలం తల్లి తరపున సాదరుడు, సోదరి అన్న భావం ఏకాభిప్రాయం గలది. (ఇబ్నె కసీర్) ఇంకా వారిలో ప్రతి ఒక్కరికీ సమాన భాగం వుంటుంది. అంటే పురుషునికి స్త్రీపై ఆధిక్యత లేదు. ఆయతులో ''షురకా - ఫిస్సులుస'' (1/3 వ వంతులో అందరూ చేరి వున్నారు) అన్న దానిని బట్టి తెలుస్తోంది. దీని

ప్రకారమే హజ్రత్ ఉమర్ (రజి) తీర్పు చెప్పారు. ఇటువంటి తీర్పు కేవలం ఇజ్తె హాద్ (వివేచన) ద్వారా సాధ్యం కాదన్నది సుస్పష్టం. (ఇబ్నెకసీర్) ఒకే తల్లి వలన సోదరులు నాలుగు ఆదేశాలలో ఇతర వారసులకన్నా భిన్నమైన వారు (1) వీరు కేవలం మాతృ సంబంధం కారణంగానే వారసత్వం పొందుతారు. (2) వారి స్త్రీ, పురుషులకు సమాన వాటా ఇవ్వబడుతుంది. (3) వారు మృతునికి కలాలా (మృతునికి తండ్రి, సంతానం లేని పక్షంలో) అయిన పక్షంలో నే వాటా లభిస్తుంది. (4) వారు సంఖ్యలో ఎంత మంది వున్నప్పటికీ వారి వాటా మూడవ వంతు కన్నా ఎక్కువ లభించదు. ఉదాహరణకు మృతురాలి భర్త, తల్లి, ఇద్దరు తల్లి తరపు సోదరులు, ఇద్దరు ఒకే తల్లితండ్రులకు పుట్టిన సోదరులు వుంటే విద్యావేత్తల దృష్టిలో భర్తకు సగం, తల్లికి 1/6 మిగత 1/3 వంతులో ఒకే తల్లికి పుట్టిన సోదరులలో పాటు, ఒకే తల్లితండ్రులకు పుట్టిన (అయ్‌నీ) సోదరులు చేరి వున్నారు.

హజ్రత్ ఉమర్ (రజి) ఇటువంటి ఒక కేసులో ఇదే తీర్పు నిచ్చారు. సహబాలలో హజ్రత్ ఉస్మాన్ (రజి) ఇబ్నె మసూద్ (రజి), ఇబ్నె అబ్బాస్ మరియు జైద్ బిన్ సాబిత్ (రజి) ఉన్నారు.

గైర్‌మజార్ : దీనికి వీలునామా మరియు అప్పు రెండింటితోనూ సంబంధం వుంది. వీలునామాలో నష్టం కలిగించడం, ఒకటేమో మూడవ వంతుకు మించి వీలునామా రాయడం. ఇటువంటి పరిస్థితిలో మూడవ వంతుకు మించిన వసియ్యత్ (వీలునామా) అసలు పర్చబడదు. రెండో పరిస్థితి, ఎవరైనా వారసుడికి మరింత రాయితీతో ఎక్కువ ఆస్తిని ఇప్పించడం, దీని వల్ల వారసులందరూ సంతోషంగా దానిని అంగీకరిస్తారని నమ్మలేం. ఇంకా అప్పులో నష్టం కలిగించడం అంటే కేవలం వారసుల హక్కును కాల రాసేందుకు మృతుడు వాస్తవంగా తన పై లేని అప్పును తన బాధ్యతగా ఖరారు చేయడం. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) ఉల్లేఖించారు. వసియ్యత్‌లో నష్టం కలిగించడం కబీరా గునాహ్ (పెద్దపాపం) ముస్నద్ అహ్మద్‌లో హజ్రత్ అబూ హురైరా (రజి) ఉల్లేఖనంలో వుంది. ఒక మనిషి డెబ్బయి ఏళ్ల వరకూ పుణ్యకార్యాలు చేస్తు వున్నాడు. కాని చనిపోయే ముందు వసియ్యత్ (వీలునామా)లో జులుం చేసినట్లయితే నరకానికి వెళతాడు. (ఇబ్నెకసీర్, ఖుర్తుబీ)

మరొకడు డెబ్బయి ఏళ్ళ వరకూ దుష్కార్యాలు చేస్తూ వున్నాడు. కాని వసియ్యత్ చేసేటప్పుడు న్యాయం చేస్తాడు. అతడి జీవితం అతడి సత్కార్యంతో ముగుస్తుంది. స్వర్గానికి అర్హుడవుతాడు. కావాలంటే తిల్‌క హుదూదుల్లాహ్ (ఇవి అల్లాహ్ నిర్ణయించిన హద్దులు) చదవండని హజ్రత్ అబూహురైరా (రజి) పలికారు.

<u>హద్దులు దాటి గెంతేవాడు నరకవాసి</u>

ఆయత్ నెం. 14 - అంటే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త విధించిన హద్దులను మీరే వాడిని, హద్దులు దాటి ముందుకు పోవాలనుకున్న వాడిని అల్లాహ్ శాశ్వతంగా నరకానికి ఈడుస్తాడు. అప్పుడు తీవ్ర అవమానంతో కూడిన శిక్ష విధించబడుతుంది. ఎవరైనా (స్త్రీ గానీ పురుషుడు గానీ) అరవయి ఏళ్ళ వరకూ దైవ విధేయతలో నిమగ్నులయి వుండి, చని పోయేటపుడు వసియ్యత్‌లో వారసులకు నష్టం కలిగించేవారు అయితే అటువంటి వారికి నరకం వాజిబ్ (తప్పనిసరి) అయిపోతుంది.

తిరిగి అబూహురైరా ఈ ఆయత్ చదివి విన్పించారు. (ఇబ్నుమాజ) (దివ్య ఖుర్ ఆన్, హజ్రత్‌షా రఫీవుద్దీన్ దెహెల్వీ- నవాబ్ వహీదుజ్జమా ఖాన్, హైదరాబాద్)

15-21 ఆయతుల అనువాదం :

మీ స్త్రీలలో వ్యభిచారానికి పాల్పడినవారు ఉన్నట్లయితే అందుకు మీలోని నలుగురి సాక్ష్యం తీసుకోండి. వారు గనక సాక్ష్యం యిచ్చినట్లయితే అటువంటి స్త్రీలను వారికి మరణం వచ్చే వరకూ లేదా వారి కోసం మరేదైనా మార్గం లభించే వరకూ వారిని యిళ్ళల్లో బందీలుగా చెయ్యండి. (15) మీలో వ్యభిచరించిన స్త్రీ, పురుషులను బాధించండి. వారు గనక తౌబా (పశ్చాత్తాపం) వ్యక్తం చేసినట్లయితే ఏక తమను సంస్కరించుకుంటే వారిని వారి మానాన వదిలేయండి. నిశ్చయంగాఅల్లాహ్ తౌబా స్వీకరించేవాడు ( 16) అజ్ఞానం వలన ఏదయిన చెడ్డపని చేసి వెంటనే తౌబా చేసే వారి తౌబా (పశ్చాత్తాప ప్రకటన) నే అల్లాహ్ స్వీకరిస్తాడు. ఇటువంటి వారి తౌబానే అల్లాహ్ స్వీకరిస్తాడు. అల్లాహ్ సమస్తమూ ఎరిగినవాడు, వివేకం గలవాడు (17) చెడు పనులు చేస్తూ పోతూ వుండేవారు, చివరికి మరణం వారిని సమీపించినప్పుడు, నేను ఇప్పుడు తౌబా చేస్తున్నాను'' అనేవారి కోసం తౌబా లేనే లేదు. ఇంకా కుఫ్ర్ స్థితిలోనే మరణించే వారికి తౌబా లేనే లేదు. ఇటువంటి వారి కోసంవేము హృదయ విదారకమయిన శిక్షను సిద్ధంగా వుంచాము. (18) విశ్వాసులారా! మీరు బలవంతంగా స్త్రీలకువారసులు కావడం ధర్మ సమ్మతం కాదు. ఇంకా మీరు వారికి చెల్లించిన మహారం హక్కులో కొంత భాగం కాజేయాలని వారిని ఆపి వుంచకండి. వారు బహిరంగంగా సిగ్గుమాలిన పనికి పాల్పడితేతప్ప. వారితో మంచి పద్ధతిలో జీవితం గడపండి. వారు మీకు నచ్చక పోవచ్చు. మీకుఒక విషయం సహించరానిది కావచ్చు. కానిఅల్లాహ్ ఆమెలో అనేక సుగుణాలు పెట్టి వుండవుంవచ్చు. (19) మీరు ఒక భార్య స్థానంలోమరొక భార్యను తెచ్చుకోగోరితే, మీరు (మొదటి భార్యకు) అపార ఖజానాను ఇచ్చి వున్నా సరే, అందులో నుండి ఏమీ వాపసు తీసుకోకండి. మీరు ఆమెపై అపవాదు వేసి, స్పష్టమయిన పాపానికి ఒడిగట్టి ఆమె నుండి సొమ్మును తీసుకోగోరుతున్నారా ? (20) మీరు పరస్పరం ఒకరి వల్ల మరొకరు ఆనందాన్ని అనుభవించి వుండగా, ఆమె మీ నుండి పక్కా వాగ్దానం తీసుకుని వుండగా, మీరు ఎలా తీసుకోగలరు ? (21)

وَالّٰتِىْ يَاْتِيْنَ الْفَاحِشَةَ مِنْ نِّسَآئِكُمْ فَاسْتَشْهِدُوْا
عَلَيْهِنَّ اَرْبَعَةً مِّنْكُمْ ۚ فَاِنْ شَهِدُوْا فَاَمْسِكُوْهُنَّ
فِى الْبُيُوْتِ حَتّٰى يَتَوَفّٰىهُنَّ الْمَوْتُ اَوْ يَجْعَلَ اللّٰهُ
لَهُنَّ سَبِيْلًا ﴿۱۵﴾ وَالَّذٰنِ يَاْتِيٰنِهَا مِنْكُمْ فَاٰذُوْهُمَا ۚ
فَاِنْ تَابَا وَاَصْلَحَا فَاَعْرِضُوْا عَنْهُمَا ۚ اِنَّ اللّٰهَ
كَانَ تَوَّابًا رَّحِيْمًا ﴿۱٦﴾ اِنَّمَا التَّوْبَةُ عَلَى اللّٰهِ لِلَّذِيْنَ
يَعْمَلُوْنَ السُّوْٓءَ بِجَهَالَةٍ ثُمَّ يَتُوْبُوْنَ مِنْ قَرِيْبٍ
فَاُولٰٓئِكَ يَتُوْبُ اللّٰهُ عَلَيْهِمْ ۚ وَكَانَ اللّٰهُ
عَلِيْمًا حَكِيْمًا ﴿۱۷﴾ وَلَيْسَتِ التَّوْبَةُ لِلَّذِيْنَ يَعْمَلُوْنَ
السَّيِّاٰتِ ۚ حَتّٰٓى اِذَا حَضَرَ اَحَدَهُمُ الْمَوْتُ قَالَ
اِنِّىْ تُبْتُ الْـٰٔنَ وَلَا الَّذِيْنَ يَمُوْتُوْنَ وَهُمْ كُفَّارٌ ۚ
اُولٰٓئِكَ اَعْتَدْنَا لَهُمْ عَذَابًا اَلِيْمًا ﴿۱۸﴾ يٰٓاَيُّهَا
الَّذِيْنَ اٰمَنُوْا لَا يَحِلُّ لَكُمْ اَنْ تَرِثُوا النِّسَآءَ
كَرْهًا ۚ وَلَا تَعْضُلُوْهُنَّ لِتَذْهَبُوْا بِبَعْضِ مَآ
اٰتَيْتُمُوْهُنَّ اِلَّآ اَنْ يَّاْتِيْنَ بِفَاحِشَةٍ مُّبَيِّنَةٍ ۚ
وَعَاشِرُوْهُنَّ بِالْمَعْرُوْفِ ۚ فَاِنْ كَرِهْتُمُوْهُنَّ
فَعَسٰٓى اَنْ تَكْرَهُوْا شَيْـًٔا وَّيَجْعَلَ اللّٰهُ فِيْهِ خَيْرًا
كَثِيْرًا ﴿۱۹﴾ وَاِنْ اَرَدْتُّمُ اسْتِبْدَالَ زَوْجٍ مَّكَانَ
زَوْجٍ ۙ وَّاٰتَيْتُمْ اِحْدٰىهُنَّ قِنْطَارًا فَلَا تَاْخُذُوْا مِنْهُ
شَيْـًٔا ۚ اَتَاْخُذُوْنَهٗ بُهْتَانًا وَّاِثْمًا مُّبِيْنًا ﴿۲۰﴾ وَكَيْفَ
تَاْخُذُوْنَهٗ وَقَدْ اَفْضٰى بَعْضُكُمْ اِلٰى بَعْضٍ وَّ
اَخَذْنَ مِنْكُمْ مِّيْثَاقًا غَلِيْظًا ﴿۲۱﴾

ఆయతుల సంబంధం : మునపటి ఆయతులలో స్త్రీ పురుషుల నికాహ్ మరియు వారసత్వపు ఆస్తి గురించి వివరించబడింది. ఈ ఆయతులలో వారు హరాం కార్యానికి ఒడిగడితే అందుకు శిక్షను గురించి వివరించబడుతోంది. ఆ తర్వాత స్త్రీల పట్ల దౌర్జన్యకరంగా ప్రవర్తించడాన్ని వారించబడింది. ఆమె మహరును చెల్లించక పోవడం, ఆమె పట్ల అమానుషంగా ప్రవర్తించడం వగైరా.

15-21 ఆయతుల వివరణ :

15-16 ఆయతుల వివరణ వారసులకు ఆదేశాలను వివరించిన తర్వాతఅల్లాహ్ స్త్రీలకు సంబంధించి మరికొన్ని ఆదేశాలనువివరించాడు. ఇబ్నె జరీర్ వగైరా చెప్పారు. ఇస్లాం ఆరంభకాలంలో వివాహితస్త్రీలు వ్యభిచారానికి పాల్పడితే, నలుగురు పురుషుల సాక్ష్యం వలన నేరంరుజువు అవుతే ఆమెను ఇంట్లోనే బంధించి వుంచేవారు. ఆమెకు చావు వచ్చేవరకు ఇంటి బయటకు రానిచ్చే వారు కాదు. ఇంకా వ్యాఖ్యాతలయినఉలేమా (విద్వాంసులు వ్రాశారు. వ్యభిచరించిన పురుషుల పట్ల కూడా ఇలాగే వ్యవహరించడం జరిగేది. ఆ తర్వాత అవివాహితలయిన వారు వ్యభిచరిస్తే కొరడాదెబ్బలు, వివాహితులు వ్యభిచరిస్తే రాళ్ళతో కొట్టి చంపే ఆదేశం వచ్చాక ఈ ఆదేశం రద్దు అయిపోయింది. ఇమామ్ అహ్మద్, ముస్లిం, ఇంకాఅస్హాబెసునన్ ఉబాద బిన్ సామిత్ (రజి) నుండి ఉల్లేఖించిన దానిప్రకారం. దైవ ప్రవక్త (సల్లం)పై వహీ (దైవవాణి) అవతరించింది. వహీ పూర్తి అయి ఆయన (సల్లం) శాంతించిన తర్వాత అన్నారు.'' నా ఆదేశం వినండి వ్యభిచరించినస్త్రీల కోసం అల్లాహ్ మార్గం చూపాడు. వ్యభిచారానికి పాల్పడిన స్త్రీ అయినా పురుషుడయినా వివాహితులు అయితే రాళ్ళలో కొట్టి చంపాలి. అవివాహితులు అయితే వంద కొరడా దెబ్బలతో పాటు ఒక సంవత్సర కాలానికి నగర బహిష్కారం చేయాలి.'' అందుచేత దైవ ప్రవక్త (సల్లం) మా ఇజ్ అస్లమీ, గామదియా స్త్రీని మరియు యూదులను కేవలం రాళ్ళతో కొట్టి చంపించారు. వారికి కొరడా దెబ్బలు కొట్టలేదు.

16- ఇస్లాం ఆరంభకాలంలో వ్యభిచారానికి పాల్పడిన (పురుషుడయినా స్త్రీ అయినా) అవివాహితులుఅయితే వారివిషయంలో ఆదేశం ఇలా వుండేది. వారిని నానా మాటలు అనడం, అవమాన పర్చడం, దెబ్బలుకొట్టడం కూడా జరిగేది. తద్వారా వారు పశ్చాత్తాపులు కావాలని, వారు తౌబా చేసి, తమను సంస్కరించుకుంటే మౌనం వహించబడేది. దెబ్బలు కొట్టడం ఆపివేయబడేది. కారణమేమంటే పాపం తర్వాత పశ్చాత్తాప పడిన వాడు, పాపం చేయని వాడిలా అయిపోతాడు. నూర్ సూరా 2 వ ఆయత్, '' అజ్జాని యదు వజ్జానీ ఫజ్లిదూ కుల్ల వాహిదతిమ్మిన్ హుమా మి అత జిల్ దతి'' వ్యభిచరించిన పురుషుడు మరియువ్యభిచరించిన స్త్రీకి వందేసి కొరడా దెబ్బలు కొట్టండి'' అని అవతరించినప్పుడు ఈ ఆదేశం కూడా మునుపటి ఆదేశంలాగే రద్దు అయిపోయింది.మెజారిటీ అభిప్రాయంలో కొరడా దెబ్బలు కొట్టాలన్న ఆదేశం మిగిలి వుంది. (తయసీరుర్రహ్మాన్ లిబయానుల్ ఖుర్ఆన్, సూరయె నిసా, భాగం 4)

(18) ఎవరి తౌబా స్వీకరించబడుతుంది ?

అజ్ఞానంవలన (తెలియక) తప్పు చేసి వెంటనే తౌబా చేసిన వాని తౌబా అంగీకరించబడుతుంది. అతనికి మరణదూత కన్పించినప్పటికీ గొంతు గుర గుర లాడక మునుపే తౌబా చేస్తే అతని తౌబా అంగీకరించబడుతుంది. ఇది కూడ చెప్పబడింది. పొరపాటున లేదా ఎరిగి వుండీ పాపం చేసిన వాడు పాపం నుండి వైదొలగనంత వరకూ మూఢుడే. కారుణ్యమూర్తి సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు''. దాసుని తౌబా గుర గుర (గురక) కు ముందేఅల్లాహ్ అంగీకరిస్తాడు.'' (ఇబ్నెమాజ).

తౌబా స్వీకారానికి ఆఖరు సమయం :

ఇబ్నె ఉమర్ (రజి) : ''నేనుదైవ ప్రవక్త (సల్లం) నుండి విన్నాను. ఆయన సల్లం సెలవిచ్చారు.'' మరణానికి ఒకనెల ముందు తౌబా చేసిన విశ్వాసి తౌబా అంగీకరించబడుతుంది. అల్లాహ్ అంతకన్నా తక్కువ వ్యవధిలో కూడా తౌబానుఅంగీకరిస్తాడు. అంటే సక్రాత్(మరణావస్థ) సమయానికి ఒక రోజు ముందు లేదా ఒక గంటముందు కూడ తౌబా చేసుకుంటే తౌబా అంగీకరించబడుతుంది. అల్లాహ్‌కు దాసుని చిత్తశుద్ధి బాగా తెలుసు(ఇబ్నెమర్ద్ వియు)

ఈ హదీసుల ద్వారా నిండు మనస్సుతో అల్లాహ్‌ను క్షమాపణ కోరిన వాడి, అల్లాహ్ ఎదుటకు వచ్చి పశ్చాత్తాపం వెలిబుచ్చిన వాడికి, అప్పటి వరకు తన జీవితం పై ఆశాభావం మిగిలి వున్నప్పుడు తౌబా చేస్తే అల్లాహ్ అతడి తౌబాను తప్పక అంగీకరిస్తాడు. కాని జీవితం పట్ల ఆశ వదలుకున్న వాడు, మరణిస్తాడని నమ్మకం కుదిరినప్పుడు మరణదూత (మలికుల్ మౌత్) ను కళ్ళారా చూసుకున్నప్పుడు, శ్వాస ఆగిఆగి ఆడుతున్నప్పుడు, ప్రాణం లాగబడి గొంతు వరకూ వచ్చి గురక మొదలయి శ్వాస ఆగినప్పుడు తౌబా అంగీకారయోగ్యం. కాదు ఇప్పుడు బాగా ఆలస్యం అయిపోయింది. విముక్తి వేళ, దాటి పోయింది. ఫలమ్మారఅవ్‌బ-సనా (మోమీన్ 40-84, 85) అతడు మా శిక్షను చూసుకున్నప్పుడు, '' మా ఆరాధ్యుడు ఒక్కడే, మేము బూటకపు దేవుళ్ళందరినీ విడిచి పెట్టాము) అని అనసాగాడు.

ఎవరి తౌబా నమ్మదగ్గది కాదు ?

తిరిగి సెలవిచ్చారు. : ముష్రికులు (బహు దైవారాధకులు) కాఫిర్లు (తిరస్కారులు) తౌబా చేస్తే అది నమ్మదగ్గది కాదు. వారు షిర్క్‌లో, కుఫ్ర్‌లో మరణించినట్లయితే ఇక వారు పశ్చాత్తాప పడి ప్రయోజనంఏముంది ? ఇక వీరు శిక్ష నుండి విముక్తి పొందటానికి భూమి అంత బంగారాన్ని యిచ్చినా అది తిరస్కరించబడుతుంది. ఇబ్నెఅబ్బాస్ (రజి) వగైరా - ఈ ఆయతు ముష్రికుల విషయంలో అవతరించింది. కారుణ్యమూర్తి (సల్లం) సెలవిచ్చారు. అల్లాహ్ తెర అడ్డం పడనంతవరకూ దాసుని తౌబా అంగీకరిస్తాడు. లేక అతడ్ని క్షమించి వేస్తాడు.'' తెర అడ్డం పడటం అంటే ఏమిటి అని అడగబడినప్పుడు సెలవిచ్చారు. ''షిర్క్ కు పాల్పడి వున్నప్పుడు ప్రాణాలు పోవడం''. అందు వల్లనే చెప్పబడింది. మేము వారి కోసం కఠినమయిన బాధాకరమయిన, శాశ్వతంగా వుండే శిక్షను సిద్ధం చేసి వుంచాము.'' (అల్‌ఫజ్‌లుల్ కబీర్ 322 సంపుటి 1)

ఆయత్ - 19

అజ్ఞానకాలంలోని అరబ్బులు స్త్రీల పట్ల ఎన్నో అన్యాయాలు చేశారు. అందులో ఒక అన్యాయం, ఎవరయినా వ్యక్తి చనిపోతే వారసులు అతని ఆస్తి పాస్తులను పంచుకున్న విధంగానే చనిపోయిన వాని భార్యలను కూడ పంచుకుని వారిని అనుభవించేవారు. ఇంకా స్త్రీలను తమ మహరు వదలుకునేలా, లేక వారి వద్ద నున్న స్థిర చరాస్తులను పురుషుల హస్తగతం చేసేలా పలు విధాలా బలవంత పెట్టేవారు. ఇక్కడ ఇలాంటి అన్ని రకాల అన్యాయాల నుండి నిరోధించడం జరిగింది. మీ సమాజం స్త్రీల పట్ల వ్యవహరణలో సత్కార్యం, న్యాయాలపై ఆధారపడి వుండాలి. అంతే కాని స్వార్థం, కామం చేతికి పగ్గాలు అందించకూడదు. ఏదైనా కారణం చేత భార్య నచ్చక పోతే వెంటనే ఆమెను వదలి మరొకామెను పెళ్ళి చేసుకోవడం వంటి నిగ్రహం లేని, అదుపులో వుంచుకోలేని స్వభావం ఎన్నటికీ సామాజిక గౌరవం పొందజాలదు. ఏ కారణం చేతనయినా భార్య నీకు నచ్చనప్పుడు సహనం, ఓర్పులతో పని చేయాలి. ఒక విషయం మీకు నచ్చక పోవచ్చు. కాని అందులోనే మీకు మేలు, గౌరవం ఉండవచ్చు. (తర్జుమానుల్ ఖుర్‌ఆన్, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్).

## సమాజ సౌందర్యం

సమాజ సౌందర్యం గురించి చెబుతూ భార్యలతో సమాజ సౌందర్యం పెంపొందించుకోమని చెప్పబడింది. ఇంకా వారితో మంచిగా వ్యవహరించండి, మార్దవంతో ప్రేమానురాగాలతో వ్యవహరించండి. మీరు మీ భార్యలను అలంకరించుకోవడం చూడ దల్చుకున్న విధంగా మీ పరిస్థితిని వీలయినంతగా చక్కబరచుకోండి. సెలవియ్యబడింది. వలహున్న మిస్‌లుల్లజి అలైహిన్న బిల్ మారూఫ్ (బఖర 2-228) అంటే స్త్రీలపై మీ హక్కులున్నట్లే, మీ స్త్రీల హక్కులూ మీ పై ఉన్నాయి. కారుణ్యమూర్తి (సల్లం) సెలవిచ్చారు. మీ భార్యలకు మంచివాడయిన వాడే, మీలో మంచివాడు, నేను నా భార్యలకు మంచివాణ్ణి'' ఆయన (సల్లం) తమ పవిత్ర సతీమణుల పట్ల ఎనలేని ప్రేమానురాగాలతో, నేర్పుగా, సద్బుద్ధితో నవ్వు ముఖంతో వ్యవహరించేవారు. వారితో తియ్యని కబుర్లు చెప్పేవారు. వారి మనసులలో మాలిన్యం రానిచ్చేవారు కాదు. వారి అన్న పానాదులు విషయం లో సంకుచిత ధోరణి అవలంబించే వారు కాదు. ఎంతో ఉదారంగా వారి ఖర్చులకు ఇచ్చేవారు. వారితో ఎంత మధురంగా సంభాషించే వారంటే, వారు చిరునవ్వులు చిందించేవారు. ఒకసారి ఆయన (సల్లం) హజ్రత్ ఆయిషా (రజి) తో పరుగు పందెం జరిగినప్పుడు హజ్రత్ ఆయిషా (రజి) ఆ పరుగులో ఆయన (సల్లం) ను దాటి పోయారు. తరువాత కొంత కాలానికి మర్కొసారి పరుగు పోటీ జరిగి అందులో ఆయన (సల్లం) ఆమెను దాటి పోయారు. ''దానికి ఇది ప్రతీకారం'' అన్నారు. తద్వారా ఆయన ఉద్దేశ్యం సిద్దిఖా (రజి) ను సంతోషపెట్టడం, ఆమె హృదయాన్ని ఉల్లాసపరచడం. ఆయన (సల్లం) ఏ పవిత్ర సతీమణి (విశ్వాసుల మాత) దగ్గర రాత్రి గడిపే వారో అక్కడ మిగిలిన సతీమణులందరూ సమావేశమయ్యేవారు. అందరూ కలిసి కబుర్లు చెప్పుకునేవారు.

ఒక్కోసారి కారుణ్యమూర్తి సల్లం అందరితో కలిసి భోంచేశేవారు. తరువాత విశ్వాసుల మాతలందరు తమ తమ ఇళ్ళకు మరలేవారు. ఆయన సల్లం ఆరోజు ఏ భార్య వంతు అయితే ఆ భార్య ఇంట్లో గడిపేవారు. ఆయన (సల్లం) తన భార్యతో ఒకే దుప్పటిపై పరుండేవారు. కుర్తా విడిచి, లుంగీ కట్టుకునే వారు. అవాజ్య ప్రేమానురాగాలతో తన భార్యలతో జీవితం గడిపేవారు. ఆయన (సల్లం) ప్రతి పనిలోనూ ముస్లింలకు ఉత్తమ ఆదర్శప్రాయులు. అందువలన ముస్లింలు కూడ సుందర సమాజం కోసం పూర్తి ప్రయత్నం చెయ్యాలి. ఎందుకంటే, అల్లాహ్ సెలవిచ్చి వున్నాడు'' ప్రవక్త అనుసరణలోనే మీ శ్రేయస్సు వుంది'' తిరిగి ఆదేశించబడింది. మనస్సు కోరకపోయినప్పటికీ స్త్రీల పట్ల సుందర సామాజికత నెలకొల్పడం, ఒక గొప్ప మేలుకు ఆగమన సూచిక, బహుశా సత్సంతానం కలుగవచ్చు. అల్లాహ్ వారి ద్వారా అపార శ్రేయస్సును ప్రసాదించవచ్చు.

కారుణ్యమూర్తి (సల్లం) సెలవిచ్చారు. ముస్లిం పురుషుడు ముస్లిం భార్యను విడిచి పెట్టకూడదు. ఆమె లోని ఒక అలవాటుకు అయిష్టపడినా ఇతర అలవాట్లకు సంతోషించనూ వచ్చు.

<u>ఆయత్ నెం. 20</u> ఎవరైనా తన భార్యను వదలి మరో స్త్రీని నిఖాహ్ చేసుకో దలిస్తే ఆమెకు యిచ్చిన మహరు నుండి ఏమీ తిరిగి తీసుకోకూడదు. అతడు మహరుగా అపార ధనరాశిని ఇచ్చి వున్నా సరే. అంటే అత్యధికంగా మహరునం నిర్ణయించుకోవడమూ సబబే అని తెలుస్తోంది. అయితే మహరును చెల్లించడం తప్పని సరి.

<u>ఆయత్ 21</u>

అంటే నీవు ఆమెతో లబ్ధి పొందావు కనుకనూ, శారీరక సంబంధం కూడ ఏర్పడింది కనుక ఇప్పుడు మహరు వాపసు తీసుకోవడం సబబు కాదు. లఆన్ గురించి హదీసుల్లో వుంది.

ఆయున సల్లం సెలవిచ్చారు. ''మీలో ఎవరో ఒకరు తప్పకుండా అబద్ధాల కోరులు. ఇప్పటికయినా ఎవరయినా తౌబా చేసుకోదలిస్తే చేసుకోవాలి'' పురుషుడు అన్నాడు. ''నేను ఆమెకు మహరుగా ఇచ్చిన సొమ్ము గురించి ఆదేశం ఏముంది ?'' ఆయున సల్లం చెప్పారు. ''దానికి ప్రతిఫలంగానే కదా ఈమె నీకు హలాల్ అయ్యింది. ఈమె పై తప్పుడు ఆరోపణ వుంటే అదీ ఇంకా దూరపు విషయం'' తిరిగి అన్నారు, ''నికాహ్ ఎంతో దృఢమయిన వాగ్దానం. అందులో నీవు బంధింపబడివున్నావు.'' ఇంకా చెప్పారు. ''స్త్రీల పట్ల చక్కని రీతిలో వ్యవహరించు'' (అల్ ఫజ్‌లుల్ కబీర్, ముక్తసర్ తఫ్సీర్ ఇబ్నె కసీర్)

<u>22-23 - ఆయత్‌ల అనువాదం</u>

وَلَا تَنكِحُوا
مَا نَكَحَ آبَاؤُكُم مِّنَ النِّسَاءِ إِلَّا مَا قَدْ سَلَفَ ۚ
إِنَّهُ كَانَ فَاحِشَةً وَمَقْتًا وَسَاءَ سَبِيلًا ﴿٢٢﴾
حُرِّمَتْ عَلَيْكُمْ أُمَّهَاتُكُمْ وَبَنَاتُكُمْ وَأَخَوَاتُكُمْ وَ
عَمَّاتُكُمْ وَخَالَاتُكُمْ وَبَنَاتُ الْأَخِ وَبَنَاتُ الْأُخْتِ وَ
أُمَّهَاتُكُمُ اللَّاتِي أَرْضَعْنَكُمْ وَأَخَوَاتُكُم مِّنَ الرَّضَاعَةِ
وَأُمَّهَاتُ نِسَائِكُمْ وَرَبَائِبُكُمُ اللَّاتِي فِي حُجُورِكُم
مِّن نِّسَائِكُمُ اللَّاتِي دَخَلْتُم بِهِنَّ فَإِن لَّمْ تَكُونُوا
دَخَلْتُم بِهِنَّ فَلَا جُنَاحَ عَلَيْكُمْ وَحَلَائِلُ أَبْنَائِكُمُ
الَّذِينَ مِنْ أَصْلَابِكُمْ وَأَن تَجْمَعُوا بَيْنَ الْأُخْتَيْنِ
إِلَّا مَا قَدْ سَلَفَ ۗ إِنَّ اللَّهَ كَانَ غَفُورًا رَّحِيمًا ﴿٢٣﴾

మీ తండ్రి నికాహ్ చేసుకున్న స్త్రీలను మీరు నికాహ్ చేసుకోకండి. ఇంతకు పూర్వం జరిగిందేదో జరిగిపోయింది. ఇది గొప్ప సిగ్గుమాలిన, అసహ్యమయిన పని, బహు చెడ్డ మార్గం (22) మీ పై హరాం (నిషేధం) చేయుబడ్డారు. మీ తల్లులు, మీ కుమార్తెలు, మీ సోదరీమణులు, మీ పిన్నిలు, మీ అత్తలు, మేనకోడళ్ళు ఇంకా మీకు పాలు త్రాపించిన మీ తల్లులు మరియు మీతో (క్షీర సంబంధం గల) సోదరీమణులు (ఎవరి పాలు మీరు త్రాగారో ఆమె కుమార్తెలు) మీ భార్యల తల్లులు, ఇంకా మీ ఒడిలో పోషింపబడుతున్న, మీ భార్యల కుమార్తెలు. అయితే మీరు పెళ్ళి చేసుకొని వుండి ఇంకా శారీరక సంబంధం ఏర్పడక పోయినట్లయితే (వారిని వదలి వారి కుమార్తెలను చేసుకోవడం) పాపం కాదు. మీకు పుట్టిన కుమారుల భార్యలు కూడా మీకు హరాం. ఇంకా ఇద్దరు సోదరీమణులను నికాహ్‌తో చేర్చడం కూడా. ఇంతకు పూర్వం జరిగిందేదో జరిగిపోయింది. నిశ్చయంగా అల్లాహ్ అమితంగా క్షమించేవాడూ, కరుణించేవాడూను. (23)

<u>ఆయతుల సంబంధం</u> : మునుపటి ఆయతులలో అల్లాహ్ స్త్రీల పట్ల, సద్ వ్యవహరణ చేయాలని ఆదేశించాడు. దాని తర్వాత ఎవరితో నికాహ్ హరాం అవుతుందో ఆ స్త్రీల ప్రస్తావన వుంది. తల్లి, కూతురు, పిన్ని మేనత్త వగైరా.

అజ్ఞాన కాలపు ఆచారం ప్రకారం కుమారుడు తండ్రి మరణానంతరం తన తండ్రి మారు పెళ్ళాన్ని (సవతి తల్లిని) పెళ్ళాడటం ధర్మ సమ్మతంగా భావించబడేది. అందువలన ఖైస్ బిన్ అస్లమ్ తన తండ్రి మరణించిన తర్వాత తన సవతి తల్లిని వివాహమాడగోరినప్పుడు ఈ ఆయత్ అవతరించింది. అలా చేసుకోవడం హరాం అని గట్టిగా పేర్కొన్నది. (ఇబ్నె కసీర్)

ఇలా వివాహం చేసుకునేవాడు వధించదగ్గవాడని హదీసు ద్వారా రుజువుపర్చబడింది. (ముస్నద్ అహ్మద్) ఖుర్ఆన్, పధ్నాలుగు సంబంధాలను హరామ్ గా పేర్కొంది అందులో ఏడు వంశపారంపర్య

సంబంధాలు హరాం అని తెలుపబడ్డాయి. తల్లితో పాటు అమ్మమ్మ, నాయనమ్మ కూడ హరాం జాబితాలో వున్నారు. కూతురుతో పాటు కూతురి కూతురు, కుమారుని కూతురు (మనుమరాళ్ళు) కూడ హరాంలో చేరి వున్నారు. సోదరి, అంటే ఆమె స్వంత సోదరి అయినా, తల్లి ద్వారా సోదరి అయినా, తండ్రి ద్వారా సోదరి అయినా ఎవరయినా హరామ్‌యే. ఇంకా అత్త (తండ్రి చెల్లెలు) తో పాటు తాత (తండ్రికి తండ్రి) చెల్లెలు కూడ చేరి వుంది. ఇంకా పిన్ని తో పాటు తల్లి, నాయనమ్మ, అమ్మమ్మ మరియు వీరందరి సోదరీమణులు చేరి వున్నారు. సోదరుడి కుమార్తె, సోదరి కుమార్తె తో పాటు మనుమరాళ్ళు (కూతురి కూతురు, కుమారుడి కూతురు) కూడా హరామ్ సంబంధాల జాబితాలో వస్తారు. (ఖుర్తుబీ)

అంటే వంశపరమయిన తల్లి, సోదరి వలెనే పాలు త్రాగటం ద్వారా తల్లి, సోదరి అయిన వారు కూడా హరామ్. ఒక హదీసులో వుంది. వంశ పరంపరకు చెందిన ఏ సంబంధమయినా హరామ్ యే. పాలు త్రాగిన కారణంగా ఏర్పడిన మాతృ సంబంధంలోని వారు కూడా హరామ్ ఖుర్‌ఆన్ పాలు త్రాగిన సంబంధాన్ని బొత్తిగా హరామ్‌కు కారణంగా పేర్కొన్న విషయం గుర్తుంచుకోవాలి.

<u>రబీబ :</u> అంటే భార్య యొక్క మరొక భర్త (పూర్వపు భర్త) కు పుట్టిన కుమార్తె వుంటే ఆమెకూడా తన భార్య (ఆ అమ్మాయి తల్లి) తో శారీరక సంబంధం ఏర్పడినట్లయితే హరామ్ అవుతుంది. అలా కాక శారీరక సంబంధానికి ముందే ఆమెకు విడాకులు ఇచ్చినట్లయితే ఆ స్త్రీ కుమార్తెతో నికాహ్ ధర్మ సమ్మతమే. ఈ విషయంలో ఉలేమాలు ఏకీభవించారు. (ఖుర్తుబీ)

అంటే కేవలం తన వలన పుట్టిన కుమారుల భార్యలే కాని దత్త పుత్రుల భార్యలు కాదు, (అహజాబ్‌సూరా ఆయత్ 27 చూడండి)

ఇదే విధంగా దైవ ప్రవక్త సల్లం, ఒక స్త్రీ మరియు ఆమె తండ్రి చెల్లి (అత్త) ని ఒకే సారి భార్యలుగా చేసుకోవడం నిషేధించారు. అదే విధంగా హదీసు ప్రకారం ఒక స్త్రీ మరియు ఆమె పిన్నిని (ఇద్దర్ని) ఏక కాలంలో వివాహం చేసుకోవడం కూడా నిషేధించబడింది. ఈ హదీసును బట్టి ఖుర్‌ఆన్‌తో పాటు శాశ్వతంగా సంగ్రహించబడిన షరీయత్ అని రుజువు అవుతోంది. (ఖుర్తుబీ).

ఇంతకు మునుపు జరిగిపోయిన ఇటువంటి పెళ్ళిళ్ళు పాపం కాదు. వాటిని కొనసాగించవచ్చు అని ఎంత మాత్రం భావించకూడదు.

అమీరు (నాయకుని) విధేయత అవసరం.

యా అయ్యుహల్లజీన ఆమనూ అతీ వుల్లాహవ అతీ వుర్రసూల వ వులిల్ అమ్‌రి మిన్‌కుమ్ ఫ ఇన్ తనాజాతుమ్ ఫరుదద్దూ హు ఇలల్లాహి వర్రసూలి ఇన్‌కున్‌తుమ్ తుమినూనబిల్లాహి వల్ యౌమిల్ ఆఖిరి జాలిక ఖైరన్‌వ్వఅహ్‌సను తావీలా (నిసా 59)

<u>అనువాదం</u> : విశ్వాసులారా ! అల్లాహ్‌కు విధేయత చూపండి. ప్రవక్త చెప్పినట్లు వినండి. ఇంకా మీలో అధికారం కల వారి మాట వినండి మీలో ఏదయినా తగవు వచ్చినట్లయితే దాన్ని అల్లాహ్ మరియు ప్రవక్త వైపుకు మరల్చండి మీరే గనక అల్లాహ్‌ను, పరలోకాన్ని విశ్వసిస్తున్నట్లయితే ఈ మాట ఉత్తమం. ఫలితాన్ని బట్టి కూడా ఎంతో మంచిది.

10

దైవ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారు. ''నాకు విధేయత చూపిన వారు అల్లాహ్‌కు విధేయత చూపినట్లే. నాకు అవిధేయత చూపిన వారు అల్లాహ్‌కు అవిధేయత చూపినట్లే. నాయకుని (అమీరు) ఆదేశాన్ని శిరసావహించినవాడు నాకు శిరసావహించినట్లే. ఆమీరుకు అవిధేయుడయిన వాడు నాకు అవిధేయుడు అయినట్లే. ఆమీరుకు విధేయత చూపని వారు తప్పు చేసినట్లే. అటువంటి వారు ఇహపరాలలో విఫలురు అవుతారు. (బుఖారీ, ముస్లిం)

ఉహద్ యుద్ధంలో ముస్లింలకు అపజయం కలగడానికి పెద్ద కారణం నాయకుడి (దైవ ప్రవక్త (సల్లం) మాటను జవదాటడమే.

<u>విధేయతా వ్యవస్థ</u>

కొద్ది సేపు బలహీనపడి కొద్ది సేపటికి భంగం కలిగిన కారణంగా ముస్లింలకు గొప్ప నష్టం వాటిల్లింది.

ఈనాడు ముస్లింల జీవితంలో విధేయతా వ్యవస్థ పూర్తిగా భంగపడింది. మరి ముసల్మానులు ఎలా విజయం పొందగలరు ? ఈనాడు ముస్లిం ల వైఫల్యానికి పెద్ద కారణం ముస్లింలకు అమీరు అంటూ ఎవరూ లేకపోవడమే. ఒక వేళ వున్నా విధేయతా వ్యవస్థ లేదు.

దైవ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారు. ! ముస్లింలు ముగ్గురే అయినా ఒక అడవిలో వున్నట్లయితే వారిలో ఒకరిని తమ అమీరుగా చేసుకోవాలి. అంటే అమీరు లేకుండా జీవితం గడపకూడదు. దైవప్రవక్త (సల్లం) సెలవిచ్చారు. ''మీలో ముగ్గురు మనుష్యులయినా ప్రయాణానికి బయలు దేరితే ఒకరిని అమీరుగా చేసుకోవాలి (అబుదావూద్)

ప్రయాణం జరిగేది కొన్ని గంటల కాలమే. గంటల కాలానికే అమీరు అవసరం అయినప్పుడు మరి పూర్తి జీవితానికి అమీరు అవసరం లేదా ?

దైవ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారు'' అమీరు ఆదేశాన్ని అది నచ్చకపోయినా సరే ముస్లింలు దాన్ని పాటించాల్సిందే. అతడు అల్లాహ్‌కు అవిధేయత పాటించే ఆదేశం ఇవ్వనంత వరకూ దాన్ని పాటించాలి. అల్లాహ్‌కు అవిధేయత చూపే ఆదేశాన్ని గనక ఇస్తే అటువంటి ఆదేశాన్ని వినకూడదు, దాన్ని పాటించకూడదు. (బుఖారీ, ముస్లిం)

దైవ ప్రవక్త (సల్లం, సెలవిచ్చారు.'' పాపకార్యాలలో ఎవరికీ విధేయత చూపరాదు. కేవలం మంచి పనులలో, పుణ్యకార్యాలలో విధేయత చూపాలి. (బుఖారీ, ముస్లిం)

అమీరుకు అవిధేయత చూపితే నష్టం

దైవ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారు.'' అమీరుకు విధేయత చూపడం మానివేసి, జమాఅత్‌ను వదలిన వాడు గనక మరణిస్తే వాడు అజ్ఞానపు చావు చచ్చినట్లే'' (ముస్లిం)

అమీరు విధేయతను మానుకున్నవాడు అంతిమ దినాన అల్లాహ్‌ను కలుసుకున్నప్పుడు అతని వద్ద రుజువు ఏదీ వుండదు. అతడు ఎవరి వద్దా బైఅత్ (ప్రమాణం) చెయ్యని స్థితిలో మరణిస్తే అతడు అజ్ఞానపు చావు చచ్చినట్లే (ముస్లిం).

ప్రపంచంలో సఫలవంతమైన జీవితం జమాఅత్ జీవితం. జమాఅత్ అనేది ఏర్పడితే దానికి ఒక అమీరు వుంటాడు. జమాఅత్ లోని వారంతా అమీరుకు విధేయత చూపితే జమాఅత్ విజయవంతం అవుతుంది.

# గైర్ ముస్లింకీ ఫర్యాద్ ముస్లిం ఖౌమ్‌కే నామ్

ఏక్ హీ ప్రభూకీ పూజా హమ్ అగర్ కర్తె నహీ
ఏక్ హీ దర్బార్‌మె సర్ ఆప్ భీ ధర్‌తె నహీ

అప్నీ సజ్‌ద గాహ్ దేవ్‌కా అగర్ స్థాన్ హై
ఆప్కే సజ్దోంకా మర్కజ్ భీతో ఖబర్‌స్తాన్ హై

అప్నె దేవతావోంకి గిన్తీ హమ్ అగర్ రఖ్తె నహీ
ఆప్ భీ ముష్కిల్ కుషావోంకోతో గిన్ సక్తె నహీ

జిత్నె కంకర్ ఉత్నె శంకర్ యె అగర్ మష్‌హూర్ హై
జిత్నె ముర్దె ఉత్నె సజ్దే ఆప కా దస్తూర్ హై

అప్నె దేవీ దేవ్‌తావోం కో హై అగర్ కుఛ్ ఇఖ్తియార్
ఆప్కే వలియోంకీ తాఖత్‌కా నహీ హై కుచ్ షుమార్

వక్త్ ముష్కిల్ హై అగర్ నార 'జై బజ్‌రంగ్‌బలీ'
ఆప్‌కో దేఖా లగాతె నార యా హైదర్ అలీ

లేతా హై అవ్‌తార్ ప్రభూ అప్నా ఘర్‌హర్‌దేశ్ మే
ఆప్నె సంఝూ ఖుదాకో ముస్తఫాకె భేస్ మే

జిస్ తరహ్ హమ్ హై బజాతె మందిరోంమె ఘంటియా
తర్‌బతోంపె ఆపెకో దేఖా బజాతె తాలియా

హమ్ భజన్ కర్తె హై గాకర్ దేవ్‌తాకీ ఖూబియా
ఆప్ భీ ఖబరోంపె గాతే హై ఝూమ్ కర్ ఖవాలియా

హమ్ చఢాతేహై బుతోంపర్ దూధ్ పానీకా ధార్
ఆప్‌కోదేఖా చఢాతే ముర్గ్ చాదర్ ఫాన్‌దార్

బుత్‌కీ పూజా హమ్‌కరే హమ్ కో మిలే నారె సఖర్
ఆప్ పూజే ఖబర్‌కో క్యోంకర్ మిలే జన్నత్‌మె ఘర్

ఆప్ ముష్రిక్ హమ్ భీ ముష్రిక్ మామెలా జబ్ సాఫ్ హై
జన్నతీ తుమ్ దోజఖీహమ్ యెకోంయీ ఇన్సాఫ్ హై?

మూర్తీ పత్థర్‌కీ పూజే గర్ తో హమ్ బద్నామ్‌హై
ఆప్ సంగ్ నక్ష్‌పా పూజే తో నేకో నామ్ హై ?

కిత్నా మిల్తా జుల్తా మేరా ఆప్ సే ఈమాన్ హై
ఆప్ కహతే హై మగర్ హమ్ కో కె బేఈమాన్ హై

షిర్కియా ఆమాల్‌సె గర్ హుయె గైర్ ముస్లిమ్ హమ్
ఫిర్ ఉన్హీ ఆమాల్ కర్కె కైసే రహే ముస్లిం జోతుమ్

హమ్ భీ జన్నత్ మె రహేంగె తుమ్ అగర్ హో జన్నతీ
వర్‌న దోజఖ్‌మె మేరే సాథ్ హోంగే హజ్రత్ ఆప భీ

బిరాదరానే ఇస్లాం ! ఇన్ అషార్ కో బగౌర్ పడియే ఔర్ అప్నే హాలాత్ కా జాయెజా లీజియె వాఖీ అప్‌కే ఆమాల్ కాఫిరో, ముష్రికో జై సే హై తో ఉన్‌సే తౌబా కీజియె ఔర్ అప్నె ఆమాల్ కీ ఇస్లాహ్ కర్‌లీజియే. బాద్ మె హర్‌గిజ్ న కోహె కె హమ్‌కు పతానహీ థా, ఔర్ ఫిర్ పఛ్‌తావ్ సే కోయీ ఫాయిదా న హోగా ఇదార దావతుల్ హదీస్

1-- మార్క్వీ లేన్, కోల్‌కతా -16.